# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine*
*from The Telugu Fine Arts Society, Inc.*




[redacted]

[redacted]

Bulk Rate
US Postage
Paid
[redacted]

Address Correction Requested

SEPTEMBER 1997

# ABSON IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
**Tel: (908) 205-1515; Fax: (908) 205-1516**

email: absil@aol.com

On other days by appointment only

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన
మా షోరూమును సందర్శించండి
మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

**We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and**

## TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES

***On Other Days By Appointment Only***




1096/997

From the President: September 1997

Dear Members/Guests:

Preparations for the Fall Festival/Deepavali Program are proceeding briskly. As I stated earlier, our youngsters are organizing the is program Please encourage them and give your support.

At last, the special issue on "HOW TO SURVIVE IN THE YEAR 2001" is coming out in October, and will be ready for distribution during our Fall Festival. We plan to follow this issue with others at periodic intervals. I urge you to get involved and contribute articles for future issues.

Rama K. Jonnada
President, TFAS

---

## అతిథి

ఆగమించినది ఒకే అతిథి
అవధరించె అనేక అవబోధకులుగా
అతని జ్ఞాన విజ్ఞాన నుడలు
తెలుగుతల్లి అల్లుకొన్న జడలు;
ఎంతో ఎత్తగు కొండలలో
ఎగసిన జలపాతోద్భుతంవలె
అవిచ్ఛేదమవి, అతి విస్తీర్ణం.
మధ్యదారిలో ఆ జలపాతం
తనకుతానుగా చీలికలై
అసంఖ్యాక ధారలు అయినట్లే,
ఆతని కవితాప్రతిభ సృజించే
పద్యగేయనాటికకథానికలు
ప్రసరిస్తాయి సమస్తదిశలలో
తెలుగువనిత శృంగారించుకొనే
పూలమాలల సుగంధంలాగా.

ఆతని దనవ్యసాక్షీభూత పరిశీలనం;
చరచర చదును భూమిచేరే దివ్యగంగ
నిర్మల హృదయంతో
మృదు మధుర రవంతో
ప్రవహిస్తూ
మురిపిస్తూ
తొణకక చెణకక కదలి వెళ్ళె
నమిత ప్రశంసలిస్తూ
ప్రశంసలను చేగొంటూ.

– శోభ చెరుకూరి
**Turlakh, CA**

## విఘ్నేశ్వర (వందనం) స్తుతి

ప్రణవనాదములోన పరవశించెడి స్వామికి
పార్వతీతనయుడై పరిఢవిల్లెడి స్వామికి
వందనము నేడు అభివందనము నేడు.

విఘ్నములు తొలగించి విద్యలేయొసగి
విజ్ఞానదాతగా వినుతికెక్కెడి స్వామికి ||వం||

చిన్నచిన్నీ కనులతో చేటంతచెవులతో
పెనుబొజ్జతో యెపుడు చెలువమయ్యెడి స్వామికి ||వం||

తొండమే వీణగా తెనెలొలికెడి స్వామికి
వేదపఠనముతోడ తనివినొందెడి స్వామికి ||వం||

గజవదనుడై గణనకెక్కిన స్వామికి
దేవగణముల రక్షించి పాలించు స్వామికి ||వం||

భువిజనుల స్తోత్రముల స్వీకరించెడి స్వామికి
బుద్ధి, సిద్ధుల రెండింటి ప్రేమనిచ్చెడి స్వామికి ||వం||

మోదకమ్ములతోనె ముదితుడయ్యెడి స్వామికి
మూషికమ్మే వాహనమ్మై మసలుచుండెడి స్వామికి ||వం||

అద్రితనయకు పాపడై అలరించు స్వామికి
శివనామస్మరణమే తపనైన స్వామికి ||వం||

ఆరుమొగముల వేలుపు కన్నయ్యైనట్టి స్వామికి
అఖిలాండభాండములు ఆదికొలిచెడి స్వామికి ||వం||

విరసించు చందురుని గర్వమణచిన స్వామికి
జగములన్నిట చవితి పూజలందెడి స్వామికి ||వం||

ధవళవస్త్రముతోడ దీప్తించు స్వామికి
నాల్గు భుజములతోడ శోభిల్లు స్వామికి ||వం||

చిరునగవుమోముతో రాజిల్లు స్వామికి
సర్పమే జందెముగ ధరియించు స్వామికి ||వం||

దంతమే కలముగా వేదములు రచియించు స్వామికి
ఈరేడు లోకముల గురువుగా విలసిల్లు స్వామికి ||వం||

చిరుగజ్జెలందియల సందడించెడి స్వామికి
కరిముఖముతో జగతి నేలుచుండెడి స్వామికి ||వం||

పూజలను గైకొని ప్రీతినొందెడి స్వామికి
భజియించు భక్తుల బ్రోచుచుండెడి స్వామికి ||వం||

విఘ్నేశ్వరుడిగా బుద్ధి గణపతిగా
గజముఖుడుగా ఏకదంతుడుగా
కీర్తినొందిన స్వామికి పేర్మినొందెడిస్వామికి
వందనము నేడు .. అభివందనమే నేడు. ||వం||

– సుప్రభ
**Morristown, NJ**

# తెలుగు జ్యోతి

********************************
సంపుటి:14 సెప్టెంబరు 1997 సంచిక:9
********************************

## మామాట

ప్రతిసారీ హిందూదేశం వెళ్ళినప్పుడు మార్పులకోసం చూడడం సహజం. జీవనంలో ఒడిదుడుకులు, ఎత్తుపల్లాలు, హెచ్చుతగ్గులు ప్రతి దేశంలోనూ సహజం. ఐతే ప్రగతి ఉండాలి గదా. భారతంలో 'సామాన్యుల' జీవనసరళిలో మార్పు కనిపిస్తోంది. ఆఫీసులలో గుమాస్తాలకు, పనివాళ్ల రాబళ్లు ఒకటిగానే ఉంటున్నాయి. ఉదాహరణకు గుమాస్తా హైదరాబాదు నగరంలో రోజుకు 100 రూ. సంపాదిస్తే చిన్న పల్లెటూరిలో పొలాలలో పనిచేసే మగవారికి 70 రూ. ఆడువారికి 50 రూ. రోజువారీ కూలి లభిస్తోంది. హైదరాబాదు గమాస్తాకు స్కూటరు వగైరాలు, పిల్లలను కాన్వెంటు స్కూలుకు పంపించడం, తమపనులు చేసుకోవడానికి పనిమనిషిని పెట్టుకోవడం లాంటి ఖర్చులున్నాయి. పల్లెటూళ్ళల్లో ఈ ఖర్చులేమీలేవుగా. అంటే ఇద్దరి ఆదాయాలు ఒకటిగానే ఉంటున్నాయన్నమాట. అంటే ప్రగతి సాధించినట్టే గదా. కానీ, విద్యావిషయంలో ప్రభుత్వ మరియు ప్రభుత్వ పాఠశాలల స్థాయి మాత్రం అధోగతిలో ఉంది. ఉపాధ్యాయులకు వేతనం బాగానే వస్తున్నా, తరగతులలో పాఠాలు చెప్పకుండా ఇంటిలో ప్రైవేటు చెప్పించుకునేటట్లు చేస్తున్నారు. ఒక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఆలస్యంగా ఎందుకు వస్తున్నావని అడుగుతే ముష్టి చూపించిన పరిస్థితులూ ఉన్నాయి. ప్రతి రాజకీయనాయకుడు, యజమానులు, ఉద్యోగస్థులు లంచం తీసుకోవడంలో ఏ మాత్రం సంకోచం చూపించడం లేదు.ఈ లంచమనేది జీవనపద్ధతిలో ఒక భాగమయిపోయింది. ఒకరన్నట్టు పూర్వం యథారాజా తథాప్రజః కాస్తా యథాప్రజా తథారాజా అన్నట్టుగా మారిపోయింది. ప్రజాస్వామ్యంలో నాయకులను ప్రజలెన్నుకుంటారు. నాయకులు ప్రభుత్వ విధానలలో ప్రజలకనుకూలంగా నిబంధనలనేర్పాటు చేస్తారు. వాటిని ప్రభుత్వోద్యోగులు అమలు జరుపుతారు. కానీ, అందరూ కూడబలుక్కుని, నాకింత, నీకింత, మనకింత, వాడికింతే అని వాటాలు పంచుకుంటూంటే తలపెట్టిన సాంఘిక కార్యక్రమాలు, పరిశ్రమలలో ఉత్పత్తులు ఎలా వృద్ధి చెందుతాయి? ప్రజలలో మన జాతి, మన భాష, మన సంస్కృతి, మన నడవడిక, మన ఊరు అనే భావన సమసిపోతోంది. దీపముండగనే ఇల్లు చక్కబెట్టుకోవాలనే సామెతను మార్చి అవకాశమొచ్చినప్పుడు ఇల్లే కాదు ప్రహరీని కూడా చక్కబెట్టుకొవాలని అక్కడివారందరూ అక్షరాలా పాటిస్తున్నారు. ఇప్పటికింతే మరి.మరికొన్ని అనుభవాలు వచ్చే సంచికలో.

ఇట్లు, మీ నేస్తం..... కి.ర.

**The Telugu Fine Arts Society, Inc.**
**(A tax exempt and not for profit corporation)**
**450 Westend Ave. #48, No. Plainfield, NJ 07060**

తెలుగు కళా సమితి

## విషయసూచిక

1. From the President...... 3
2. అతిథి...గేయం...శోభ చెరుకూరి.... 3
3. విఘ్నేశ్వర వందనం ... గేయం.. సుప్రభ 3
4. దీపావళి కార్యక్రమ ఆహ్వానం...... 5
5. తెలుగు జ్యోతి... గేయం... ఈశ్వర వేణుగోపాల్ 6
6. 20 questions of the month... Bharati Kalasapudi 7
7. విద్యలదొర...గేయం... మాడుగుల భాస్కరశర్మ.... 9
8. గజాననా!... గేయం... సాయిలక్ష్మి... 9
9. డయానా...గేయం... వేమూరి వేంకటరామనాథం.... 11
10. లోకం.. గేయం... సుదేష్ణ.... 11
11. స్వాగతం... గేయం... విద్వాన్ తెన్నేటి..... 11
12. Health for all by 200 AD.... P.S.N. Murhy... 12,13
13. తీరు.. గేయం... ఏడెం మస్తాన్ రెడ్డి... 13
14. సన్నబడాలంటే... వ్యాసం... గవరసాన సత్యనారాయణ..... 14,15
15. హైదరాబాదు లేఖ.. ముదిగొండ శివప్రసాద్.... 17
16. సారస్వత సమూహ విశేషాలు.... 18
17. రాజా లక్ష్మి పురస్కారాలు.... 19
18. మెఱపులు .. ఎంత ప్రభుత్వం?... వేమూరి వేంకటరామనాథం.. 20, 21
19. రాయడం... లేఖ... జి.వి.ఆర్.కె. శర్మ.... 22,23
20. Sounds of Telugu .. Essay .. Venkateswara Rao Vemuri 25-27
21. ఇరవయ్యవ శతాబ్దపు కవులు... వ్యాసం.. కల్లూరి శ్యామల.... 28,29
22. కార్మికసోదరుల... గేయం... కనకారావు సలాది.... 29
23. Telugu Quiz Results 30
24. వారధి... గేయం... తెన్నేటి సుధ..... 32
25. ఒ రుక్మిణి కథ... తెన్నేటి సుధ... 33
26. జీవనవాహిని... కథ.. రాధికా శాస్త్రి..... 34,35
27. Application Form..... 36
28. Matrimonials.... 37
29. Love is Tender .. Poem... Bulusu Lakshman.... 37
30. Answers to 20 Questions 38

**************************************************

### Editorial Committee

We are in the process of reorganizing this committee.

**************************************************

### Advertisement Donations

Inside full page: $300; Half Page: $175; Quarter Page: $100; Business Card: $50 per year. Please call the editor for cover page ads. Our year is usually from January to December, but we can prorate the rates for part year.

**************************************************

The views expressed in the articles published in this magazine are those of the authors and not necessarily of the editors or the Telugu Fine Arts Society.

**************************************************

We acknowledge with thanks Mr. Thotakura Raghu, the Editor and the management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, the Editor of Wisdom magazine for permitting us to publish articles from their magazines.

**************************************************

**Board of Trustees**
**1996 & 1997**

President
Dr. Rama K. Jonnada
77 Hillcrest Ave.
Morristown, NJ 07960
Ph. (201) 267-1764
FAX (201) 455-0874

Secretary
Mr. Raghav Ponnaluri
450 West End Ave. #48
No. Plainfield, NJ 07060
Ph. (908) 668-1362

Treasurer
Mr. Seshu Tatikola
Ph. (908) 238-1681
FAX (908) 613-8842

**Committees**

Social Programs
Dr. D. Srinivasa Rao
Ph. (914) 838-0840
E-mail: dsr@vnet.ibm.com

Telugu Jyothi Publishing
Mr. Diwakar Peri
Ph. (908) 346-1794

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Dr.
Piscataway, NJ 08854
Ph. (908) 463-0876
FAX (908) 463-1221
E-mail: Kidambi1
@aol.com

**Associate Editor**
Dr. Murty P. Bhavaraju
1061 Vail Rd.
Parsippany, NJ 07054
Ph. (201) 334-4586
FAX (201) 334-9086
E-mail: murtypbhavaraju
@worldnet.att.net

ముఖచిత్రం:

వందే గజననం

TELUGU FINE ARTS SOCIETY

proudly celebrates

# DEEPAVALI

## ON SATURDAY, OCTOBER 25, 1997
## AT FRANKLIN HIGH SCHOOL, SOMERSET, NJ

DINNER: $ (RSVP required) 5:30 - 6:45 PM

## CULTURAL PROGRAM: 7:00 - 9:30 PM

Program to include a special Deepavali skit, comedic drama, light songs, group dances and a fancy dress show for children featuring costumes of India (reserve a spot for your child today!)

*$4.00 (members); $6.00 (non-members); children under 5 free*

**To participate and/or RSVP for dinner, please call:**

**Padma Channamsetti: (973) 267-1764 (cultural program)**

**Rajita Bhavaraju: (973) 325-2797 (dinner reservations and volunteers)**

**Usha Kidambi: (732) 205-9648 (general information)**



**DIRECTIONS:**

1. Route 1 North or South to Route 287 N to *
2. NJ Turnpike to route 287 North to *
3. GSP exit 130 to Route 1 South to Route 287 North to *
4. BQE 278 West to Varrazano Narrows to Route 440 South to Outer Bridge Crossing - 287 N to *

* **287 North or South** to route 527S (Exit 6, Easton Ave., New Brunswick). Pass 7 lights; at 8th light make right onto Franklin St. At 2nd light make right onto Hamilton St. Take the first right onto Francis St. Franklin School is on Francis St.

తెలుగు కళా సమితి(న్యూజెర్సీ), రాజాలక్ష్మీ ఫౌండేషన్ (మదరాసు), ఆంధ్రజ్యోతి (హైదరాబాదు) సంయుక్తంగా నిర్వహించే 1997 కథానిక–వ్యాసాలపోటీలలో విజేతలకు ఆగష్టు 16, 1997న హైదరాబాదులో ని రవీంద్రభారతి మినీ కాన్ఫరెన్స్ హాలులో సుమారు 200 ఆహూతులమధ్య బహుమతులనివ్వడం జరిగింది. మొట్టమొదటిసారిగా హైదరాబాదులో ఈ బహుమతి ప్రదానోత్సవానికి ఆచార్య నాయిని కృష్ణకుమారి అధ్యక్షత వహించగా, జ్ఞానపీఠ అవార్డు , రాజాలక్ష్మి అవార్డు గ్రహీతడా. సి. నారాయణరెడ్డిగారు ముఖ్యఅతిథిగా విచ్చేసారు. ప్రత్యేక ఆహ్వానితులుగా శ్రీ కిడాంబి రఘునాథ్, వక్తలుగా శ్రీ ముదిగొండ శివప్రసాద్, శ్రీ ఆదివిష్ణు, శ్రీ యం. చిత్తరంజన్ ప్రసంగించారు. నివేదికను శ్రీ ఐ. వెంకట్రావుగారు ( ఆంధ్రజ్యోతి దినపత్రిక సంపాదకులు) సమర్పించగా, ఆంధ్రజ్యోతి వారపత్రిక ఉప సంపాదకులు శ్రీ దాట్ల నారాయణమూర్తిరాజుగారు ముఖ్యసంపాదకులు, అధినేత శ్రీ కానూరి జగదీశచంద్రప్రసాద్, రాజాలక్ష్మి పౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ పి.వి రమణయ్యరాజాగారు, పోటీల న్యాయనిర్ణేతల సమక్షంలో బహుమతి గ్రహీతలను పరిచయం చేసి, విజేతలకు పెద్దలచే జ్ఞాపికలను, రొక్కాన్ని అందజేయించారు.

ఈ పోటీలకు 1700 కథలు, 90 దాకా వ్యాసాలు (నవీనకాలంలో చలనచిత్ర ప్రభావం) వచ్చాయి. 12 మంది న్యాయనిర్ణేతలు ఎన్నోరోజులు వెచ్చించి మొదటి (5000 రూ.), రెండవ (3000 రూ.), మూడవ (1500 రూ.) బహుమతులు, 12 ఉత్తమకథలకు 1000 రూ., తొమ్మిది వ్యాసాలకు 1000 రూ. చొప్పున మొత్తం 30,000 రూపాయల నగదు బహుమతులను నిర్ణయించారు. చాలామంది గ్రహీతలు పలుదూరాలనుండి ఈ సమావేశానికి విచ్చేశారు. జంటనగరాలలో ఉన్న పలువురు రచయితలు ఇందులో పాల్గొనడం ముదావహం. మొట్టమొదటిసారిగా హైదరాబాదులో ఏర్పాటుచేసిన ఈ సమావేశాన్ని శ్రీ రమణయ్యరాజాగారు. ఆంధ్రజ్యోతి యాజమాన్యం, శ్రీ చిత్తరంజన్, శ్రీ ఏ.యస్. మూర్తి సహాయంతో జయప్రదంగా నిర్వహించారు.

గత అయిదు సంవత్సరాలనుండి డా. కే.వి.రావుగారు, శ్రీ పి.వి.రమణయ్యరాజాగారు మాత్రమే ఈ నగదు మొత్తాన్ని ఇస్తూవస్తున్నారు. 10,000 డాలర్ల శాశ్వతనిధినేర్పాటు చేయగలుగుతే దాని నుండి వచ్చే వడ్డీతో ఈ పోటీలు నిరాటంకంగా కలకాలం కొనసాగగలవు. తెలుగుజ్యోతి పాఠకులు, అభిమానులు, ఉదారులు యధాశక్తి విరాళాలను అందజేయగలరని ఆశిస్తున్నాను. వివరాలకు తెలుగు జ్యోతి సంపాదకవర్గాన్ని కానీ, డా. కే.వి.రావు (718)886–4647 గారిని సంప్రదించండి.

## తెలుగు జ్యోతి

తెలుగుజ్యోతి మనది! తెలుగు ఖ్యాతి మనది!!
తెలుగు వెలుగు జిలుగుల జాతి మనది!!!
తేనెలూరు పలుకు – చిలుకు చిలకపలుకు
విశ్వవిఖ్యాతమైన తళుకుబెళుకు తెలుగు కన్య
సొగసులూర నడిచింది విశ్వపర్యటన సేయ
అమెరికాంధ్రప్రేమతో మురిసినదీ ముగ్ధబాల
క్రొత్తయింట అడుగిడి స్థిరోభవ అంటున్నది.
క్రొత్త పీట వేయండి – కోటిపూజ చేయండి
హారతులే పట్టండి – అడుగుమడుగులొత్తండి
కలకంఠి కన్నీరు కార్చ శుభముకాదు మనకు
తెలివిగా మసలుదాం – తెలుగు సేవ చేపడదాం
అక్షరకాంతులు మన తెనుగింటి ప్రసరిద్దాం
తరం తరం నిరంతరం తెనుగు మన్త్రంస్మరిద్దాం
తెనుగుతల్లికీ – తెలుగుగడ్డకి తెనుగు బిడ్డకూ
జోకొడదాం! జై కొడదాం!!

– ఈశ్వర వేణుగోపాల్

**Somerville, NJ**

# ఆంధ్రజ్యోతి

**సచిత్ర వారపత్రిక**

**న్యూజెర్సీ** (తెలుగు కళా సమితి), **రాజాలక్ష్మీ ఫౌండేషన్** (మద్రాసు)

సంయుక్తంగా నిర్వహించిన

**1997 కథానిక-వ్యాసాల పోటీ**

విజేతల బహుమతి ప్రదానోత్సవం

**వేదిక:** హైదరాబాద్, రవీంద్రభారతి మినీ కాన్ఫరెన్స్ హాలు

**తేది: 16 ఆగస్టు 1997. సా. 6.00 గం.కు**

**ముఖ్య అతిథి:** జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డా. సి.నారాయణరెడ్డి
(రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక మండలి ఛైర్మన్)

**సభాధ్యక్షులు:** ఆచార్య నాయిని కృష్ణకుమారి
(వైస్ ఛాన్సలర్, తెలుగు యూనివర్సిటీ)

**నివేదిక:** శ్రీ ఐ.వెంకట్రావు (ఎడిటర్, ఆంధ్రజ్యోతి దినపత్రిక)

**గెస్ట్ ఆఫ్ ఆనర్:** శ్రీ కిడాంబి రఘునాథ్
(న్యూజెర్సీ తెలుగు కళా సమితి)

**వక్తలు:** శ్రీ ముదిగొండ శివప్రసాద్
శ్రీ ఆదివిష్ణు (ప్రముఖ రచయిత)
శ్రీ చిత్తరంజన్ (ఇండియన్ టుబాకో లిమిటెడ్)

బహుమతి గ్రహీతల పరిచయం: శ్రీ దాట్ల నారాయణ మూర్తిరాజు

**బహుమతి ప్రదానం**

**వందన సమర్పణ**

సభా నిర్వహణ: ఎ.నరసింహన్

ప్రప్రథమ

## అమెరికా తెలుగు సాహితీ సదస్సు
(First Telugu Literary Symposium Of America)

## MAY 23-24, 1998
## Atlanta, GA

అమెరికాలో తెలుగు భాషని ఉత్తమ స్థాయిలో నిలబెట్టి, సముచిత గౌరవం ఆపాదించాలనే ఆసక్తి ఉన్నవారు, రచయితలు, భాషాశాస్త్రంలో పండితులు మొదలైన తెలుగు భాషాభిమానులందరూ కలుసుకునే సదవకాశం కలిగించే సదుద్దేశంతో, అమెరికాలో మొదటి తెలుగు సాహితీ సదస్సు అట్లాంటా (జార్జియా) లో మే నెల, 23-24, 1998 జరగ బోతోంది.

(Memorial Day Week End, 1998)

ఈ సభలలో పాల్గొనదలిచిన వారూ, సభా నిర్వహణ లో తోడ్పడదల్చుకున్న వారూ, ఈ క్రింది వారిలో ఎవరినైనా సంప్రదించండి.

వంగూరి చిట్టెన్ రాజు
Home Phone: (281) 493-9054
Work Phone: (281) 499-4444
Fax: (281) 499- 8179
E- mail: pantex@wt.net

పెమ్మరాజు వేణుగోపాల రావు
Home Phone: (404) 634-4982
Work Phone: (404) 727-4297
Fax: (404) 727-0873
E-mail: PHSPVR@PHYSICS.EMORY.EDU

వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా
హ్యూస్టన్, టెక్సాస్

# Telugu Jyothi's 20 Questions of the Month

Bharathi Kalasapudi
New Hyde Park, NY

## Computers

1. What is a computer ?
2. What are the four basic elements of any digital computer ?
3. Who was credited with building the first "digital calculating machine" and when ?
4. When was a computer similar to the present day computer available ?
5. What is the first automatic digital computer that could perform all four arithmetic operations ?
6. Who developed this machine and when ?
7. What was the first high speed electronic computer ?
8. Who developed when and where ?
9. What was the first computer made with ?
10. What does IBM stand for ?
11. What is software ?
12. What does CPU stand for ?
13. What does PC stand for ?
14. What is the most powerful form of a PC ?
15. What is the unit of memory in a computer and how much can it hold ?
16. What is a megahertz ?
17. What is another name for a monitor ?
18. Where is the Silicon valley and what is it named after ?
19. Who is Bill Gates and what is his main achievement ?
20. In what year did he start his company ?

(ANSWERS P. 38)




• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED
With.
• Precious & Semi Precious Stones
• Ear Rings, Rings, Bangles,
• Bracelets, Pendants, etc.
• Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# Arya International Communications Corporation

ARYA COM™

# Call India 59¢ Per Minute

**24 Hours / 7 Days a Week**
**$ 100 Prepaid Calling Card**

**ANY TIME / ANY DAY**

- *No Switching* • *No Monthly Fee*
- *No Minimum Usage Required*
- *Call From Any Phone To Any Number In INDIA*

Make check for $ 100 payable to **ARYA COMMUNICATIONS**
and mail to the address below:

## *ARYA INTERNATIONAL COMMUNICATIONS CORP.*

261 Central Avenue, Jersey City, NJ 07307
Tel: (201) 792-9600 • Fax: (201) 792-9659

# 1-800-746-3920

*Wanted: Agents/Distributors*

**MAJOR MERGE OF THE TWO LEADING COMPANIES**

*Mr. SRINIVAS POLAVARAPU*
**PACIFIC CONTRACTS, INC.**
*PARSIPPANY, NEW JERSEY*

&

*Mr. VISHNU DEVNANI*
**INT'L TEL. & COMMUNICATIONS**
*JERSEY CITY, NEW JERSEY*

# విద్యల దొర

సీ।। అభ్యంగన స్నానమాచరించెడి వేళ
అమ్మజేసి పిండి బొమ్మవీవు
గజరాజు శిరము నీ కంఠమ్ము కతికించ
బ్రతికి పోయిన శివుని సుతుడవీవు
చందురుని నవ్వించు మందగమనుడవీవు
బొజ్జ గల బుజ్జి మరుగుజ్జువీవు
పావకాత్మజు వెంట పరుగుదీయగ లేక
పరమేశు వేడు గణపతివి నీవు

తే।। గీ।। ఆది నిను వేడకున్న మమ్మాగ్రహించి
కోరి మా పనులనన్ని చెడగొట్ట గలవు
అందుకే దేవ మా సేవలందుకోవె!
ఎలుక వాహన! భక్తాళి నేలుకోవె!

సీ।। ఎవ్వాడు యుండ్రాళ్ళ బువ్వ నిండియు బొజ్జ
పగులగా దానిపై పాము జుట్టె,
ఎవ్వాడు మరుగుజ్జు ఏకదంతుడు, వాని
కర్ణములు చేటలై గాలివట్టె,
ఎవ్వాడు లోకముల నెలుకపై తిరుగాడ
వెన్నంటు కొమరని కన్నుకుట్టె,
ఎవ్వాని కడు ముందు యెల్లరును పూజింప
మేటికీర్తి సుధలు మిన్నుముట్టె,

తే।। గీ।। నడకనే వేల్పుగని శశికి నవ్వు పుట్టె,
నట్టి నగజాత పట్టె పాదాలబట్టె,
చిట్టి నేత్రాల దొరకు జేజేలు పెట్టె,
దీవనల కోరినాము ద్విదేహునిపుడు.




తే।। గీ।। పాలు, తేనెలు, పెరుగు, గణ పాలకునకు
ముదముతో దెచ్చి యభిషేకములను జరిపి,
వివిధ కుసుమాల పూజింతు విశ్వవంద్యు
భక్తి ముక్తియు గలుగ నాసక్తి తోడ!

సీ।। సంక్రందనాది పలు చారణులు నీ చరణ
జలజాతముల జేరి కొలచినారు,
విధి నందనుడు రోజు వీణలన్మీటుచు
'విద్యల దొర' యంచు వేడినాడు,
భువి వేల్పులంత నీ పూజలో మగ్నమై
పిలిచి వేదాల వినిపించినారు,
ఉండ్రాళ్ళు పాయసమ్మోదనమ్ముల దెచ్చి
పిళ్ళారి! నీకు నర్పించినారు,

తే।। గీ।। సిద్ధి, బుద్ధియు నీ వెంట జేరియుండ
వేల వాడల నిర్మించు వేదికలకు
వచ్చి నిలువవె మా దేవ! వక్రతుండ!
శరణు శరణంటి రారమ్ము కరుణజూప!

– మాడుగుల భాస్కర శర్మ,
వరంగల్, ఇండియా.

## గజాననా!

గజాననా! జగమే నిను కొలిచేరా!
గణనాథ! వినాయకా! వినతి వినరారా!

గంగా కుమారా! ఉత్తుంగ తరంగ గంగ నీ జననీ,
నిత్తునే గంగను వేదనా గంగ దక్క!
శంకర తనయా! అంబర చుంబిత వన బిల్వమున వసింతు నీ తండ్రి,
ఏ పత్రములనిత్తు? నిను బాగడ సంగీత లిఖిత పత్రములు దక్క!
పార్వతి పుత్రా! పరువాల ప్రకృతి సుమబాల జగన్మాత నీ మాతృదేవత,
ఏ సుమములనిత్తు హృదయ కుసుమము దక్క!
తోయము, పత్రము, పుష్పము లేని నాకు
ఏ ఫలముండును? లక్ష్మీ పుత్రా!
ఏ ఫలము కోరని నేనే ఫలములిత్తు నీకు,
విభూతి ఫలము దక్క!
గణనాథ! నా సహచరుడవై బుద్ధి సిద్ధి సహచరుణులతో
నా కంఠము పలికించి, నినుబొగడ
నీ గంటము నాకొసగవా!!

– సాయిలక్ష్మి, Lexington, Kentucky.

# DAMA VENKAIAH ASSOCIATES



TAXES, INSURANCE & PENSION SERVICES
(T.I.P.S)
EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

## డయానా

బ్రదికిన నాలుగు నాళ్ళూ
వెదకింది సుఖం కోసం;
వెదకుతూ వెదకుతూనే
తుదినందింది డయానా.

దొరికిందో కోరుకొన్న
మురిపానికి ఫలితం;
మరణంలో ఆకస్మిక
తరుణంలోనైనా.

మనమెఱిగిన సాహిత్యంలో
కనమే దీనికి సాదృశ్యం;
కథనం కన్నా మానవజీవిత
రథగమనం ఎంతో చిత్రం.

మహాసార్వభౌమ్యం కోల్పోయి
విహాయసంలో విహంగమై
ధరిత్రిలో నొక స్మృతి కిరణమై
చరిత్రగర్భంలో దాగింది,
అకాలమ్ముగా విలాసయాత్రా
ప్రకాశకేళీ మధ్యంలో.

విధియననేమో తెలియనివారికి
శిథిల డయానా శ్రుతి వాక్యం;
మఱునిముసమెంత అవంతదూరమొ
తిరిగి తెల్పుకావ్యమ్ము డయనా.

ప్రపంచ హృదయం చలించి మహతీ
విపంచివలె వినదించింది;
విషాదాంత నాటక నిర్వచనం
విషచ్ఛాయలో ఎగసింది.

రాజకీయాంగ్ల చట్టంరీత్యా
రాజకుమారియొకాదో
భూజనతాస్మృతి సామ్రాజ్యంలో
రాజకుమారియె నిరంతరం.

ఆచార్య వేమూరి వేంకట రామనాధం
**Piscataway, NJ**

**మేనేజర్: ఏమిటయ్యా వేళాకోళంగా వుందా? ఎనిమిది సంవత్సరాల పిల్లాణ్ణి మా స్కూల్లో ఎల్.కె.జి.లో చేర్పించుకోవాలా? కుదరదంటే కుదరదు అంతే!**

**పిల్లాడి తండ్రి: అయ్యా నేను చెప్పేది వినండి. అప్లికేషన్ కోసం క్యూలో నిలబడ్డప్పుడు సత్యప్రమాణకంగా మా వాడికి 'నాలుగు' సంవత్సరాలేనండి!**

**– చిరంజీవి**

## లోకం

కదిలే తనువు
ఊపే మనసు
వేడి రక్తం
ఎముకల రాపిడి
ప్రాణానికి నిలువుటద్దాలు
పలుకు తున్నాయి పరామర్శలు
మెచ్చుదనం, కచ్చుదనం
పెల్లుబికే ప్రేమ
ఫెళ్ళుమనే పగ
ఊపిరి తీసె మనసు
రక్తం కక్కుతోంది
వక్తలా నిలిచిన పిచ్చిలోకం.
గఱుకు ఱాళ్ళు, కరుకుదనం
ఖాకు పోట్లు, చాటు తీర్పులు
మంచులా చల్లబడింది
మనిషి కున్న మనసు
మనసున్న మనిషి.
వెన్నలా మెత్త బడింది లోకం.
వెర్రి చూపులు-ఊపిరి లేని మాటలు
ఎవరినో ఆర్పాలని
ఎందుకో కూల్చాలని
నిలిచె మనిషిని కూల్చె లోకం
కూలిన ప్రాణాన్ని లేపాలని ఆరాటం
మంచు అయితె మరి వేడెక్కించాలని
రెప రెప లాడె లోకం
వేడిని తాగేసి- నక్కలా కూస్తుంది.

రచన: సుధేష్ణ

( ప్రస్తుతపు వార్తలను బట్టి సెలెబ్రటీస్‌కు పాపరాజీలతో మామూలు మనుషులకు రూమరాజీలతో సమస్యలు ఎక్కువవుతున్న రోజులని తెలుస్తోంది. ఎవరికో ఏదో యిచ్చి మరేదో సంపాదించాలని ఆరాటం, ఘనతకు ప్రాణంపోయాలని ఒకరి ప్రాణాలను లెఖ్ఖ చేయని మనస్తత్వము విజృంభిస్తున్న రోజులు. ప్రజలే (మనము) ప్రాణంపోసి పోషిస్తున్న విషబీజాలివి. వీటి తలపే ఊరించింది ఈ గేయం. పఠితలతో పంచుకోవాలనే ఆరాటం.
-- సుదేష్ణ
Waldorf, MD)

## స్వాగతం

సముద్రాల ఆవలినుంచి
పరిమళాలు వీస్తున్నాయ్.
మావాళ్ళొస్తున్నారని
మతాబులొస్తున్నాయ్

కెనడా 'మెరికా ఆఫ్రికాలనించీ
ఫిజీ దుబాయిలనించీ
మారిషస్ మలేషియాలనించీ
ఇంకెక్కడివో –
సుదూరతీరాల్నించీ
అవనికి ఆవలి అంచులనించీ
వస్తున్నారు – మావాళ్ళొచ్చేస్తున్నారు!

రెక్కలొచ్చి ఎక్కడికో ఏనాడో
ఎగిరపోయి గూళ్ళు కట్టి
మెట్టిన శాంతికపోతాలు వీరు!
తెలుగు సంస్కృతికి జగమంతా
రాయబారులై రాణించినవారు.

వన్నెకెక్కి, వాసికెక్కి
తల్లినేల పిలిచిందని
పల్కరించి పోదామని
తెలుగు పిల్లలంతా కూడి
అమ్మ వడిని వ్రాలాలని
వస్తున్నారు – వచ్చేస్తున్నారు.

మా అందరి ఉల్లములందున
వెల్లువలై పెల్లుబికే
అనురాగవీచికలు చాస్తూ
మీకెదురొస్తున్నై
ఆహ్వానిస్తున్నై.

మరచిపోక, మమత వీడక
మాచెంతకు విచ్చేసిన
ప్రవాసాంధ్రస్వజనమా!
అనుబంధతోరుగమా
సుద్భావనాంతరంగమా
ఆత్మీయుల నీరాజనాలు
హార్దిక నివాళులివే మీకు!

తెలుగు పూలజిలుగులతో
తెల్ల మల్లెమాలలతో
మనసారా మీకందరికీ స్వాగతం.

నన్నెవరూ ఆపకండి, ఈ వేళ
నా అనందానికి అడ్డు తగులకండి.
పల్కరించి పులకరించనిండు నన్ను
ఆప్యాయంగా కౌగలించనిండు నన్ను

ప్రగాఢ ప్రేమ సౌందర్యం
ప్రవాసాంధ్ర సౌహార్దం
నా మదినిండిన ఈ వేళ.

-విద్వాన్ తెన్నేటి
**Warangal, AP**

# Health for all by 2000 AD

**BY DR PASUMARTHI SN MURTHI**

IT is quite sometime that we saw headlines almost every day in all newspapers and media - *Health for all by 2000 AD*. Now we have entered 1997. There are hardly three years to achieve this target as promised by our leaders and the government. The questions arise as to how much and what has been done to achieve the target? Were they mere slogans or empty promises? Recently, we saw headlines again in newspapers - three new medical colleges for AP. Every district to have one medical college and one engineering college. Is it good news or bad news? Just a few years ago, one chief minister sanctioned 10 or 15 new medical colleges and resigned soon after.

It is now almost half a century since we got our independence. Everybody knows that nearly 80 per cent of our population lives in the villages. Only recently the government could bring in the Panchayat Raj legislation - which is really the best thing that ever happened after independence - to benefit the poor in the villages - provided it will be implemented, true to its spirit and objectives. What is now needed is a similar health policy or legislation to provide health care to the poor.

Let us first analyse the current medical scenario. Yes, we now have some of the best hospitals with the best equipment and latest facilities and the best doctors too - comparable to Western standards. We need not rush to England or USA for any major or complicated surgery. In fact, it is the other way. Several patients are now coming to India from the Middle-East and neighbouring countries for medical treatment. But all these facilities are available only for the rich.

But, what is happening in the villages where 80 per cent of our population lives? No MBBS Doctor ever goes there. Yes, there are government primary health centres (PHCs). It is well-known fact that the doctors spend very little time there. They live in the nearby big towns and may commute from there. The villagers are mostly dependent on rural medical practitioners - most of them being ex-compounders or ex-ward-boys. Some of these have lucrative practice and the local politicians need their support in elections. They have a powerful association that wields enough influence with the government. It is impossible for a new raw MBBS graduate to set up practice in such villages and compete with these practitioners ? This is the experience of several young MBBS doctors who really wanted to serve in the villages. They were disheartened and forced to leave the villages.

Now for a moment - let us check our memory and look back to our pre-independence and early post- independence years. People in the present age group of 30 - 60 years may well remember the treatment they had in those days. Who were those doctors? They are the old LMPs & LIMs. Not only the small towns, but most villages were all served by those old LMPs. They never craved for the glamour and comforts of the cities. They never craved for money - yet they lived in comfort and were greatly respected. They were so much dedicated to the service and to the profession. Without the aid of modern diagnostic facilities - they depended mostly on their own clinical acumen and judgment. They could give the best treatment with minimum expenses to the patient. They had all the time and patience to hear what the patient had to say. Their confident reassuring word itself was half of the treatment that gave relief for the poor villagers. Those LMPs were really most exemplary doctors that served the villages of our country.

I can write all this, because of my own personal experiences. My father was an old LMP from Madras - perhaps it was called Royapuram Medical School. After a short service with the Zilla Parishad dispensaries in the district, he had to move to Yellamanchili from Visakhapatnam in 1942, when it was evacuated due to the threat of Japanese bombing in World War-II. Instead of sitting idle he set up his practice. His first month's savings were five rupees. But he soon picked up enough work and felt happy in the small town. So he never wanted to move to the city again. I remember, I myself did not like to stay in the village but, I used to help my father with small jobs like applying tincture-iodine for small injuries or putting benzoin seal, or eye-drops or hydrogen peroxide into ears to clean them - apply bandages etc. So I started very young in the medical profession.

My father served the people and villages all around Yellamanchili for 32 years without a single day of leave or holiday. To look back, the service and work he rendered is simply amazing. I have not seen a better doctor and a humane person than him.

When I got my MBBS and later FRCS, I thought I was a greater doctor than my father. Here I wish to narrate only one of several instances of his clinical judgments. In 1971, when I passed my FRCS, I came home for one month holiday to see my parents. I went along with my father to his clinic. I was watching my father at his work. He saw one young man - very sick with fever and cough. He examined him thoroughly like a 3rd year medical student and then told the compounder to start streptomycin injection. He looked at me. I never said a word but he knew that I had my own doubts. He gave me a smile. Then I said,: "in England, we do not start streptomycin until we get the sputum positive for TB and a chest X- ray, blood test etc." He then stood up, went inside and brought a 20 cc syringe, from the boiling tray. He again sterilised it with a burning spirit swab, with the needle almost red-hot. After allowing it to cool he just cleaned the lower chest wall of the patient with Tinc. iodine and told him that he is giving an injection. With another 2 cc syringe, he injected 1 cc of lignocaine. Then he slowly inserted the big syringe needle out came into the syringe yellow and straw coloured fluid without any effort. He pulled out this syringe when it was full and asked the compounder to press a benzoin seal. He put the fluid in a sterile bottle and asked the ward-boy to take it to Visakhapatnam with a requisition for AFB - along with a specimen sputum also. After three days he got the report -both positive for TB. Thus he saved the patient spending for his journey to Visakhapatnam and the cost of X-ray, blood and sputum examination etc. Before I left for London after my holiday, I could see the young man, back at his work and continuing with one injection and 2 tablets of INH and PAS every day. To look back I always feel ashamed that I doubted my father's abilities. I can confess even today that I can never compare myself to him.

He never asked for any money from any patient rich or poor. He kept a box in one corner for whatever anybody wanted to pay. The treatment was the same for the rich and the poor. Even in the middle of the night - even th poorest of the poor - a rickshaw puller could wake him up for an emergency. He never got annoyed nor questioned him. He got dressed and went along with bim in his rickshaw if he brought one, or else he used his own bicycle.

He suddenly died in 1974. I was at the peak of my career, having been just selected as a rotating registrar at the Royal London Hospital, one of the premier teaching hospitals in London. I rushed to Yellamanchili, just to perform the funeral rites and go back to my job again. But literally hundreds and thousands of villagers were at our house literally weeping and crying for that soul. They were all pleading to me not to close my father's clinic. My heart melted. I could not say no. The villagers not only gave me education but they had paid even for my clothes, books and fees. I went to London only to resign my job and returned to Yellamanchili to continue my father's work. I had to repay the debt owed to the villagers, as well as my father. I was there for nearly ten years and trained one local MBBS doctor from the area. After that I moved to Hyderabad city mainly for the sake of my daugh- education. But I have no regrets that I spent

> ***"I remember my father who once said that God cures the disease. The physician gets the fees. It is immoral to make money out of somebody's illness and misery. Medicine is like a religion by itself. It has no barriers of caste or creed. It has to be practised like religion"***

the best part of my life in rural area.

While continuing my father's clinic, I was also associated with Bhagavatula Charitable Trust (BCT) - a unique and highly respected voluntary organisation, doing excellent work in rural development in all its aspects. I used to conduct their health camps in the remote villages.

So far our leaders have been experimenting and some progress has been made. I do not mean any disrespect to their intellector efforts. But it needs a lot of understanding of the ground realities in the villages and the magnitude and intricacies of the problems and economics. Our chief minister, Sri N Chandrababu Naidu has been striving hard to improve the lot of the poor and the downtrodden. The recently introduced "Janmabhoomi" programme is really unique and I do sincerely hope that more and more people will try to understand the real value and give all the support the programme needs. I sincerely wish that he applies his mind and attention to cater to the needs of the medical care for the poor in the villages also. Now is the time for him to evolve a health policy. I do hope this will draw his attention to voluntary efforts to take up the challenge of providing health for all.

THIS is in continuation of my article on Saturday 17th May, 1997. It is easy to sit and criticise the government and find faults. But it will be more fruitful if one can give solutions and suggestions - which I am now trying. After fifty years of Independence and several five-year plans, we have not been able to provide basic health needs in the villages as well as the urban slums - where 80 per cent of our poor people live. We therefore need to draw a clear policy for Rural Health Care.

As we recapture the glorious services rendered by the old LMPs, LIMs, and GCIMs, - we can say without doubt that they did prove their worthiness. In straight forward terms, my main suggestion is to bring back the Licenciate Diploma in medical profession. It can be called by any suitable name - say Licenciate in Medicine & Surgery (LMS). This is similar to the diplomas in engineering.

The curriculum for 3 or 4 years course ( after Intermediate) can be so planned as to cater to the needs of the rural areas. Emphasis can be laid on basics in medicine, surgery, gynaecology & obstetrics, paediatrics, family planning and population control. The academicians can easily draw up the syllabus and the practical training and housemanship. The criteria for admission also can be planned with students from village backgrounds with aptitude to serve in the village, i.e., only those students interested in serving the humanity and are prepared to settle in the rural areas. Such doctors with good training will ultimately be able to eliminate the quacks and RMPs who are exploiting the poor and the illiterate. These rural doctors will be the ultimate answer for population control, which should be the sheet-anchor for the health policy.

The main objections for this proposal may perhaps come from the senior stalwarts in the medical profession, who are close to the corridors of power and occupying key posts in the premier teaching hospitals, - Indian Medical Association (IMA), Association of Surgeons of India (ASI) and the powerful Indian Medical Council (IMC). They sit in AC Rooms in Delhi or the state capitals. To formulate a health-policy, the first priority must be to examine the present infrastructure in our state, or any other state in the country. It in the main consists of the teaching hospitals, the district headquarters hospitals, the taluq head-quarters hospitals, and the primary health centres - PHC etc.

**Teaching hospitals**: These are the best assets we have, but to speak frankly they are the worst managed and are just a waste of resources and skilled manpower. More than 50 per cent of the patients treated in these hospitals should not have been treated there at all. To put it straight these teaching hospitals should be used as referral hospitals only in the pattern of the National Health Service hospitals in England, USA etc. It is only then that the patients could get the best treatment by the best specialists we have. We are just wasting their talent and time. Only the poorest of the poor are dependent on government hospitals. Anybody with any small means can go for private medical treatment. Hence the fast growing private medical industry, which has already earned enough bad reputation. One can write volumes about the moral degeneration in the medical profession and the exploitation by some of the mushrooming Nursing Home and Diagnostic Centres.The intention in not to deride the medical profession which has exceptionally good men and women who are rendering noble services. So the next step is to reduce the unnecessary wasteful burden on the teaching hospitals. The Government should start small out-patient units - OPUs - in several parts of cities as well as big towns on the lines of PHCs - depending on the density of the local population - more so where the poor villagers as well as the urban poor in the slums, are concentrated. These OPUs can look after the routine and common ailments. Any patient who needs urgent or specialist attention, may be referred to the teaching hospitals. This way the efficiency of treatment as well as the teaching to our MBBS students will improve. As the number of licenciates increase over a period, the number of admissions to the MBBS courses may be slowly reduced - which again contributes to produce better doctors.

Similarly all the district headquarters hospitals can be streamlined and provided with some basic specialities so that they can be used as referral hospitals, as well as provide bases for starting Licenciate courses. It is heartening to read in newspapers today, as I write this article, that our chief minister has approved a plan to start one Engineering College in every district. The same principle can be applied to the medical field also. My request and suggestion is to start Licenciates courses in medicine and surgery - LMS. Our health policy should be based on our needs and requirements.

Next, the PHCs or primary health centres, which were supposed to be the mainstay for the rural health delivery system, have not really yielded the expected results. Their functioning is far from satisfactory. The complaints from the villagers are innumerable. The doctor seldom lives there but commute from nearby towns. Everybody knows that there is always a leave-letter left on the table, in case of an emergency surprise visit by the chief minister or district medical officer. That tells the whole story. If the proposed LMSs will be posted there, there will be a better hope. With this brief survey of the current infrastructure of the medical establishments in the state, I request the Honourable chief minister N Chandrababu Naidu garu to spare some time and thoughts over these proposals. I am prepared for any discussions or taking up any responsibility free of charge to draw up a practical health policy for the state. □

*(The author served in NHS, England)*

Dr. P.S.N. Murthy is a well-wisher of TFAS and lives in Hyderabad presently after spending more than two decades as an eminent surgeon in England. TFAS thanks him for permitting to print his article which was first published in Andhra Pradesh Times, on May 17 and June 7, 1997.

---

గాడిద

బీర్బల్ చేత ధూమపానం మాన్పించా
లని ప్రయత్నిస్తున్న అక్బర్ ఒకనాడు
ఒక గాడిద నోటికి హుక్కా గొట్టం
అందించమన్నాడు నౌకర్ని.
గాడిద మొహం తిప్పకుంది.
"చూశావా, చివరికి గాడిద కూడా ద్వేషి
స్తుంది పొగాకును" అన్నాడు అక్బర్.
"అవును ప్రభూ, పొగాకును ద్వేషించగ
లిగింది కాబట్టే దానిని గాడిద అన్నారు"
అని తక్కున సమాధానం చెప్పాడు
బీర్బల్.

-మామిడి మ[illegible]

---

తీరు

మీ చేతులలో, అనువగు చేతలచే
మీ అనుంగు బిడ్డలు చక్కగతీరె.
చూడ ముచ్చటగొల్పువారి తీరేతీరు
ఎల్లరు తేరిపారజూడనగువారి తీరేతీరు.

మా పిల్లలా, మాచేతగాని చేతలతో తీరె
వీరి తీరే అంతా తారుమారే
మా జీవితాంతము వారితో పోరే
మంచిగపోరే, వారు పోరే
తుదకు ఎవరికి వారే యమునాతీరే

- ఏడెం మస్తాన్ రెడ్డి
**Edison, NJ**

# సన్నబడాలంటే

రవరసాన సత్యనారాయణ

ధనం మూలం ఇదమ్ జగత్ అని నానుడి. ఆహారం మూలం ఇదమ్ జగత్ అని అమెరికాలో నిర్భయంగా చెప్పుకోవచ్చును. ఆహారం అంటే ధనమే కనుక విత్తముతో నిమిత్తం లేదని ఏ స్వాముల వారైనా చెపితే విని మోసపోవద్దని మాపల్లెటూరి ఫిలాసఫరు గోనెల సూర్యారావు చెప్పేవారు.

## ఫేట్‌కాయుల సంఖ్య పెరిగిందా?

కుజ్‌మార్స్కి ప్రభృతులు (JAMA. 1994; 272: 205-211) చేసిన విశ్లేషణలో అమెరికాలో 1988–1991 మధ్య ఉన్న జనాభాలో 33.4 శాతం స్థూలకాయులు న్నారనిన్నీ, ఈ వ్యవధిలో స్థూలకాయుల సంఖ్య 8 శాతం పెరిగిందనిన్నీ, సగటున 3.6 కిలోగ్రాముల బరువు పెంచుకున్నారనిన్నీ తేలింది. ఇక్కడ మనం స్థూలకాయులు అంటే ఫేట్‌కాయులు అని భావించాలి కాని కండలు పెంచుకున్న వస్తాదులని ఊహించరాదు. శరీరంలో పేరుకొన్న కొవ్వు వలన రకరకాల గుండె జబ్బులు, రక్తనాళాల జబ్బులు, పక్షవాతం వచ్చి చిన్నవయసులోనే అకాలమరణం సంభవం. శరీర అవసరాలకు మించి ఎక్కువ కేలరీలున్న ఆహారాన్ని తినటం, అలా తిన్న ఆహారంలో 30 శాతంకన్న ఎక్కువగా కొవ్వు ఉండటం, ఆ కొవ్వులో అధికశాతంలో పిత్తఘృతాల్ (Cholesterol) ఉండుట వల్లనే ఫేట్‌కాయులలో రకరకాల జబ్బులు కనిపిస్తున్నాయి. స్థూలకాయులను సన్నకాయులుగా ఎలా మార్చాలో ఆధునిక పరిశోధనా ఫలితాలను తెలియచేస్తున్నాను.

## మంచి మాంసకృత్తులున్న సోయా!

సోయాలోని మాంసకృత్తులు మంచివని, జంతు మాంసకృత్తులకన్న మేలని తెలియచేస్తూ ఆండర్సన్ (J.W.Anderson) ప్రభృతులు న్యూ ఇంగ్లండు జర్నల్ ఆఫ్ మెడిసిన్ (1995;333:276-282) లో పరిశోధనా వ్యాసాన్ని ప్రచురించారు. రోజుకి 30గ్రాములు (ఒక ఔన్సు అనుకోండి) మించి సోయాప్రోటీన్ తింటే నిమ్నసాంద్రత పిత్త ఘృతాల్ ( Low Density lipoprotein Cholesterol), స్థాయి 8 నుండి 24 శాతం వరకు తగ్గిపోతుందని తెలియ చేసారు.పూర్ణ పిత్త ఘృతాల్ (Total Cholesterol) స్థాయికూడా తగ్గిపోతుంది. రోజూ తిన దగిన 30 గ్రాముల సోయ్‌ప్రోటీన్ ఎక్కడ లభిస్తుంది అని గదా మీ ప్రశ్న. రెండు కప్పుల సోయ పాలల్లో, 12 ఔన్సుల టోఫూలో 30 గ్రాముల సోయ్‌ప్రోటీన్ ఉంటుంది.

## స్థూలకాయులను సన్నకాయులుగా ఎలా మార్చాలి?

20 శాతం కన్న ఎక్కువగా కొవ్వులేని ఆహారం రోజుకి 1200 కేలరీలకు మించి తీసుకోరాదు. రోజూ కనీసం 30 నిమిషాలపాటు శారీరక శ్రమ చెయ్యాలి. అప్పుడు స్థూల కాయులను సన్నకాయులుగా మార్చ వచ్చును.

## ఫేట్ కాని ఫేట్ ఒలెస్ట్రా (Olestra)

జిహ్వను అదుపులో పెట్టాలంటె సామాన్యమైన విషయమా? ఐసుక్రీము, నూనెలో వేగిన పొటేటో చిప్స, స్టేక్ తినకుండా ఉండాలంటే ఋషీశ్వరులకు సాధ్యమేమోకాని మామూలు మనుషులకు మాత్రం సాధ్యం కాదు. కోట్లకు కోట్లు ఖర్చుచేసి ప్రోక్టరు అండు గేంబుల్ కంపెనీవారు కొవ్వు గుణాలున్న, కేలరీలు లేని ఒలెస్ట్రా అనే సుక్రోజు పోలియస్టరును సృష్టించారు. ఒలెస్ట్రాను నూనె, కొవ్వులకు బదులు వంటల్లో వాడితే పొటేటో చిప్స లాంటివి రుచికరంగా ఉంటాయి, కేలరీల బెడద తప్పుతుంది. ఒలెస్ట్రా పేగునుండి విసర్జించబడుతుంది కాని, రక్తంలోనికి పోదు. కేలరీలు లేని ఒలెస్ట్రాను వాడితే మనం రోజూ తినే ఆహారంలో కొవ్వులేకుండా చూసుకోవచ్చును. ఒలెస్ట్రాను వాడితే ఆరోగ్యానికి హాని ఏమైనా కలుగుతుందా?

అమెరికాలో ఆహారాన్ని మందులను పరీక్ష చేసి మానవుల మనుగడకు ముప్పులేదని తెలిపే యఫ్.డి.ఏ (Food and Drug Administration) వారు "ఒలెస్ట్రా" ను వంటల్లో వాడుకోవచ్చునని సర్టిఫికేటు ఇచ్చేసారు. ఒలెస్ట్రాతో వండిన వంటలు తింటే కొంతమందికి కడుపు నొప్పి, విరోచనాలు రావచ్చునని, ఒలెస్ట్రాలో కరిగిన ఫేట్ సొల్యుబుల్ విటమిన్లు ఎ, డి, ఇ, కే లాంటివి మలంతో పాటు బయటకు పోయి, విటమిన్ల లోపం వస్తుందని శాస్త్రవేత్తలు కొందరు వక్కాణించారు.

## బరువు తగ్గటానికి మందులు వాడవచ్చా?

ఫెన్-ఫెన్ (Fenfluramine and Phenteramine) అనేది రెండు మందుల కాంబినేషన్‌ను వాడితే లావుపాటి వారు సన్నబడతారు. విడివిడిగా వాడాలని యఫ్‌డిఏ (FDA) వారు సర్టిఫికేటు ఇచ్చి మార్కెటు విడుదలకు ఒప్పుకున్నారు. అయినా మందుల కంపెనీ రిప్రజెంటేటివ్‌ల ప్రోత్సాహంతో డాక్టర్లు ఫెన్-ఫెన్ అనే రెండు మందుల కాంబినేషన్‌ను ప్రిస్క్రయిబు చేస్తున్నారు. డి.జె. రోల్లుస్టీన్ ప్రభృతులు చేసిన పరిశోధనలో (Am J Clin Nutr. 1994; 60: 647-657) ఆరునెలల వరకు బరువు తగ్గుతారని, ఆ తరువాత ఏమాత్రం బరువు తగ్గరని తేల్చి చెప్పారు. ఈ మందుల కాంబినేషన్ వాడితే కొద్ది మందికి ప్రైమరీ పల్మనరీ హైపర్‌టెన్షను అనే జబ్బు వచ్చి ప్రాణం పోవచ్చునని డాక్టర్లు గ్రహించారు. ఫెన్-ఫెన్ అనే మందును వాడితే నీరసం, నిరుత్సాహం (Depression), తడి ఆరిపోయిన గొంతు, విరోచనాలు, భయంకరమైన కలలు వస్తాయి.

## శారీరక పరిశ్రమ చెయ్యాలా?

ఆది మానవుడు అడవిలో నివసించినపుడు, శరీర కండరాలకు తగినంత పని లభించేది. ఆహారం కోసం వేటకు వెళ్లాలి. జంతువును వేటాడి ఆ జంతువును గుహకు తీసుకుని రావాలి, మాంసాన్ని కొయ్యాలి. ఆనాడు శ్రమకు అలవాటు పడ్డ జీవి ఈనాడు నాగరికతతో పాటు లభ్యమయిన శ్రమ తప్పించే సాధనాలను వాడి, శరీరం బరువు పెంచుకుని, ఆయుక్షీణాన్ని కోరుకుంటున్నాడు. కనీసం రోజుకి 30 నిమిషాలు వ్యాయామం చెయ్యాలని శాస్త్రం చెపుతోంది. కాని అమెరికాలో ఉన్న స్థూలకాయులలో సగం మంది బరువు తగ్గాలని ప్రయత్నం చేస్తున్నారట! అలా బరువు తగ్గాలని ప్రయత్నం చేస్తున్న వారిలో ఏ కొద్దిమందో రోజుకి కనీసం 30 నిమిషాలపాటు వ్యాయామం చేస్తున్నారట! వ్యాయామం చేస్తే కేలరీల ఖర్చుపెరుగుటయే కాక గుండెలోని రక్త నాళాల జబ్బులు (Coronary Artery Disease), రక్తపోటు (Hypertension), మధుమేహం (Non-insulin-dependent Diabetes), పెద్దపేగు కేన్సరు, నిరుత్సాహం (Depression ) తగ్గిపోతాయని పరిశోధనలలో తెలిసింది. పిల్లలు ఆటలు మాని టెలివిజన్ ముందు కూర్చుని కొవ్వు పెంచుకుంటున్నారని, అమెరికన్ ఎకాడమీ ఆఫ్ పీడియాట్రిక్ (Pediatrics. 1995; 96: 786-787) వారు గమనించి, పిల్లల చేత రోజూ రెండు గంటలు ఆడుకునేటట్లు చేయాలని తల్లిదండ్రులకి సలహా ఇచ్చేరు.

## ఆరోగ్యంగా, సన్నగా ఉండాలంటే

సన్నగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకునే భామల, యువకుల కోరికలు తీర్చాలని తాపత్రయ పడే వ్యాపార రంగం సిద్ధంగా ఉన్నంత కాలం, బరువు తగ్గాలంటే ఎన్నో పరికరాలు, పనిముట్లు, మందులు విపణివీధిలో దొరుకుతాయి. వెయిట్ లాస్ క్లినిక్‌లకు, వ్యాయామ యంత్రాలు తయారుచేసే కంపెనీలకు, బరువు తగ్గించే మందులు తయారు చేసే కంపెనీలకు ఎన్నో కోట్ల లాభాలు! బరువుతగ్గటానికి ప్రతి రోజుఖర్చు!

## బరువు తగ్గటానికి మన సాంప్రదాయమే శరణం!

శనివారం ఉపవాసం చేయుటకు మీరు శ్రీ వేంకటేశ్వరుని భక్తులు కానక్కర లేదు. క్రిస్టియన్లు, యూదులు, మహమ్మదీయులు ఎవరైనా ఒక రోజు ఉపవాసం చేయవచ్చును. మధుమేహం ఉన్నవారు డాక్టరు సలహా లేకుండా బరువు తగ్గటానికి ఉపవాస ప్రయత్నం చేయ కూడదు. ఆకలి లేనపుడు తినటం మంచిది కాదు.పుణ్య దినాలలో స్వల్పాహారం, మామూలు రోజులలో మిత భోజనం చేస్తే మనుషులకు కొవ్వు ఎక్కదు సరదా, మనసు నిలకడగా ఉండి, ముఖంలో వర్చస్సు పెరుగు తుంది. ఖర్చు లేకుండా బరువు తగ్గటానికి మన సాంప్రదాయమే శరణం అని నా మనవి.

*With Best Compliments from* THOGA VISWAM

# Viswam Financial Services

Financial Strategies for the 90's

✦ **Business** ✦ **Executive**
✦ **Professional** ✦ **Personal**

**Compensation**
**Benefit**
**Investment**
**College Funding**
**Pre-Retirement**
**Estate**
**Planning**

## VISWAM FINANCIAL SERVICES

25 Mechanic St.
Red Bank, NJ 07701
☎ (908) 530-9312

826 Inman Ave.
Edison, NJ 08820,
☎ (908) 396-4860

Our *Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality PROFESSIONAL, FINANCIAL, INVESTMENT AND INSURANCE SERVICES.

We are associated with the NORTHWESTERN MUTUAL LIFE and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

### INSURANCE PRODUCTS

- Life Insurance
- Insured Savings Plan
- Disability Income Plan
- Children's Education Plan
- Health Insurance Plan
- Visitors' Medical Insurance

### RETIREMENT PLANS

- IRA and Keogh Plans
- Pension Plan
- Profit Sharing Plan
- 401(k) Plan
- Funding Options - Securities and CDs

### INVESTMENT PRODUCTS

- Stocks, Bonds, Mutual Funds
- C.Ds, Money Market Funds, Zero Coupon Bonds

### ANNUITIES

- Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

భారత ఉపరాష్ట్రపతిగా కృష్ణకాంత్ ప్రమాణస్వీకారం చేశారు. లోగడ శంకర్‌దయాళ్‌శర్మ ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా ఉండి ఉపరాష్ట్రపతి ఐనారు. కృష్ణకాంత్ విషయంలో కూడా అలాగే జరగడం ఆనందదాయకం. బీహార్ ముఖ్యమంత్రిణిగా లల్లూయాదవ్ భార్య రాబ్రీదేవి (వేలిముద్రలు మాత్రం వేయుగలదు) నియమింపబడటంతో ప్రజాస్వామ్యవ్యవస్థ ప్రహసనంలాంటిదని నిరూపింపబడింది. ఏమయితేనేం, జైల్లో నుండికూడా నేను సామ్రాజ్యాన్ని పాలించగలను అనే లల్లూ యాదవ్ మాట నిలుపుకున్నాడు. (ఆయనను అరెస్టు చేశారు). జ్యోతిబాసు ప్రభుత్వంలో జరిగిన కుంభకోణాలు క్రమంగా వెలుగుచూస్తున్నాయి. తిరుమలఘాట్ రోడ్ మీద దుండుగులు ప్రయాణీకులను దోచుకున్నారు. తిరుపతి లడ్డూ మీద అధికారులు చూపించే ఆసక్తి ప్రయాణీకుల భద్రతమీదబాధాకరం. స్వతంత్రభారతస్వర్ణోత్సవాలు నామమాత్రంగా జరిపారు. ఎవరిలోనూ ఉత్సాహమూ, దేశభక్తీలేదు. ఎటుచూచినా అవినీతి కుంభకోణాలే వెలుగులోకి వస్తున్నాయి. నూరుకోట్లమంది ప్రజలుకల సనాతన భారతదేశానికి ఇది సిగ్గుచేటైన విషయం.

జాతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో పి.వెంకటరామశాస్త్రి రచించిన 'వ్యాసచంద్రోదయం' అనే గ్రంథం ఆవిష్కరింపబడింది. సభకు డాక్టర్ కసిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతవహించి జాతిలో దేశభక్తిని ప్రేరేపింపవలసిన సమయం వచ్చిందని బోధించారు. జగన్నాథ్‌మిశ్రా (బీహార్) ప్రేరణతో కాంగ్రెసుపార్టీ చీలికదశగా పయనిస్తున్నది. ప్రపంచంలోని అవినీతిదేశాల జాబితాలో పాకిస్తాన్, మెక్సికోల తరువాత ఇండియా (ఎనిమిదవ) స్థానం ఆక్రమించింది. బెంగాల్‌లో మమతా బెనర్జీ కాంగ్రెసుపార్టీని చీల్చింది. ఢిల్లీలో భారతరాజకీయాలలో సోనియాగాంధీ పాల్గొనడం మొదలయింది.

జయలలిత కిలోలకొద్దీ బంగారం, వజ్రాలు దాచుకున్నమాట నిజమే! ఆమెపై తమిళనాడు ముఖ్యమంత్రి కరుణానిధి చట్టబద్ధంగా చర్యలు తీసుకొంటున్నారు. ఐతే అలాంటి చర్యలు మరే డి.ఎం.కె. నాయకునిపైన తీసుకోలేదు సరికదా, బీహార్‌లోని అవినీతిపరుడైన లల్లూయాదవ్‌ను సమర్థించాడు. ఈ ధోరణిని, కక్షసాధింపుచర్య, ద్వంద్వ ప్రమాణాలు అంటారు. స్వాతంత్ర స్వర్ణోత్సవాల సంవత్సరంలో భారత ప్రజాస్వామ్యం ఇలా ఎగతాళిపాలుకావడం దురదృష్టం.

జూలైనెల 'తెలుగుజ్యోతి' చాలాబాగుందని ప్రశంసలు వచ్చాయి. "వ్రాయడం" వ్యాసం, 'చింత'మీద గురజాడ సత్యకుమారి రచన ఉన్నత సాహిత్యప్రమాణాలతో ఉన్నాయి. ఈ మాత్రం రచనలు ఆంధ్రప్రదేశ్‌లోని ఏ పత్రికలోనూ రావటంలేదంటే అతిశయోక్తి లేదు. తెలుగువారి సాహిత్యవైభవం 'భారతి'తోనే పోయింది. దాదాపు ఇప్పుడు నడుస్తున్నవన్నీ వ్యాపారపత్రికలే. ప్రతిరోజూ, ప్రతి పత్రికనిండా సినిమా గాసిప్, లైంగికచిత్రాలు, అక్రమసంబంధాల (కట్టు) కథలూ! వంశీ ఇంటర్నేషనల్‌వారు సి.నారాయణరెడ్డిగారి జన్మదినోత్సవం జరిపారు. దానికి తెలుగుజ్యోతి సంపాదకులు కి.ర. ప్రత్యేక ఆహ్వానితులుగా రావటం అందరినీ ఆనందపరచింది. లాస్ ఏంజెలీస్ సభలలో ఆతిథ్యం సరిగ్గా అందలేదని తిరిగి వచ్చిన కొందరు ఇక్కడ చెప్పారు. అలా ఎందుకు జరిగిందో తెలియదు. లక్షలకు లక్షలడాలర్లు ఖర్చుపెట్టేది శ్రీదేవికి సన్మానాలు చేయడానికా అని సాంస్కృతికరంగానికి చెందినవారు ప్రశ్నిస్తున్నారు. "కనీసం శ్రీదేవి చీరకట్టుకొనికూడా సభలకు రాలేద"నే విమర్శ ఇక్కడికి చేరింది.

ప్రముఖ కమ్యూనిష్టునాయకుడు బోడేపూడి వెంకటేశ్వరరావు, సామాజిక కార్యకర్త కొత్తూరి సీతయ్యగుప్తా కన్నుమూశారు. కూచిపూడి నృత్యరూపకాల రచయిత భుజంగరాయశర్మ, హిందీచిత్రనిర్మాత గుల్షన్‌కుమార్ పోయారు.

గత ఎనిమిదినెలలలో యాభై తెలుగు చిత్రాలు విడుదల అయినాయి. అందులో ఎనిమిది మాత్రం విజయం పొందాయి. పరుచూరి బ్రదర్స్, ఆర్. నారాయణమూర్తి గార్ల 'సింగన్న' , కృష్ణగారి 'బొబ్బిలిదొర', 'అదిరింది గురూ', క్రాంతికుమార్ 'అరుంధతి' బాక్సాఫీసు వద్ద బోల్తాపడటం ఫిలిం ఇండస్ట్రీని నివ్వెరపరచింది. జి.వి.ఎస్. అవార్డు ప్రొఫెసర్ కొత్తపల్లి వీరభద్రరావుగారికి ఇవ్వడం ద్వారా ఔచిత్యాన్ని ప్రదర్శించుకున్నారు. దాసరి నారాయణరావుగారు కొత్తపార్టీకి 'తెలుగు నేల' లేదా 'తెలుగుతల్లిపార్టీ' అని పేరు పెట్టాలని ఆలోచిస్తున్నారని వినికిడి.. నక్సలైట్లతో సహా ఉభయకమ్యూనిష్టుపార్టీల సహాయం ఆయన ఆశిస్తున్నారంట. ఉదయం వారపత్రిక పెద్దయెత్తున మార్కెట్‌లోనికి రాబోతున్నది. లోగడ ఆంధ్రభూమి సంపాదకులుగా పనిచేసిన సి. కనకాంబరరాజు ఈ సంస్థలో చేరారు. తెలుగుజ్యోతి, ఆంధ్రజ్యోతి, రాజాలక్ష్మి ఫౌండేషన్ కలిసి సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో పోటీలలో గెలుపొందినవారికి బహుమతులనందజేశారు. పూర్తివివరాలు తెలుగుజ్యోతిలో చదువుతారనుకుంటా!

పాఠకులకు వినాయకచవితి శుభాకాంక్షలు. అవిఘ్నమస్తు. మరిన్నివిశేషాలతో వచ్చేనెల కలుసుకుందాం. అందాకా సెలవు. ప్రేమతో,

మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, 2-2-647-132B, Central Excise Colony, Hyderabad 500 013, AP, India. Phone: (040) 761 4668.




Open House:
May 31 & June 1
10.00 AM to 6.00 PM

Next Program Begins June 14

Logistic Computer Training

*A Computer Training School With a Difference*

*Guaranteed job for the Top 10% students**

*Placement Assistance is available for all students through our consulting division*

*Logistic Solutions, Inc. (LSI)*
120 Centennial Avenue
Piscataway, NJ 08854
Minutes Away from Route 287, Exit 5
Visit us at : www.logistic-solutions.com

* Subject to compliance with LSI's criteria.

*With over 7 years experience in consulting, LSI is now offering training programs for Beginners, which will train you in*

- *Fundamentals of computing*
- *Operating Systems : Windows, Unix and DOS*
- *Programming in "C*
- *RDBMS : Oracle with PL/SQL, Pro*C, Forms 4.5, Report 2.*
- *GUI : Visual Basic / Powerbuilder*

*Each of these modules can also be taken as a separate certificate course*

Learn from the basics and become a Computer Pro in 160 hours

1-888-LSI TRAIN

# సారస్వత సమూహం

–కలశపూడి శ్రీనివాసరావు

22, జూన్, 1997

జూన్ నెల సారస్వత సమూహ సమావేశం మౌంటెన్ లేక్స్ లైబ్రరీలో శ్రీమూర్తి భావరాజుగారి స్వాగతంతో మొదలైంది. చాలా ఏళ్ళుగా కొద్దిమంది మిత్రులతో తెలుగు భాషాభిమానం వల్ల ఏర్పాటు చేసి నడిపిన 'తెలుగు బడి' గురించి అందరికీ వివరించారు. ఆ తర్వాత 'నేనూ కవినే' అనే వచన కవిత చదివి వినిపించారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన శ్రీపప్పు వేణుగోపాల రావుగారు 'పద్యం'పై ప్రసంగిస్తూ, పద్యం తెలుగు భాషా గొప్పదనానికి, గౌరవానికి చిహ్నమని వివరిస్తూ పద్యం పద్ధతిలో వ్రాయడం ఎంత సులభమో వివరిస్తూ పద్యాన్ని కాపాడాలని కోరారు. ఆశువుగా తాను అమెరికా ఎందుకు వచ్చింది ఒ పద్యంలో వివరించారు, సభికుల ప్రశ్నకు సమాధానంగా. తర్వాత శ్రీప్రభాకర్, శ్రీశాంతి కుమార్, శ్రీసుధాకర్‌లు వారు వ్రాసిన పద్యాలు చదివారు. శ్రీదామా వెంకయ్యగారు భాగవతం లోని కొన్ని పద్యాలు చదివారు. 'సుప్రభ' – స్వాగతం, హృదయ వీణ, మల్లె మొగ్గ, శ్రీ పరిణం శ్రీనివాస రావు ప్రవాస భారతీయుని మనఃస్థితి గురించి వచన కవితలు వినిపించారు. శ్రీకిడాంబి రఘునాథ్‌గారు వంగూరి ఫౌండేషన్‌వారి కథానిక ఫలితాలను తెలియ జేస్తూ బహుమతి వచ్చిన కథలు – తెమీనచ–నమీతెచ మొదటి బహుమతి, రచయిత సత్యం మందపాటి, ఒరి భగవంతుడా–నారాయణ స్వామి రెండవ బహుమతి కథలను వివరించారు. ఈ సమావేశం కొరకైన ఖర్చు శ్రీ సత్యం శ్రీకొండ (శాంంతి ట్రావెల్స్) వారు అందించారు.

జూలై 20, 1997

జూలై నెల సారస్వత సమూహ సమావేశం కొచ్చెర్లకోట జననీ, కృష్ణ గారింట్లో రచయిత రాచకొండ విశ్వనాథ శాస్త్రి కథ 'బెదురు' చదవడం (శ్రీనివాసరావు)తో మొదలయింది. ఈ కథలోని భాషపై విమర్శ ఆంతర్యాన్ని, వస్తువుని మించి జరిగింది. శ్రీవేమూరి రామనాధంగారు – 'తిరిగి భారతం, రాను రాను' అనే రెండు కవితలు చదివారు. శ్రీకొచ్చెర్లకోట కృష్ణ – 'ప్రేమ వీడ్కోలు', శ్రీశాంతి కుమార్ – సాఫల్యం, 'సుప్రభ' – 'గరికపూలు', శ్రీఒరుగంటి గోపాల కృష్ణ –' నవ్వు' స్వీయ కవితలు చదివారు. శ్రీమతి జననీ కృష్ణ 'అప్షలలో అంతరార్థం' – వ్యాసం, శ్రీమతి వసుంధర కలశపూడి ఒక పేరు పెట్టని కథ చదివారు. శ్రీకాశీనాథుని మహేశ్వర ప్రసాద్‌గారు మహాకవులు – కాళిదాసు, దండి కావ్యాలలో ఛాందస ప్రయోగాలపై ప్రసంగించారు. ఆంధ్ర నుండి వచ్చిన శ్రీమస్తాన్ రెడ్డిగారు కొన్ని స్వీయ కవితలు చదివి వినిపించారు. చివరగా కుమారి బండ్లమూడి లక్ష్మిగారు అన్నమయ్య కృతులు పాడి వినిపించారు.

ఆగష్టు 23,1997 –– లేఖకులు: ఆచార్య రామనాధం

మన సారస్వతసమూహం సభ ఆగష్టు 23,1997న (జనని – కృష్ణ గారి యింటిలో) శ్రీ ఒరుగంటి కృష్ణకు కుమారుడు పుట్టిన శుభవార్తతో ప్రారంభమయింది. శ్రీ వేమూరి వేంకటరామనాధం ఆశువుగా ఇలా అభినందించారు – ఆయన సతీమణిని.

"శ్రమపడకుండయే తొలుత రాతిరి నొక్క నిమేషమాత్రమో
మమతకు కార్యరూపత నమర్చుటకన్న, గడించితిత్తటిన్
కొమరుని మావిపండువలె కుల్కుచు నిన్ కులికించువాని; మి
త్రమ, నవమాసముల్ శ్రమను దాల్చిన నీ సతి కిత్తు నంజలుల్."

ఇండియానుంచి వచ్చిన కవయిత్రి శ్రీమతి మల్లాది పద్మావతి తమ వేంకటేశ్వరస్వామి గీతాలను రాగతాళయుక్తంగా చదివి వినిపించారు. మరొక హైదరాబాదు వాస్తవ్యురాలు, రేడియోలో బాలానందం నిర్వహించిన శ్రీమతి గీతామూర్తి చక్కని కథ ఒకటి వినిపించారు. శ్రీ కిడాంబి రఘునాథ్ తన ఇండియా పర్యటనను పురస్కరించుకొని మాట్లాడుతూ, మన "తెలుగు జ్యోతి"కి అక్కడగల పరపతిని సూచించారు. తెలుగు జ్యోతిలో ఒక సంవత్సరంలో పడిన వ్యాసములలో, కథలలో ఉత్తమములయినవాటికి వేమూరి చంద్రావతి రామనాధం ఛారిటబుల్ ట్రస్టువారు పురస్కారాలు ఈయ సంకల్పించారని శ్రీ రామనాధం తెలియపఱచారు. శ్రీ రఘునాథ్ ఆహ్లాదం వెల్లడించారు. శ్రీ మస్తాన్ రెడ్డిగారు "తీరు" మొదలయిన గేయాలను, "మెఱుపుల"ను అభినందిస్తూ శ్రీ ధారా కిశోర్ తాను క్రొత్తగా వ్రాయ మొదలు పెట్టిన గేయాలను, శ్రీ శాంతికుమార్ తన గేయాలను, శ్రీమతి సుప్రభ తన వృత్తపద్యాలను, ముఖ్యంగా సరస్వతిమీద, భారతంమీద, శ్రీ అనంత సుధాకర్ తాను శ్రీ పి.యస్. రావుగారి ఇంగ్లీషుపద్యాలకు చేసిన అనువాదము, శ్రీ కలిశపూడి శ్రీనివాసరావు ఒక చిన్న చిత్రణమును చదివారు. శ్రీ రామనాధం "కలల వింతలు" అన్న కందపద్యాలు చదివారు. శ్రీ కృష్ణ తన వైద్యపరిభాషను జొన్పి హృద్యమయిన వర్ణనమొకటి "ప్రకృతి ఆరాధన" అన్న శీర్షిక క్రింద చదివారు. శ్రీమతి జనని ఒకేచరణం కవిత్వం వినిపించారు.

ఎప్పటిలాగానే సభలోను, సభానంతరం భోజనానికి ముందు, భోజనకాలంలోను సభికులు చిన్నచిన్న గుంపు సంభాషణలలో నాటి రచనలను, మిగత సారస్వత విషయాలను సవిమర్శగా ముచ్చటించారు.

ఒక ముదావహమైన విషయం నివేదించాలి. జరిగిన ఏడాది సభల నిడువున సింహావలోకన–విశ్లేషణం చేస్తే, చాలామంది రచయితలు క్రమక్రమంగా ఎంతో పరిణామం ప్రదర్శిస్తున్నారు. సభికుల నిర్మాణాత్మక సూచనలు ప్రభావవంతములవుతున్నాయి. కొన్ని పుట్టలలోనుంచి మనమెఱుగని పాములు బైటకు వస్తున్నాయి. కొందఱి రచనలు క్రమంగా పరిపక్వతను సూచిస్తున్నాయి, పద్యాలలోను, గేయాలలోను, వచనకవిత్వంలోను, వ్యాసాలలోను, కథలలోను మధ్య మధ్య ఇండియానుండి పర్యటనప్రాయంగా వచ్చిన సారస్వతాభిమానులు ఈ సభలకు రావటంతో వాటి కుతూహలం ఇనుమడిస్తోంది.

ఈ సారస్వత సమూహం ధ్యేయాలు మెల్లమెల్లగా సిద్ధిస్తున్నాయ్యి. ఈమారు సభ శ్రీ పి.యస్. రావుగారింట్లో జరుగుతుంది. సెప్టెబరు 21, 1997న – 3.00 గంటలనుండి 6.00 వఱకు. (111 Demarest Hill Road, West Nyack, NY 10997, Phone: (914) 624-8393.



# SRI RAJA LAKSHMI FOUNDATION

5, Second Cross Street, T T K Road, MADRAS - 600 018
Phone: 453138, 451565 Cable: KRUPA Fax: 91-44-4349777


# శ్రీ రాజా లక్ష్మి ఫౌండేషన్, చెన్నై

## 1. రాజాలక్ష్మి పురస్కారం, 1997



ప్రతిష్ఠాకరమైన శ్రీ రాజా-లక్ష్మి పురస్కారం 1997లో ప్రముఖ సంఘ సేవకురాలు శ్రీమతి ఏ. చెన్నగంటమ్మ కృష్ణారావుగారికి లభించింది. ఈ పురస్కారం నగదు లక్ష రూపాయలు, ప్రశంసాపత్రం సమర్పణేగాక, తెలుగు కళా సమితి ద్వారా అమెరికాలో డా. కే.వి.రావు – డా. జ్యోతి రావు అవార్డు రెండువేల డాలర్లు యివ్వబడుతుంది. అమెరికాకు రాకపోకల ఖర్చు డా. కిడాంబి రఘునాథ్ భరిస్తారు.

1913లో జన్మించిన శ్రీమతి చెన్నగంటమ్మ 1949లో స్త్రీ సేవామందిరం స్థాపించి, అందులో రక్షావిహీనులైన స్త్రీలకు, పిల్లలకు నిలువనీడ చూపించి వారి బ్రతుకుతెరువు కై విద్యావిషయక వసతులను కల్పించారు. పద్మభూషణ్ డా. దుర్గాబాయి దేశముఖ్‌తో కలిసి ఆంధ్రమహిళాసభ స్థాపించి 24 సంవత్సరాలపాటు దానికి ప్రాతినిధ్యం వహించారు. 33 సంవత్సరాలు ప్రభుత్వ మహిళా పారిశ్రామిక కేంద్రానికి గౌరవ ప్రిన్సిపాల్‌గా నియమింపబడడం ఆవె ప్రతిభకు గీటురాయి. ఆవిడ 1987లో జానకీదేవి జమ్నాలాల్ బజాజ్ అవార్డు, 1989లో ఇందిరాగాంధీ జాతీయా సమైఖ్య పురస్కారం, 1992లో పాల్ హారిస్ ఫెలోషిప్ పురస్కారాలు పొందారు.

1979సంవత్సరంలో ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ రమణయ్యరాజా గారిచే స్థాపింపబడ్డ శ్రీ రాజాలక్ష్మి పురస్కారం వివిధరంగాలలో నిష్ణాతులను, ఒక ట్రస్టు ద్వారా ఆగష్టు 15వతేదీన ప్రకటింబడి, నవంబరు 19వ తేదీన బహూకరించబడుతుంది. తెలుగు కళాసమితి ఇందులో మొదటినుండి పాల్గొంటున్నది.

## 2. రాజాలక్ష్మి సాహిత్య పురస్కారం.



1987లో శ్రీ రమణయ్యరాజా షష్ట్యాబ్దిపూర్తి సందర్భంగా స్థాపించబడ్డ ఈ పురస్కారం 1997లో శ్రీ మల్లంపల్లి శరభేశ్వరశర్మ గారికి లభించింది. ఈ పురస్కారం 20,000 రూపాయల నగదు, ప్రశంసాపత్రం, శ్రీ ఎంచ.డి.ఎస్.రావుగారి మాన్-మాప్ పురస్కారపు 10,000 రూపాయలు, న్యూయార్క్‌లోని డా. కలశపూడి శ్రీనివాసరావుగారిచే 10,000 రూపాయలు, శ్రీమతి డా. జనని, శ్రీ డా. కొచ్చెర్లకోట కృష్ణ దంపతులచే మరో 10,000 రూపాయలు నవంబరు 19న శ్రీ శర్మ గారికి యివ్వబడుతుంది.

1928లో జననమొందిన శ్రీశర్మగారు సాహితీవేత్తలేగాక, కవిపుంగవులు, విమర్శకులుకూడా. వేణుగోపాలశతకం, పెక్కు ఖండ కావ్యాలు రచించారు. ఆయన తాళ్ళపాక తిరుమలాచార్యుల వేంకటేశ్వర శతకము, శ్రీ వేంకటేశ్వర వచనములు సంస్కృతములోనికి అనువదించారు. సహృదయాభిశరణం అనే సాహిత్యవిమర్శక వ్యాసములు రచించారు. 1950 నుండి 1959 వరకు ప్రభుత్వ ప్రాచ్య గ్రంథాలయమునకు సంపాదకులుగా పనిచేశారు.

## 3. లక్ష్మిరాజా వైదిక పురస్కారం

1994లో శ్రీమతి మహలక్ష్మిరాజా అరవయ్యవ జన్మదినోత్సవసందర్భంగా ఏర్పాటైన ఈ పురస్కారం ప్రముఖ వేదశాస్త్రజ్ఞులు బ్రహ్మశ్రీ రేమెళ్ళ సూర్యప్రకాశ శాస్త్రి గారికి లభించింది. ఈ పురస్కారం లో 15,000 నగదు, ప్రశంసాపత్రం సమర్పిస్తారు.

1920లో పొదగాట్లపల్లిలో జననమొందిన సూర్యప్రకాశ శాస్త్రి శ్రౌతం, లక్షణశాస్త్రం, పూర్వ మీమాంస, ఉత్తర మీమాంస, తర్కం, వ్యాకరణం, న్యాయశాస్త్రప్రకరణములు అభ్యసించారు. తమ తండ్రిగారివద్ద కృష్ణ యజుర్వేదములో నిష్ణాతులయ్యారు 1989నుండి తిరుపతి తిరుమల దేవస్థానం వారికి సలహాదారుగా, కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా ఉన్నారు. 1991, 1996 లలో రాష్ట్రపతి పురస్కారం పొందారు.

## 4. రాజాలక్ష్మి గురువును గుర్తించండి పురస్కారం

1996లో న్యూజెర్సీలోని డా. రామకృష్ణ, సాహిత జొన్నాడ దంపతులచే స్థాపించబడ్డ ఈ పురస్కారం 1997లో డా. జయా వేణుగోపాలరావుగారికి లభించింది. ఈ పురస్కారం 10,000 రూపాయలు, ప్రశంసాపత్రం నవంబరు 19, 1997 న బహూకరించబడుతుంది.

డా. జయా వేణుగోపాలరావుగారు తెలుగు, సంస్కృత భాషలు రెండింటిలోనూ డాక్టరేటు పొందివున్నారు. ఆవిడ కోయంబత్తూరులోని Chinmaya International Residential School కు ప్రథమ ప్రధానాచార్య పదవినధిరోహించారు. ఆవిడ LOIC - Life Orientinted Inquiry Centre and SLIP - Self Learning Integrated Project and GRIP10 program for International Schools మొదలయిన విద్యా సంబంధమైన ప్రణాళికలను రూపొందించారు. భారతీయ విద్యా భవన్ వారి విశిష్ట ఆచార్య పురస్కారం ఆవిడ స్వీకరించారు.

1997 నవంబరు 19 న మదరాసు (చెన్నై) లో జరుగు ఈ పురస్కార ఉత్సవాలలో తెలుగు కళా సమితి సభ్యులెవరైనా పాల్గొనవచ్చును. ఈ విషయంలో డా. కేవి రావు **(718) 886-4647** గారిని సంప్రదించండి.

# మెఱపులు : ఎంత ప్రభుత్వం ?

– వేమూరి వేంకట రామనాధం, Piscataway, NJ

ఇది వృత్తిపరంగా నేను నిరంతరం వ్యాసంగం చేస్తున్న విషయం. కాని యీ వ్యాసం అసాంకేతికంగా వ్రాస్తున్నాను. ఇది పరిశోధక సమర్పణ కాదు. అన్ని దేశాలలోను అందఱు ప్రజలకు వాస్తవిక స్థాయిలో ప్రాముఖ్యం వహించిన పరిణామం కాబట్టి యీ విషయం నా మెఱపుల పరిధిలోకి తీసుకువస్తున్నాను.

ఈ రోజులలో దాదాపు అన్ని దేశాలలోను ఎంత ప్రభుత్వం ఉండాలి అన్న ప్రశ్న ప్రబలింది, చర్చలలోనే కాదు ఆచరణ విషయకంగా కూడ. అమెరికాలో 1996లో జరిగిన అధ్యక్షుని ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీవారు "ప్రభుత్వం కుదిస్తాము" అని అదేపనిగా మ్రోగారు. రాస్ పెరో కూడ "ప్రభుత్వం ప్రజల దగ్గఱకు తీసుకు వెడతాను" అన్నాడు. సరే, మధ్య యూరప్, తూర్పు యూరప్‌లలో ప్రభుత్వాన్ని కుదించ వలెనన్న ఆవేశం కమ్యూనిజం పతనంతో ముడివడి ఉంది. ఎన్నో ఏళ్ళుగా కమ్యూనిస్టు ప్రభుత్వాల కాఠిన్యంలో, క్రూరత్వంఇలో మ్రగ్గిన ప్రజానీకం నూతనంగా ప్రజాస్వామ్యం అలవఱుచుకొంటున్నారు. ప్రభుత్వం తమ జీవిత పథాలన్నింటిలోను అనుల్లంఘనీయమైన అధికారం కల్గి ఉండేది. ఆ ఆజకీయ విధానం మారగానే ప్రజలలో సహజమైన తహతహ చెలరేగింది. తిరిగి ప్రభుత్వానికి వెనుకటి ఆధిపత్యం, తమ సకల ప్రవర్తన క్రమం మీద నిరంకుశంగా అధికారం చూపే దుర్భాగ్యం, కలుగరాదని తీవ్రమైన ప్రతిస్పందన ప్రజ్వరిల్లింది. ప్రభుత్వాన్ని తగ్గించాలి, లేదా కుదించాలి అన్న ధ్యేయం జనాభాలో బహుళశాతంగా నాటుకొనిపోయింది. ఒక చిన్న ఉదాహరణ వినండి, వెనుకటి రోజులలో రష్యాలో మీయింటి వెనుక పెరటిలో ఆపిల్ చెట్లు ఉంటే, కాసిన కాయలలో కొన్ని మాత్రమే-లెక్క పెట్టి-మీరు ఉంచుకొనవచ్చు; మిగతవి ప్రభుత్వపరం చేయాలి! ఇక, ఎవరిమీదనైనా ప్రభుత్వానికి కోపంవస్తే వారి గతి సైబీరియాయే; వారు తిరిగి రారు; వారిని గుఱించి వారి బంధువులకు వార్త రాదు. ప్రభుత్వం ధాటి కుదించవలెనన్న ఉత్సాహం ప్రజలలో కల్గటం, వెనుకటి అవాంతరం తిరిగి కల్గనివిధంగా ప్రభుత్వాన్ని కుదించవలెనన్న ఆశయం, సహజంగదా.

అభివృద్ధి చెందుతున్న మిగత దేశాలలో కూడ ఆర్థిక సంస్కరణల పుణ్యమా అని ప్రభుత్వం కుదించబడుతోంది. ఇండియా కూడ ఒక ఉదాహరణమే. కొన్ని వివరాలు క్రమంగా చిత్రిస్తాను.

ప్రభుత్వం కుదించటం అన్నధ్యేయం రెండు విధాలుగా వివరించవచ్చును. ఒకటి ప్రభుత్వం యొక్క పరిమాణం (size) ; రెండు ప్రభుత్వం చేపట్టే కార్యకలాపం. ఈ రెంటికి దగ్గఱసంబంధం ఉంది, మనం విశ్లేషణ కోసం అవి విడదీసినా. ప్రభుత్వం పరిమాణంలో కుదింపు కలిగితే, ఆ ప్రభుత్వం చేయగల్గిన పనులలో కూడ కొంతగానైనా కుదింపు సంభవించవచ్చును. అలాగే ప్రభుత్వ కార్యక్రమాలను కుదిస్తే, అవి నిర్వహించటానికి కావలసిన సిబ్బందిలో కూడ కొంత కుదింపు తటస్థిస్తుంది.

ముందు పరిమాణం గుఱించి ఆలోచించుదాం. ఎన్నో దేశాలలో ప్రభుత్వం సిబ్బంది పైనుండి క్రిందదాకా అత్యధికంగా ఉన్నట్లు మనం గమనించగలం. ఈ "అధికం" అన్న పదాన్ని జాగ్రత్తగా అర్థం చేసికోవాలి. నిర్వహించవలసిన మొత్తం పని నైపుణ్యంతో నిర్వహించటానికి ఎందఱు కావాలో అంతకన్న ఎక్కువమంది ఉంటే ఆ సిబ్బందిని "అధికం" అని వ్యవహరించాలి. ఒక చిన్న ఉదాహరణ చూడండి. పది పన్నెండుగురు మంత్రులతో జరుగుతున్న రాష్ట్ర వ్యవహారాలను బస్సునిండే సంఖ్యకు పెంచితే, అది అధికం అని అనవచ్చును. క్రొత్త కార్యక్రమాలు స్పష్టంగా తటస్థిస్తే, కొంత పెరుగుదల మంత్రి మండలి సంఖ్యలో ఉండవచ్చును, కాని కేవలం కొందఱు అనుయాయులను కారణాంతరాలవల్ల మంత్రులు చేయటం – ఉదాహరణకు, క్రీడలకొకఱు, సినిమాకొకఱు, చేనేతకొకఱు, ఈ విధంగా – ప్రభుత్వ పరిమాణం వ్యర్థంగా పెంచటం క్రిందకు వస్తుంది. ఆపైని కలిగే ఫలితాలు పరిశీలించండి: ప్రతి మంత్రికి కారు, డ్రైవరు, ఇళ్ళు, ఫోనులు, కార్యదర్శులు, బంట్రోతులు, మొదలైన వ్యక్తిగత వ్యయాలే కాక, ప్రభుత్వాలయంలో ఒక ప్రధాన కార్యదర్శి (ఐ.ఎ.యస్.), ఆయనక్రింద ఒక డైరెక్టరు మొదలయిన అర్భాటం సృష్టించవలసి ఉంటుంది; పైగా ఆఫీసులో జాగాలేక క్రొత్త భవనాలు కట్టించటమో, ముందుగా అద్దెకు తీసికొనటమో జరుగుతుంది. ఒక అంశం గమనించండి. ఒక ప్రభుత్వానికి ఎందఱు మంత్రులు అవసరం అన్న విషయం సూత్రీకరించలేము, కాని వ్యర్థంగా మంత్రి పదవులు హెచ్చు చేయబడటం మనకందఱకు విదితమే. ప్రభుత్వానికి, ప్రధాని లేక ముఖ్యమంత్రికి బలం తగ్గినకొలది యిలాంటి "అధిక" ప్రభుత్వ లాంఛనాలు ఎక్కువవుతూ ఉంటాయి.

సురినాం లో (దక్షిణ అమెరికాలో) పని చేసేవారి సంఖ్యలో సగానికి పైగా ప్రభుత్వంలోనే ఉంది. అంత కార్యభారం ఉండికాదు, అనేక కారణాలవల్ల ఈ సిబ్బంది సంఖ్య పెరుగుతూ ఉంటుంది. పైగా, ప్రభుత్వ పరిపాలనలో ఒక దురదృష్టకరమైన సత్యమేమంటే, సిబ్బంది అలాగే పెరుగుతూనే ఉంటుంది; కాని ఎంతో ధైర్యం, రాజకీయ బలము ఉన్న ప్రధాని క్రింద కాని వ్యతిరేక పరిణామం కల్గటానికి అవకాశంలేదు.

"అధికం" అన్న మన నిర్వచన ప్రకారం, అందఱకు తగిన పని లేనప్పుడు అనేక అనర్థాలు ఒనగూడుతాయి. లేనిపోని పని సృష్టించటం ఒకటి; గోరుతో చిదిపే బొబ్బమీద గొడ్డలి ప్రయోగించటం మఱొకటి; అక్కఱలేని దృక్పథాలను సమస్యల మీద జొనిపి, అవి త్వరగా పరిష్కరించబడకుండా చేయటం ఇంకొకటి. అసలు ముచ్చటైనది ఒకరి దగ్గఱకు మఱొకఱు వచ్చి కబుర్లు చెప్పుకుంటూ ఉండటం, బైటవారు చూస్తారేమో అన్న సందేహం కలిగినప్పుడు ఒక కాగితం తీసికొని మఱొక ఉద్యోగి దగ్గఱకు పోయి "చర్చించటం." కాగితాలమీద, ఫైల్సుమీద అనంతంగా "నోటులు" రిమార్కులు వ్రాయబడుతూ ఉంటాయి; కాగితం పైకి క్రిందికి అదేపనిగా తిరుగుతూ ఉంటుంది. ఈ అనంత సంచారంలో అది పోవటం కూడ సంభవించవచ్చును.

మఱొక చిత్రమేమంటే, ఇందఱు పనిచేస్తున్నా, మనం వెళ్ళి, ఏమండి నా సమస్య ఏమయింది, నా అప్లికేషను ఏమయింది అంటే, "దానికి సంబంధించిన గుమాస్తా లేక ఆఫీసరు ఇవాళ రాలేదు" అన్న జవాబు తటాలున వస్తుంది. నిజానికి ఆ కాగితం ఎవరి బల్లమీదనో నిద్రపోతూ ఉంటుంది. అది తెలిసికొనటానికి ఒక దర్యాప్తు సమూహం పూనుకొన వలసిన దుస్థితి రావచ్చును కూడ.

ఎన్నో దేశాలలో చిత్రమనిపించే పై వర్ణన వాస్తవంగా మనం గమనించగలం. ఇలాంటి నిష్ప్రయోజనాలు విరివిగా గలిగిన పరిస్థితిలో ప్రభుత్వం కుదించవలెనన్న ధ్యేయం ఎంతో అంగీకరణీయం. కుదింపు కుదింపుకొఱకు కాదు, కుదింపు ఏ పదిశాతంగానో అన్ని ఆఫీసులలోను సమానంగా అనికాదు, ఎక్కడ ఆవశ్యకత లేదో, అక్కడ కుదింపు చేయటం మంచిది. ఇలా శాస్త్రీయంగా, సాంకేతిక నైపుణ్యంతో కుదింపు చేస్తే ప్రభుత్వపు వ్యయం తగ్గడమే కాక, ప్రభుత్వపు సామర్థ్యం, సార్థకత హెచ్చు అవుతాయి.

ఈ కుదింపు ప్రయత్నాలలో సిబ్బంది సంఖ్య తగ్గించాలి అని, ఎంత

శాతంగానని మాత్రమే కాదు మనం తీవ్రంగా ఆలోచించవలసింది, ఏ పనులను ఎక్కువ నైపుణ్యంతో నిర్వహించటానికి ఎలాంటి కుదింపు సిబ్బందిలో కావాలి అన్న ప్రశ్నాకోణం ప్రధానం. ఈ విధంగా ప్రభుత్వం చేపట్టే కార్యకలాపంలో మార్పులు కూర్చటం కూడ ప్రభుత్వపు కుదింపులో అతి ముఖ్యమయిన సోపానం. నిజానికి ఇది తొలి సోపానం; ఆపైని, అంగీకరించబడిన ప్రతిపనికి ఎంత సిబ్బంది, ఏ రకవమైనది కావలెను అన్న ప్రశ్న ముఖ్యమయిన సోపానం. ఈ సోపానం చేరటంలో ఉన్న ఎన్నో చిక్కులలో ఒకటి పేర్కొంటాను, అది తార్కికంగా ప్రముఖమయినది కాబట్టి. ఎన్నో సిబ్బంది కుదింపులలో, "కోత" సాంకేతిక నిపుణులను ఎక్కువగా కబళిస్తుంది, బల్లవెనుక కూర్చుని సంతకాలు పట్టే పెద్దలను అంతగా స్పృశించదు. ఫలితం ఏమంటే, "మంది" తగ్గుతారు గాని, ప్రధానధ్యేయమైన నిపుణ కార్యనిర్వహణకు అవకాశం తగ్గుతుంది. పనులు అసామర్థ్యవంతంగా నిర్వహించబడుతాయి, లేదా తిరిగి నిపుణులను ఏదోవిధంగా – ఏ కమిటీ మెంబర్లుగానో – రప్పించవలసి ఉంటుంది, అదనపు ఖర్చుతో.

ఈ ఉపభాగం ముగించేముందు ఉద్యోగుల సిబ్బంది అధికంగా ఉండటంవల్ల కలిగే ఒక అపాయం పేర్కొంటాను. ప్రభుత్వ బడ్జెటులో సిబ్బంది వ్యయాలు మొత్తం వ్యయంలో అధికనిష్పత్తిలో ఉంటాయి; మిగత అవసరాలకు లభ్యమయ్యే సొమ్ము చాల తక్కువ నిష్పత్తిలో ఉంటుంది. ఉదాహరణకు విద్యాశాఖ తీసికొందాం. సిబ్బంది ఖర్చుల పెరుగుదలతో స్కూళ్ళు నడపటానికి, గ్రంధాలయాలకు, సైన్సు ప్రయోగశాలలకు, పిల్లల ఆరోగ్య సంరక్షణకు, మధ్యాహ్న భోజన సదుపాయాలకు, చివరకు మంచినీటికి కూడ కఱవు వస్తుంది. ఇండియాలో ఏ పట్టణంలో చూసినా ప్రతి పిల్ల, పిల్లవాడు తమ బండెడు పుస్తకాలతో పాటు మంచినీళ్ళ సీసా కూడా స్కూలుకు తీసుకువెళ్ళటం మనమందఱం గమనిస్తూనే ఉన్నాం. ఇక్కడ మనం గ్రహించవలసిన అంశం ఏమంటే ఏ ధ్యేయాల కోసం ఆ ప్రభుత్వశాఖ ఏర్పడిందో, ఆ ధ్యేయం సాధించటం వెనుకపడుతుంది; ఆ శాఖలో ఉద్యోగులు మాత్రం హడావుడి చేస్తూ ఉంటారు. ఇదేరకంగా మన ప్రభుత్వ ఆసుపత్రులు. రెండు మూడు నెలల క్రింద వార్తాపత్రికలలో పడ్డ తిరుపతి ఆసుపత్రి దుర్దశను గమనిస్తే, ఈ సత్యం ఎంత దురదృష్టవంతంగా స్పష్టమైనదో తెలుస్తుంకకది. ఈ సంగతి ఆశ్చర్యంతో హైదరాబాదు మిత్రుల ముందు ఎత్తితే, వారు రవ్వంతయినా ఆశ్చర్యం ప్రకటించక "ఒక్క తిరుపతి యేం కర్మ....." అన్నారు చల్లగా.

ఇక మన చర్చలోని రెండవ ఉపశీర్షికకు పోదాం. అది ప్రభుత్వ కార్యకలాపంలోని కుదింపును గుఱించి. ఆంగ్లంలో ఒక చమత్కారోక్తి ఉన్నది: "it is not the business of the government to be in business" అని. దీనిని అంత సొగసైన చలోక్తిగా తెలుగులోకి అనువాదించటం (నాకు) కష్టంగాని, ఇందులోని భావం ఏమంటే ప్రభుత్వాలు చేపట్టిన ఎన్నో కార్యక్రమాలు తాము చేయనక్కరలేనివి, అని. అలాంటివి సరిగా గుర్తించి, అవి ప్రభుత్వరంగం నుండి ప్రైవేటురంగంలోకి మార్చితే, ఎన్నో విధాల మంచిది అని ఈనాడు అన్ని దేశాలలోను కొద్దిగానో గొప్పగానో అంగీకరించబడుతున్నది. వరల్డు బ్యాంకు, ఐ.యం.యఫ్ ఇదే పాట పాడుతున్నారు.

మౌలికంగా ఈ విధమైన కుదింపు శ్రేయస్కరం. దీని తాత్పర్యం ఏమంటే, ప్రభుత్వం బదులు మార్కెట్ (విపణి) ఆర్థిక కార్యకలాపాన్ని నిర్వహించాలి, అని. సాంఘికరంగంలో కూడ ఈ సూత్రం కొంతవఱకైనా అవలంబించవచ్చును; అని ఎందఱో నిపుణులు, అంతర్జాతీయ సంస్థలు సూచిస్తున్నారు. కాని ఆ సూచన ఘాటైన ప్రజాప్రతిస్పందనం కలిగిస్తుంది కనుక, అది ప్రస్తుతం అవతల ఉంచుదాం. ఇండియా, పాకిస్తాన్, నైజీరియా, కినియా, బ్రెజిలు, ట్రినిడాడు, ఫ్రాన్సు, జర్మనీ – దాదాపు అన్ని దేశాలు క్రిందటి ఇరవై ముప్పది యేళ్ళలో ప్రభుత్వరంగం విస్తృతి చేశారు. ఇండియావంటి దేశంలో ఇది ఎక్కువగా జరిగింది. వెనుకటి కమ్యూనిస్టు దేశాల సంగతి చెప్పనే అక్కరలేదు. అన్ని ఆర్థిక–ఉత్పాదనలు ప్రభుత్వరంగంలోనే జరిగేవి– పోలండు వంటి చోట్ల మాత్రం వ్యవసాయం కొంతవఱకు ప్రైవేటురంగంలో ఉండేది. వాటి రాజకీయం రంగు మారే సరికి ఈ వ్యవస్థ అనుచితంగా–సంపూర్ణంగా – ఆ దేశప్రజలకు దృఢమయింది. తమ ఆర్థిక కార్యకలాపాలను ప్రైవేటురంగంలోకి మార్చవలెనని ఆ దేశాలు అమోఘంగా తాపత్రయపడుతున్నాయి. ఈ విధంగా వారి ప్రభుత్వం కుదించబడటం వారి రాజకీయ పరిణామానికే ప్రాణతుల్యం. ఆ వరుసన ప్రభుత్వానికి వెనుకటి రోజులలో ఉన్న అధికార– అనర్థం తొలగించబడుతుంది. తిరిగి కమ్యూనిజం నాటుకొనకుండా చేయగల ప్రయత్నాలలో ఈ ఆర్థిక పరిణామం ఒక ప్రధానమైన ఆయుధం.

మిగత అభివృద్ధిచెందే దేశాలలో కూడా ఆర్థిక సంస్కరణల పేర ఎన్నో మార్పులు వస్తున్నాయి. ఇదివఱలో – క్రిందటి దశాబ్దాలలో – ప్రభుత్వం మాత్రమే పెట్టుబడి పెట్టవలెను, ప్రైవేటురంగం దిగకూడదు అన్న ఎన్నో పరిశ్రమలు క్రమంగా ప్రైవేటురంగానికి అనుమతించబడుతున్నాయి. ఇండియాలో విద్యుచ్ఛక్తి, రవాణా, టెలికమ్యూనికేషన్లు, గనులు మొదలయినవెన్నో క్రమంగా పెరుగుతున్న "స్వతంత్ర" రంగాలు. ఈ త్రోవన ప్రభుత్వం కుదించబడుతున్నది. ఇంతకన్న ఎక్కువ నేరుగా ప్రభుత్వపరిశ్రమలను ప్రైవేటీకరణం చేయటంలో కుదింపు లబ్ధమవుతుంది. ఈ కుదింపు పరిధి పెరిగిన కొలది ప్రభుత్వం "తగ్గుతుంది", అనగా నేరుగా ప్రభుత్వం ఆర్థికరంగంలో కలిగించుకునే జోక్యం తగ్గుతుంది. దీనివలన ప్రయోజనాలున్నాయి, ఇబ్బందులు ఉన్నాయి. సమస్యలులేకుండా ఈ కుదింపు ఒలిచిన అరటిపండులాగా మన అరచేతిలో ఊడిపడదు. ఈ సమస్యమీద నేను పది సంవత్సరాలుగా పరిశోధక దృష్ట్యా, సాంకేతికస్థాయిలో ప్రచురించిన గ్రంథాలను – ఇష్టము, వ్యవధి ఉన్నవారు – చూడవచ్చును. ఈ కుదింపువలన కలిగే రెండు దారుణ సమస్యలను వచ్చే వ్యాసంలో వివరిస్తాను.

ప్రభుత్వ కార్యకలాపంలో కుదింపు సాధించడం మఱొక ముఖ్యమయిన పథం. కంట్రోల్సును – నియంత్రణలను – బాగా తగ్గించటం, నిజానికి తొలగించటం, ఇండియాలో ఎన్నో పారిశ్రామికవిషయాలలో ఇదివఱకు పభుత్వ సమ్మతి తప్పక కావలసినవి ఈనాడు ప్రభుత్వం ప్రసక్తిలేకుండానే ఎవరైనా నిర్వహించవచ్చును. అనగా 'కంట్రోల్‌రాజ్' అని చెడు పేరుపొందిన ఆర్థిక పరిపాలన విధానం క్రమంగా 'విపణి (market)' క్రిందకు వస్తోంది. కొన్ని అవసరమైన సాంఘిక నియంత్రణలను ప్రభుత్వశాఖలలోకాక స్వతంత్రవ్యవస్థలలోకి మార్చబడుతున్నాయి. ఇది స్వచ్ఛంగా అమలు అయితే ప్రభుత్వం కుదింపు వాస్తవంగా ఉంటుంది. లేకపోతే, వెనుకటి మద్యం క్రొత్తసీసాలో పోసినట్లే.

ప్రభుత్వకార్యకలాపం ఏయే విధాలుగా కుదించవచ్చునో సూక్ష్మంగా ఈ వ్యాసంలో పేర్కొనబడింది. ముగింపులో రెండు గమనికలు. ఒకటి: ప్రభుత్వపు కార్యపరిధిని తగ్గించవచ్చుగాని, దానితో సమానాంతరంగా ప్రభుత్వపు సిబ్బంది తగ్గుతుందా? తక్కువపని అయినా ఎప్పటిసంఖ్యయే – సుమారు – ఉంటుందా? వ్యయవిషయకంగా ఇది ప్రయోజనకరంకాదు. రెండు: ప్రభుత్వకార్యవైశాల్యం – అనేకవిధాల – తగ్గించినప్పుడు ప్రభుత్వం చేతులు దులుపుకొని ప్రైవేటురంగాన్ని సంపూర్ణంగా నమ్ముకొని విపణి యొక్క స్వచ్ఛందపరిణామాలకు నిర్లక్ష్యంగా ఉండగలదా?, ఉండటం సమంజసమా? కాదు అని నా క్లుప్తసమాధానం. అనగా కుదింపు అయిన పరిస్థితులలో ప్రభుత్వం ఎటువంటి దృక్పథం, పరిపాలన పద్ధతి అనుసరించాలి? ఈ విషయం వచ్చే వ్యాసంలో చర్చిస్తాను; ఎటువంటి ప్రభుత్వము అన్న శీర్షిక క్రింద.

# రాయడం

జి.వి.ఆర్.కె. శర్మ, బోస్టన్, మసాచుసెట్స్

జులై నెల 'తెలుగు జ్యోతి' లో శ్రీ వేమూరి వేంకట రామనాధం గారు వారి ' నెచ్చెలి 'లో 'రాయడం ' అన్నమాటని సమీక్షించారు. ఆ సమీక్షకు ఇది ప్రత్యుత్తరం.

వేమూరివారు 'రాయడం' అన్నమాటకి బహుళ ప్రాచుర్యం ఉందని ఒప్పుకుంటూనే, కొన్ని పుస్తకాలు తిరగవేసి, గిడుగువారి దగ్గరనుంచి, తనవరకు వ్రాయటం అని ఇంకా కొందరు "వ్రాస్తున్నారని" సంతుష్టి చెందారు. తరువాత తన విమర్శ 'రాయడానికే' పరిమితం కాదని 'ప్రాత' మొదలైన శబ్దాలు మారుతున్న సందర్భం గురించి కూడా అనీ అన్నారు. తాను భాషాశాస్త్రవేత్తను కాదంటూనే శిష్టవ్యావహారికమంటే ఏమిటో తెలియ చేసి, శబ్దస్వరూప పరిణామం క్రియాపదాలకి, విభక్తులకి పరిమితం అన్నారు. చివరికి తెలుగుశబ్దశాశ్వతత్వాన్ని ఎలా నిలబెట్టాలో రచయితలని, మీడియా వారిని హెచ్చరించి కొన్ని సలహాలు ఇచ్చారు.

వేమూరి వారు 'వ్రాస్తున్నవారి' జాబితా ఒకటిఇచ్చారు. కాని అంతకన్నా ఎక్కువగా 'రాస్తున్నవారి ' జాబితా ఇవ్వలేదు. గురజాడ 1910 లోనే "ఏట్టి సాహిత్య శాఖకు చెందిన ఏమంచి పుస్తకాన్నయినా రాయాలంటే " అని ' ఆధునిక ఆంధ్ర వచన రచన 'లో రాసారు. వ్యావహారిక భాషలో తెలుగు రాస్తే ఎంత మధురంగా ఉంటుందో చూపించిన శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి, తెలుగు వచన రచనకి నూత్నజవమిచ్చిన చలం, అనితర సాధ్యమైన సౌలభ్యంతో అనేక రచనలు చేసిన కొడవటిగంటి కుటుంబరావూ యాభై ఏళ్ల క్రితమే "రాయటం" అన్నవాడుకను వ్యాప్తి లోనికి తెచ్చారు. దరిమిలా ప్రఖ్యాత కథకులు (పాలగుమ్మి పద్మరాజు, చాసో,రావిశాస్త్రి), విమర్శకులు (రాచమల్లురామచంద్రా రెడ్డి, బూదరాజు రాధాకృష్ణ, నూతలపాటి గంగాధరం), భాషాశాస్త్ర పరిశోధకులు (భద్రిరాజు కృష్ణమూర్తి, పోరంకి దక్షిణామూర్తి, చేకూరి రామారావు) వీరంతా రాసేరే కాని వ్రాయలేదు. ఇవిప్రముఖుల ఉదాహరణలు. నిఘంటువే తిరగేస్తే శబ్దరత్నాకరంలో ' వ్రాయసకాడు ': వాడుక యందు ' రాయసకాడు ' అందురు అని ఉంది. ఇది 1958 నాటిది.

ఇక 'ప్రాత', 'క్రొత్త' ఇత్యాది శబ్దాలు 'పాత', 'కొత్త' గా మారిపోతున్నాయే అన్న వేమూరి వారి చింత గురించి. సుమారు వందసంవత్సరాల క్రితమే "ఆద్యక్షర రేఫతో కూడుకుని ఉన్న గ్రాంధికభాషలోని మాటలు చెవికి ఇంపుగా ఉండని మాట అటుంచి, రేఫ ఆద్యక్షర పదాల్లోంచి ఇదివరకే వ్యవహారచ్యుతి పొందిందని గమనించి తదనుగుణంగా (గురజాడ) అప్పారావు రేఫ లేకుండా ప్రయోగించి ఉన్నాడు". (కె.వి.రమణారెడ్డి: మహోదయం). ప్రఖ్యాత పండితవిమర్శకులు తాపీ ధర్మారావు ' పాతపాళీ ', 'కొత్తపాళీ' యాభై ఏళ్లక్రితమే రాసారు. ఆఖరుకి విశ్వనాధ కూడా వ్యావహారికంలో రాసిన ' 'కోకిలమ్మపెళ్లి' లో 'తాత తాతలనాటి కతలూ తవ్వి పోస్తావోయ్" అనీ "పొద్దుకూకే వేళ ఒడ్డున ముద్దుముద్దుగ తిరుగుతుంటూ" అని రాసారే కాని "త్రవ్వి" అని గానీ "ప్రొద్దు" అని గానీ రాయలేదు. నిఘంటువే పరిశీలిస్తే 'క్రుళ్లు' 'కుళ్లు'యొక్క రూపాంతరమనీ, 'ప్రుచ్చు' 'పుచ్చు ' యొక్క మొదటి రూపమనీ స్పష్టంగానే ఉంది. ఇక ఏ నిఘంటువూ అక్కరలేని ఉదాహరణ: అందరం వాడే 'కోతి' మొదటి రూపం 'క్రోతి'. శబ్దరూపాలు ఎలా మారేదీ ఎలా వాడుకలోనికి వచ్చేదీ, ఎలా ఆమోదముద్ర పొందేదీ ఇంతకన్నా వివరణ అనవసరమనుకుంటాను.

కాబట్టి గ్రాంధికం లోంచి వ్యావహారికంలోకి వచ్చేటప్పుడు క్రియావాచకాలూ, విభక్తిప్రత్యయాలే కాక, తదితర శబ్దస్వరూపం కూడా మారుతుంది. పైవే కాక ఇంకా ఎన్నైనా ఉదాహరణలు ఇవ్వవచ్చు (ముక్కు, పోగు, వేటు ఇత్యాదులు). ఇవన్నీ నలభై ఏళ్ల నాటి నిఘంటువు లోనివి. కాబట్టి పాతపదాలు పోతున్నాయే అని వాపోవ నక్కరలేదు: అందరిని హెచ్చరించ నక్కరలేదు. కాలగమనంలో భాషలో వచ్చే మార్పుల్ని క్రోడీకరించేందుకు నిఘంటుకారులూ, వ్యాకరణవేత్తలూ ఎప్పుడూ ఉంటారు. శబ్దాల నిసర్గస్వరూపం నిలబెట్టవలసిన బాధ్యత మనపైన ఉంది అన్నారు. క్రోంతి, క్రోఁతి, క్రోతి,

కోతి:వచ్చివాండు,వచ్చివాఁడు,వచ్చివాడు,వచ్చాడు– వీటిలో ఏవి నిసర్గస్వరూపాలు? దేశకాల పరిస్థితుల ప్రభావానికి లోనై మారుతూ వస్తూన్న భాషలోని శబ్ద రూపాల్లో సార్వకాలిక ప్రామాణికత్వం, ఏదో ఒకదానికే ఉంటుందని అనుకోవడం భ్రమ అని భాషాశాస్త్రజ్ఞులు ఏనాడో నిర్ణయించారు.

ఇక 'బోల్డోట్లొత్తాయి', 'చెంప్పగులుద్ది' అన్నశబ్దాలు. ఇవి సర్వజన సమ్మతమా? అని వేమూరి వారు అడిగారు. భాషాపరిధిని నిర్ణయించడం సులభం కాదు. సాంఘిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితుల ప్రభావం శబ్దస్వరూపం మీద, వాడుక మీద ఉంటుంది కాబట్టి. కాని వేమూరివారు అన్నట్టు రచనక్కై, అవగాహనక్కై కొన్ని నిబంధనలు అవసరం. వ్యావహారిక భాషకి ఎనభై ఏళ్ల క్రితమే ఇచ్చిన నిర్వచనం (The speech of the educated classes of the society in the Telugu country as a whole and not the speech confined to any particular area or to any particular clan or tribe) బట్టి నిర్ణయిస్తే 'బోల్డోట్లొత్తాయి', ' చెంప్పగులుద్ది ' వీటిలో క్రియా వాచకాలు గ్రామ్యవాసన గల మాండలికాలు అనిపించుకుంటాయి కాని శిష్టవ్యావహారికాలు అనిపించుకోవు– ప్రస్తుతానికి. ఇందలి బాగోగులు భాషాశాస్త్ర వేత్తలు నిర్ణయించాలి.

ఇక 'బోల్డోట్లు' అన్నశబ్దం వాడుతూ ఉంటే 'వోట్లు' అన్న మాట మరచిపోతామని వేమూరివారు అభిప్రాయపడ్డారు. ఇంగ్లీషులో (Vote ) అని ఉన్నా తెలుగులో 'ఓటు ', 'వోటు ' రెండూ వాడుకలో ఉన్నాయి– 'ఓరుగంటి', 'వోరుగంటి' లాగా. కాబట్టి వోటు మర్చిపోతామన్న చింత అక్కరలేదు. 'చెంప్పగులుద్ది' అన్న దాంట్లో చెంప + పగులుద్ది అన్నది వీపు+పెట్లుతుంది (వీప్పెట్లుతుంది) లాంటిది ఎందుకు కాకూడదు?ఇలాంటివే 'రామప్పంతులు','జంఝుప్పోన', (కన్యాశుల్కం) 'కాగితప్పువ్వు', 'చెప్పుచ్చుకు', 'బాబ్బాబు', 'కరక్కాయ' మొదలైనవి. ఇవన్నీ శిష్టపదాలు కావంటే 'చొప్పడిన' (చొప్పు+పడిన)' అన్న పదం సుమతీశతక పద్యంలో ఉన్నది కదా! (చొప్పడిన యూర నుండుము). శబ్దరూపాల్ని, రూప భేదాల్ని ఏకొద్దిమందిగాని, ఏనాటివో వ్యాకరణాలు గాని శాసించలేవు. వాడుకలో మారుతూ వచ్చి సర్వజనామోదం పొందినపుడు పరిష్కృతవ్యాకరణాలు వాటికి అధికార ముద్రనిస్తాయి. (అందందుకు యథా ప్రయోగంబుగ గ్రాహ్యంబులు అంటూ!)

వేమూరి వారు సంస్కృత శబ్దాల గురించిన పట్టింపు తెలుగు మాటలకు ఎందుకు వర్తింపచేయరాదు? అని ప్రశ్నించారు. సంస్కృత శబ్దాలు వెయ్యేండ్లనాటి మార్పులేని రూపాలు. (అంతవరకూ వచ్చినమార్పులు ప్రాకృతంలోను, పాలీలోను ప్రాంతీయభాషల్లో తద్భవ రూపాలుగాను). ఎటొచ్చీ సంస్కృతం వ్యావహారికభాషగా నిలవలేనందువలన గ్రాంథికసంస్కృతమే మిగిలి పోయింది. అందుకని ఆమాటలు నిర్దుష్టంగా ఉండాలన్న తాపత్రయం. కాబట్టి రేడియోలోను టివిలోను వారు విన్న 'బారతప్రదాని', 'ముక్యవిదానం' అన్న మాటలవాడుక ఉచ్చారణ లోపం అనిపించు కుంటుంది, బ్రాడ్కాస్టింగ్ పర్యవేక్షణ లోపమనిపించుకుంటుంది. కాని శిష్టవ్యావహారిక మనిపించుకోదు. ఇది కూడా ప్రస్తుతానికే. ముమ్ముందు 'బాస'(భాష), దార(ధార), సకి(సఖి) లాగా 'బారత', 'ప్రదాని' తద్భవాలవుతాయేమో తెలియదుగదా! ఏమైనా పైమాటలకి 'రాయడం' అన్న శబ్దప్రయోగానికి సామ్యం లేదు.

చివరకి నా మనవి మాటలు: *ఒకటి:* సంభాషణలు నాటకీయం చేసే టప్పుడేకాక అన్నిచోట్ల రాయడం అని రాయటంలో తప్పులేదు. *రెండు:* వ్రాయటం అని వ్రాసేవారిని ఈసడించడమెందుకూ? వేమూరివారికి కొత్త అంటే కోపమేమో కాని మాకు ప్రాతంటే రోత లేదు. అలాగని అందరూ ఏనాడో వదలి పెట్టిన అర్ధానుస్వారాలు (ఉదా:ప్రాఁత), శకటరేఫలు (ఉదా: మెఱుపులు) మాత్రం వ్రాయమనకండి. *మూడు:* వ్యావహారిక మనగానే భాష వెర్రితలలు వేసి అడ్డమైన మాటలూ, ప్రయోగాలూ వాడటం కూడా ఉచితం కాదు. వేమూరివారు సూచించినట్లు ఉచితానుచితాలు నిర్ణయించే బాధ్యత రచయితలపైన, పాత్రికేయులపైన, ఇతర మీడియావారి పైన ఉంది. *నాలుగు:* **140** సంవత్సరాల క్రితం బ్రౌణ్యం (**Telugu Grammar by C.P.Brown**) ఎన్నో వ్యావహారిక ప్రయోగాలు చూపించింది. కాని వాటన్నిటిని చిన్నయసూరి బాలవ్యాకరణ ప్రమాణంతో గ్రాంథికవాదులు వెనక్కి వెట్టారు. చివరికి ఎలాగైతేనేం ఒక ఆధునిక వ్యాకరణం వచ్చింది (A Grammar of Modern Telugu by Bh. Krishna Murthy and JPL Gwynn, Oxford University Press, 1985) అనుకుంటూ ఉంటే ఇప్పుడీ వేమూరి వారి వ్యాసం– వారి దృష్ట్యా ఇది Synecdoche ఏమోకాని, నాకుమాత్రం anachronism అని అనిపిస్తోంది.

24


Panasonic Littmann™ SHARP CROSS®

Nintendo® SONY Moulinex aiwa SEIKO

PARKER CITIZEN CASIO Canon PRESTO®

AMPLE FREE PARKING

# BUY RITE ELECTRONICS

WE SHIP DAILY NATIONWIDE FOR MAIL ORDERS

*Your Favorite 110V/220V Electronics Store Serving the Community Since 1989*

**WE WILL MATCH OR BEAT ANY ADVERTISED PRICES ON 220V APPLIANCES**

**Call India 59¢/minute 24 Hrs. 7 Days A Week NO SWITCHING REQUIRED**

Panasonic NTSC 4 Head VCR
36 Exp. Film (Kodak)
Sony HF 90 (Box of 10)
T-120 VDS Video Cassettes
Audio Head Cleaner
Video Head Cleaner
Japanese Watch (QTZ)
Hand Held Games
Citizen Mens & Ladies Qtz Watch
Battery Charger 110V/220V
Wet N Dry Grinder 110V/220V
Rechargeable Flashlight 220V
Solar Calculator
Panasonic Speaker Phone
Cordless Phone (Special)
Panasonic VCP PAL
Multi System TV: 21" wiremote
VCR Multisystem Panasonic
35 mm Autofocus Camera
Casio Digital Diary
PAL Camcorders
Indian CDs: Hindi, Punjabi, South Indian, Carnatic
Blood Pressure Monitor Digital
Blood Pressure Monitor Manual
Littman Stethescope
Thermometers Digital (Japanese)
Curling Iron 110V/220V
Binoculars

Citizen Walkman Auto Reverse
Pre-Rec Audio Casss. Large Selec.
Sony AM/FM Cassettes Walkman
Hair Dryer Folding 110V/220V
Clock Radio 110/220V
Charlie/Intimate Spray
Paring Knives
Egg Beater
Potato Peeler
Assorted Perfumes
AM/FM/SW Cassette Recorder 110V/220V
Food Chopper
Hamilton Beach Food Processor 220V
Hamilton Beach 5 Speed Mixer 220V
Hand Blender 220V
Black & Decker Steam Iron 220V
Coffee Grinder
2 Slice Toaster 220V
4 Slice Toater 220V
Toaster/Oven 220V
Osterizer 10 Speed Blade
Popcorn Maker 220V
Ice Cream Maker 220V
5 Cups Rice Cooker 110V/220V (name brand)
Blender/Food Processor Comb.
Sandwich Maker 220V
Duralex Unbreakable Glass
Cross & Parker Pens
Soft Luggage

Tortilla Maker
Roti maker 220V
Expandable Bag (Carry On)
Delsey Hard Case Luggage
Camcorder Carrying Case
Car Radio Cassette Player
Microwave Ovens (220V)
Playing Cards
Asstd. Wall Clock
Casio Data Cal. 50 Telememo
Casio Organs
AM Radio
Name Brand Jeans
Rayban Sunglasses (large variety)
Heating Pads 220V
Coffee Maker 220V
Vacuum Cleaner 220V
CD Player 220V
Atra/Trac II Blades
Gas Lighter
Nintendo 220V PAL
19" Toshiba TV NTSC
27" SONY TV NTSC
220V Emergency Lantern
Azan Alarm Clock
Breadmaker 220V
Brand name Fax 110/220V
Nivea Big Jumbo Size
Electric Kettle

We Sell Low Priced Domestic International Pre-Paid Calling Cards

*We thank you for your continued patronage*

WE ALSO CARRY LARGE SELECTION OF MUSIC, AUDIO CASSETTES & CDs IN HINDI, CARNATIC, TAMIL, TELEGU, CLASSICAL GHAZALS, DEVOTIONAL & MORE

Carrom Boards Now In Stock

**Authorized Agents For**

•Sumeet Asia Kitchen Machine •Sumeet Domestic Plus
•VIGO Money Transfer Home Delivery to Any Town in India

**BEST EXCHANGE RATES • SAFE • LEGAL • FAST**

**WE DO WORLDWIDE SUPER DIGITAL CONVERSION VHSC-8MM-VHS**

**Parkway Plaza, 1530B Oak Tree Road., Iselin, NJ 08830**
**Tel: (908) 548 9462 • Fax (908) 906 9387**

Oster® American Tourister Samsonite® TDK. GLUCOMETER ENCORE DIABETES CARE SYSTEM LIFESCAN


1196/1097

# 1. The Sounds of Telugu

V. Vemuri

The following outline description of Telugu sounds will assist the student to articulate and distinguish them. Regular practice and attention to the pronunciation of native speakers is essential.

## I. Vowels

a, అ

A low-mid or mid-central unrounded vowel, similar to the first de-stressed vowel in the English verb *subject,* or to the vowel in English *but.*

a̲, ఆ

A low central unrounded vowel, similar to the first vowel in English *father.*

i, ఇ

A quite high front unrounded vowel, rather like the vowel in English *sit..*

i̲, ఈ

A high front unrounded vowel, rather like the vowel in English *seat.*

u, ఉ

A quite high back rounded vowel, rather like the vowel in English *put.*

u̲, ఊ

A high back rounded vowel, rather like the two vowels in English *food.*

ρ, ఋ

Retroflex flap. The tongue is retroflexed, but the tip instead of making firm contact with the roof of the mouth, is flapped quickly forward. touching the roof of the mouth very lightly and finishes behind the upper teeth. The intrasyllabic form of this vowel is more useful to create sounds like *ri* in Krishna, but the pure vowel sound and symbol are gradually going into disuse and being replaced by the approximate sound *ru* which is obtained by combining the consonant ర and the vowel ఉ.

e, ఎ

A high-mid front unrounded vowel, similar to the first vowel in German *geben* .

e̲, ఏ

A high-mid front unrounded vowel, rather like the first vowel in English *angel.*

ai, ఐ

The sound represented by the digraph *ai* is frequently a low to low-mid front unrounded vowel, rather like the sound of the last two vowels in *buy*, and *die.* The student can replace this diphthogonal sound by the monopthogonal type of pronunciation where *ai* is replaced by *a + i* (అ + ఇ ). This choice, although not accepted by purists, is often found in modern writings.

o, ఒ

A high-mid back rounded vowel, rather like the vowel in German *Sohn.*

o̲, ఓ

A high-mid back rounded vowel, rather like the vowel in German *Sohn.*

au, ఔ

The sound represented by the digraph *au* is frequently a low to low-mid to mid back rounded vowel, rather like the sound of 'ow' in *cow,* and *clown,.* The student can replace this diphthogonal sound by the monopthogonal type of pronunciation where *au* is replaced by *a + i* (అ + ఉ). This choice, although not accepted by purists, is often found in modern writings.

## II Consonants

### (a) The unvoiced unaspirated plosives ka, ca, τa, ta, pa; (ca is an affricate); కచటతప లు

ka, క

Velar plosive, similar to unaspirated plosive in English *skin..*

ca, చ

Pre-palatal affricate. The closest English equivalent is *ch* in *church* but with a minimum of aspiration.

τa, ట

Retroflex plosive. The closest English equivalent is the unaspirated *t* in *steam, stop*, etc. The tongue tip is retroflexed so that its underside touches the roof of the mouth, usually further back than in the case of English *t* (in which case the

tongue tip touches the alveolus or the ridge behind the teeth).

ta, త

Dental plosive. Here the tongue tip touches the teeth, not the ridge behind the teeth. It is important that the student should master the pronunciation of *t* and other dental sounds in Telugu and distinguishes them from the corresponding retroflexes.

pa, ప

Bilabial plosive, similar to the unaspirated p in English *spin.*

**(b) The unvoiced aspirated plosives kha, τha, tha, pha; affricate cha; ఖ,ఠ,థ,ఫ,ఛ లు**

These aspirated consonants correspond to the five unaspirated consonants in item (a) above. Their pronunciation will give no difficulty to most English speakers. However a special precaution should be observed by making a careful distinction between *τh* ఠ and *th* థ. Also, it is useful to observe that, under the influence of English, the pronunciation of the bilabial plosive *ph* ఫ is going through a transformation. In modern usage, the bilabial plosive *ph* (which is normally pronounced with the lips tightly closed at the beginning of the articulation) is frequently replaced by the bilabial fricative (in which the lips are very slightly parted and the upper teeth touching the lower lip at the beginning of articulation of the sound, almost producing an 'f' sound.)

**(c) The voiced unaspirated plosives ga, ja, δa, da, ba; ja is an affricate ; గజడదబ లు**

ga, గ

Velar plosive, as in English *go..*

ja, జ

Pre-palatal affricate; similar to English *j.*

δa, da; డ, ద

Retroflex and dental plosives. Comments similar to those used for τ, ట and t, త above.

ba, బ

Bilabial plosive, as in English *b.*

**(d) The voiced aspirated plosives gha, δha, dha, bha; affricate jha; ఘ,ఝ,ఢ,ధ,భ లు**

These are difficult for non-Indians as well as some native Telugu-speaking people. The difficulty stems from keeping both plosive and aspiration voiced.

**(e) The nasals ηa, ña, <u>n</u>a, na, ma; ఙ, ఞ, ణ, న, మ లు**

ηa, ఙ

Velar nasal. Similar to the final consonant sound in English *sing*. This consonant is more widely used in Sanskrit than in Telugu. To this author's knowledge there is one Telugu word (which is borrowed from Sanskrit) where this consonant is used. The beginner is best advised to ignore the existence of this letter.

ña, ఞ

Pre-palatal nasal. To this author's knowledge, this consonant occurs in Telugu only in conjunction with the consonant j. Many people have difficulty pronouncing this conjunct జ + ఞ. The resulting pronunciation is not *gya*, as many Hindi-speaking people utter and not *gna* as many not so well-educated Telugu people pronounce. This is best learned with the help of an instructor. Proper pronunciation of this conjunct is a hallmark of erudition.

<u>n</u>a, ణ

Retroflex nasal. Many people may experience difficulty pronouncing this, particularly distinguishing the sound from the dental nasal n, న.

na, న

Dental nasal; as in English *nose.*

ma, మ

Bilabial nasal; as in English *m.*

**(f) The semi-vowels ya, య, and va, వ**

ya, య

Palatal semi-vowel; similar to the *y* in English *yard.*

va, వ

Labio-dental semi-vowel. While articulating this, the upper teeth just touch the lower lip and the lips are not rounded.

**(g) Voiced alveolars ra, ర, <u>r</u>a, ఱ and la, ల**

ra, ర

Voiced alveolar or post-dental with a weak roll. Similar to the Scottish rolled *r*. The tongue tip merely touches the alveolar ridge once toward the end of the articulation.

ra, ఱ

Voiced alveolar or post-dental with a roll. Similar to the Spanish rolled *r*. The tongue tip merely touches the alveolar ridge once toward the end of the articulation. This letter is also facing extinction and is being replaced more and more by *r*, ర.

la, ల

Voiced alveolar or post-dental lateral, similar to the *l* in *lick*.

la, ళ

Retroflex voiced alveolar. There is no equivalent sound in English.

**(h) The sibilants sa', శ; sa ష; sa స**

These three sounds are very similar yet distinct. The distinction is best understood by listening to a native speaker.

s'a, శ

Voiced pre-palatal fricative; similar to English *sa in Saxons.*

sa, ష

Voiceless retroflex fricative; similar to English *sh* in *shower.*

sa, స

Voiceless alveolar or post-dental fricative. Similar to English s in *surround.*

**(h) Other sounds**

ha, హ

Voiced glottal fricative. The closest English sound is *h* in *hall.*

## III. Glossary:

Writing about pronunciation is at best approximate. As we understand the mechanism of sound production, our opinion about how exactly to classify the sound of a letter may change. I have noticed different classifications of letters by different experts. It is possible my classification is not quite perfect. The following glossary may help those wanting to make more sense out of my classification.

Alveolar = దంతమూలీయ

- flap, దంతమూలీయ తాడితం

- lateral, దంతమూలీయ పార్శ్వకం

blade -, తాలవ్య

tip -, దంత్య

Aspirated letters = ఒత్తు అక్షరములు

Fricative = కషణాక్షరం; రాపిడి వల్ల పుట్టే ధ్వని

High-mid back roundeds = కంఠోష్ఠ్యములు

High-mid front unroundeds = కంఠతాలవ్యములు

Labials = ఓష్ఠ్యములు

Labio-dentals = దంతోష్ఠ్యములు

Palatals = తాలవ్యములు

Plosives = స్పర్శవర్ణములు

Retroflexes = ప్రతివేష్టితములు; మూర్ధన్యములు;

నాలుకని మడత పెట్టి పలికేవి

Velar = హనుమూలీయ

Voiceless consonants = పరుషములు

Voiced consonants = సరళములు

Vowels, Front = తాలవ్యాచ్చులు

ఇ ఈ ఎ ఏ

Vowels, back = తాలవ్యేతర అచ్చులు

అ ఆ ఉ ఊ ఒ ఓ

## IV. Review Exercise

(1) *ta* ( త) is not a common sound in English.

More common is*tha* ( థ ), as the *th* in *thud* and *thunder.*

The sound da is to δa as ta is to τa. In the next chapter you will get a chance to practice the distinction between *da* ( ద) and *δa* (డ), and *ta* ( త) and *τa* (ట).

(2) *na* ( ణ) would be a difficult letter to pronounce as there is no equivalent sound in English. One way to practice this is to first say the dental nasal *na* ( న ) as the first consonant in *nose* and then utter the *na* sound again by retroflexing the tongue. The result would be fairly close to *na* ( ణ).

(4) *na* ( ణ) is *to na* as la (ళ) is to *la* (ల).

# ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు కవులు (9)

# బసవరాజు అప్పారావు–ఆత్మాశ్రయ కవిత్వ తత్వం

–డా. కల్లూరి శ్యామల, New Delhi

ఆంధ్రదేశంలో కృష్ణాజిల్లాకి చెందిన నూజివీడు గ్రామానికి చెందిన శ్రీ బసవరాజు అప్పారావుగారు 1894లో పటమటలంకలో మాతామహుల ఇంట్లో జన్మించారు. వీరి తండ్రి తాతగార్లు నూజివీడుసంస్థానంలో దివాన్లుగా వుండేవారు. వీరి తండ్రిగారి హయాంలో మాత్రం నూజివీడు వదిలి పటమట లంకలో స్థిరపడ్డారు. తల్లిగారు బాల్యంలోనే చనిపోవటం వలన, వీరి బాల్యము, విద్యాభ్యాసము అన్నీ మేనమామల ఇంట జరిగాయి. వీరి వివాహం కూడ మేనమామ కుమార్తె శ్రీమతి రాజ్యలక్ష్మిగారితో జరిగింది. విజయవాడలోను మద్రాసులోను విద్యాభ్యాసం చేసి లా పట్టం పుచ్చుకున్నారు. కొంత కాలము కాశీనాథుని నాగేశ్వరరావుగారి సౌజన్య సహకారాలతో 'భారతి' పత్రికకి సహాయ సంపాదకులుగా పనిచేశారు. ప్రవృతి చేత సాహితీప్రియులవడం చేత లా ప్రాక్టీసు మీద కుతూహలం చూపించలేక పోవడమే కాక మరే వుద్యోగంలోను ఇమడలేని స్వాతంత్ర ప్రకృతి వీరికేర్పడింది. ఎల్లవేళలా సాహితీ మిత్రులని తన చుట్టూ కూడకట్టుకుని సాహిత్య వ్యాసంగంలోనే జీవితాన్ని గడిపారు. స్వాతంత్ర్యోద్యమంలో కూడ ఆసక్తితో పని చేశారు. గాంధిగారంటే అపరిమితమైన శ్రద్ధా భక్తులు కూడ వుండేవి.

ఇక వీరి సాహితీ విశ్లేషణాన్ని చూస్తే, దేశభక్తి గేయాల్ని మినహాయించి చాలామట్టుకు ఆత్మాశ్రయ కవిత్వం రాసినట్టే కనిపిస్తోంది. చిన్నతనంలోనే తల్లి మరణం, తరువాత అక్కయ్య చనిపోవటం, పిల్లల మృత్యువు, మిత్రులైన దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారు ఇవన్నీ వారి జీవితంలో చెరగని ముద్రలు వేశాయి. మానని గాయాలూ చేశాయి. కవిత్వంలో వూరట చెందారు. జీవితంలోనుంచే కవితా వస్తువుల్ని ఎన్నుకున్నారు.

ఆ రోజుల్లో ప్రజల నోళ్ళలో ఎన్నో దేశభక్తి గేయాలు బసవరాజువారు రాసినవే! వీరి కవిత్వంలో ఒక విశిష్టత వుంది. వీరి గేయాలెన్నో పాడటానికి అనువుగా వుండేవి. ఆ రోజుల్లో రేడియోలో, సభల్లో ఎన్నో చోట్ల ప్రజలు పాడుకునేవారు. వీరు పాడుకుంటూ కవిత్వం రాసే వారనీ అందుకే అంత లయబద్ధమైన గేయాల్ని రాశారని అనిపిస్తుంది.

కొల్లాయి గట్టితే నేమి
మాగాంధి కోమటై పుట్టితే నేమి?

గాంధిమహాత్ముడె బయలుదేరగా
కలకల నవ్వింది
జగత్తు కలకల నవ్వింది...

గాంధి మహాత్మా! గాంధి మహాత్మా!
కాచి రక్షించు గాంధి మహాత్మా!...

చిత్తరంజన దాసునీ చేగట్టి చెరబట్టినారూ!
మాకొద్దీ తెల్ల దొరతనము...

ఖద్దరమ్మా ఖద్దరూ
భారతదేశపు
అందమైన ఖద్దరూ
ఆదికాలపు ఖద్దరూ...

పోర్ బందర్ కోమటింట పుట్టినాడోయ్
పురుషోత్తముడు జగతి మెట్టినాడోయ్!

లాంటి ఎన్నో దేశభక్తి గేయాలు అనేక సందర్భాలలో అనేక సంఘటనల వల్ల ప్రేరేపితులైరాశారు. గాంధీగారి దండయాత్ర, హరిజనోద్యమం, ఖద్దరు వుద్యమం, అహింసా పోరాటం అన్నీ వీరి కవిత్వంలో చోటు చేసుకున్నాయి.

దేశభక్తి గేయాల తర్వాత వీరు దర్శించిన పుణ్యక్షేత్రాల మీద అనేక గేయాలు రాశారు. భారతదేశం అంతా విస్తృతంగా పర్యటించారు. ఉత్తర భారతంలో తాజ్‌మహల్, కుతుబ్ మీనార్, దక్షిణాదిన అన్ని గుళ్ళు, గోపురాలు వీరు దర్శించారని వీరి కవిత్వం చదివితే తెలుస్తుంది. ఆరోజుల్లో వీరి 'నాగుల చవితి' పాట మంచి ప్రచారంలో వుండేది.

నీ పుట్టదరికి నా పాప లొచ్చేరు
పాప పుణ్యముల వాసనే లేని
బ్రహ్మ స్వరూపులై పసికూనలోయి
కోపించి బుసలు కొట్టబోకోయి

నాగుల చవితికి నాగేంద్ర నీకు
పొట్టనిండా పాలు పోసేము తండ్రి!

పిల్లలని, పాపలని, ప్రియురాళ్ళయిన భార్యలనీ, పశు పక్షాదులనీ అన్నిటినీ కరుణా దృష్టితో చూడమనీ స్వామిని వేడుకుంటారు.

అటుకొండ ఇటుకొండ ఆ రెంటినడుమ
నాగుల కొండలో నాట్యమాడేటి
దివ్య సుందర నాగ! దేహి అన్నాము
కనిపెట్టి మమ్మెపుడు కాపాడవోయి!... ||నాగుల||

ఇలా సాగుతుంది పాట. ఇది బెజవాడ దగ్గఱ ఎనమలకుదురు అనే గ్రామంలో వెలసిన రామలింగేశ్వర స్వామి ఆలయం స్థిరనివాసముండే సర్పరాజు నుద్దేశించి రాశారనివారి శ్రీమతి 'అప్పారావుగారు–నేను' అని రాసిన బయోగ్రఫీలో చెప్పారు. అల్లాగే శ్రీశైల మల్లిఖార్జునుడు, వేదాద్రి నరసింహ దేవుడు, తిరుపతి వేంకటేశ్వరస్వామి మీద ఎన్నో గేయాలు వ్రాశారు.

బసవరాజు అప్పారావుగారు ఇంతకు ముందు చెప్పినట్లు జీవితంలోఎన్నో ఎదురు దెబ్బలు తిన్నారు. వీటివల్ల ఆయన అనుభవించిన బాధ <u>సెలయేటి గానం</u>లోను వారి గేయాలు<u>బసవరాజు అప్పారావు గారి గేయాలు</u> ప్రచురితమైనాయి. మేనమామ మరణించినపుడు, తాతగారు పోయినప్పుడు కవిత్వంలో వూరట చెందారు. పాపాయి మంగళ ప్రద పుట్టినప్పుడు ఆనందంతో

అమ్మా ఒ లోకమాత
కొమ్మా నా స్వాగతమ్ము...

అని పాడుకున్న కవి ఆ పాప పోయినపుడు

బంగారు పండంటి పసిబాల కలిగె

పెట్టి ఎవరిని తిట్టుకొన్నామొ
ఇచ్చిన దైవమూ మర్చిపోడాయె!

అనీ...

ప్రళయాంత భీలన చోదళన
పెళపెళారావముల
చలిపిడుగా!
గర్జింపకు! గర్జింపకు!

హోరుమని కురిసే వర్షంలో పాపాయిని స్మశాన వాటికకు అప్పజెప్పారట.

బంగారు బొమ్మ నాదు
మంగళ ప్రదమ్మ యొంటి
రుద్రభూమి కటికనేల
నిద్రించెడు నొడలు మరచి

చూపబోకు మచట
నీ ప్రతాపమెల్ల పిడుగా
కన్నతల్లి అడలి లేచి
కక్కటిల్లి ఏడ్వగలదు

అని హృదయ విదారకంగా పాడుకుంటారు. అలాగే తండ్రి పోయినప్పుడు పితృ స్మృతి అనే గేయం రాశారు. వేదాద్రి దర్శించి వచ్చిన తర్వాత వీరికి పుత్ర జననం దీపావళి సమయంలో.

లోకాని కుత్తుత్త దీపావళీ
నాకు మాత్రం దివ్య దీపావళీ

ఎవరనుకున్నారో ఎరుగరా మీరు
పాపాయి సాక్షాత్తూ పరమాత్ముడండి!

ఈ సారి కవి జాగ్రత్త పడతాడు దేవలోకములోని దేవతల్ని 'దినదినము పాపణ్ణి దీవించి పొండి' అని ప్రార్థిస్తారు. ఆప్రార్థనలూ భగవంతుడి చెవిలో పడలేదు. కుమారుడు కూడ దక్కలేదు.

వేదాద్రి శిఖరాన వెలిగిన జ్యోతి
మినుకు మినుకు మని
కాసేపు కునికి పోయింది

కాపురమొచ్చిన కన్నపాపాయి
ఇల్లు ఖాళీ చేసి వెళ్ళిపోయాడు

ఎవరైనా ఇల్లు ఖాళీ చేస్తేఆ యిల్లు బావురు మంటుంది. పాపాయి ఖాళీ చేస్తే మరింత గుండెకోత. ఆంగ్లకవి షెల్లీ చెప్పిమట్టు

We look before and after
And pine for what is not
Our sweetest songs are those
That tell of the saddest thought

వీరి కవిత్వం చదువుతే ఎంత నిజం అనిపిస్తుంది. ఎన్నోరకాల వొడిదుడుకుల్ని తట్టుకుంటూనే 'సెలయేటి గానం', 'అప్పారావుగారి గీతాలు', కాక వీరివి అనేక రచనలు వెలువడ్డాయి. శ్రీకాకుళం నుంచి విజయవాడ దాకా వున్న వూళ్ళలోని విశేషాలని వర్ణిస్తూ 'వాయుసందేశం' రాశారు. అరేబియన్ నైట్స్ కథలు అనువదించారు. 'ఆంధ్ర రత్న ద్యుతులు' అనే గ్రంథాన్ని 1963 లో ప్రచురించారు. ఆంధ్ర కవిత్వ చరిత్ర మరియొక గ్రంథం కూడా రాశారు. ఇవికాక సమకాలీన కవులందరిమీద తరచు విమర్శన వ్యాసాలు రాసేవారు.

నన్నెవరాపలేరీవేళ
నా ధాటి కాపలేరీవేళ
గుండు తాతా మంటూ
కొట్టినట్టుగా నేటి
పండితులు తారెత్తి
పరుగుచ్చుకోవాలి

అని విమర్శనల ధాటి గురించి తానె చెప్పుకున్నారు. వీరి రచనలతోను, సౌజన్యంతోను బసవరాజు అప్పారావుగారు తన కొక సుస్థిరమైన స్థానాన్ని ఏర్పరచుకున్నారు.

## కార్మిక సోదరుల కర్తవ్యం

కార్మిక లోకపు కల్యాణానికి
కంకణ ధారణ సమయమిది
ఓ కార్మికా–జహో కార్మికా
ఓకార్మికా–జహో కార్మికా
పారిశ్రామిక ప్రగతి బాటకై
దీక్షను పూనే సమయమిది ||ఓ||
అధికోత్పత్తిని సాధించుటకై
నడుం కట్టుటకు సమయమిది ||ఓ||
జాతి సమైక్యత సాధించుటకు
ప్రతిన బూనుటకు సమయమిది ||ఓ||
కార్మిక శక్తిని చూపించుటకు
అనువైన శుభ సమయమిది ||ఓ||
ధర్మశక్తిని చాటుట కొరకు
మేలైన శుభ తరుణమిది ||ఓ||

–సలాది కనకారావు
విశాఖపట్నం, A.P.

“ఏమిటు 70 మైళ్ల వేగంతో వెళ్తున్నారు. ఏక్సిడెంటవుతుంది–జాగ్రత్త!” అన్నాడు ట్రాఫిక్ కానిస్టేబుల్.
“మాకు తెలుసులేవయ్యా, అందుకే ఇంటికెళ్ళాలని త్వరగా వెళ్తున్నాం!” అన్నాడు సురేశ్.

– పి. సురేష్‌కుమార్

# Usha Avva, M.D.

## Board Certified in Pediatrics

Specialized in Pediatric Asthma

New Patients Welcome

Most Insurances Accepted

**Middlesex Pediatrics**
908 Oak Tree Road, Suite C
South Plainfield, NJ 07080

**(908) 754-6556**

Flexible Hours for Working Parents
Evening and Weekend Appointments

తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

# TASNEEM, M.D.,

## PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

# VIJAYA CORALS

**CORALS/PINK CORALS,JADES,PEARLS**

*AMERICAN DIAMONDS,RUBIES,SAFFIRES,EMERALDS*
*TURQUOISE,TIGER EYE,HEMATITE,GARNETS*
CORAL ROSES,JADE LEAVES
GRADUATED CULTURED PEARL NECKLACES
*OTHER COSTUME JEWELRY*

AT DISCOUNT PRICES

**CALL VIJAYA**
BY APPOINTMENT ONLY
MAIL ORDERS ACCEPTED
**(718) 523-4022**

# CALL INDIA FOR 59¢ / MIN

## ANYTIME 24 HRS. / DAY - 7 DAYS / WK.

| Country | ¢/minute | Country | ¢/minute |
|---|---|---|---|
| Australia | 49 | Japan | 59 |
| Canada | 29 | Singapore | 59 |
| Hong Kong | 59 | UK | 39 |
| Bahamas | 59 | Norway | 59 |
| France | 59 | Switzerland | 59 |

(Minimum Purchase $100 & $5
Processing fee = 170 Minutes to India)

**No** Activation Fees
**No** Added Surcharge
**No** Switching Present Carrier
**No** Monthly Fees
**No** Fine Print
**No** Minimum Usage Required

**SEND YOUR CHECK OR MONEY ORDER TO:**

U.S. Universal INC.
N5152 Summit Drive
Fond du Lac, WI 54935

1-800-929-9996
Tel: 414-929-8696
Fax: 414-922-7024

Laxman Kailas, President

**DOMESTIC LONG DISTANCE LOW RATE CARDS ALSO AVAILABLE**

# HOW MUCH TELUGU ARE YOU? A $25 QUIZ

(The following are the answers and the results of the quiz published in the past. Our esteemed life member and well wisher has developed this quiz and donated the prize amount, a $25 Macy's gift certificate. We thank him for his innovative quiz. All the decisions are by him and are final.)

1. Name FIVE big cities in Andhra Pradesh: (Hyderabad, Vizag,Vijayawada, Kurnool, Guntur and also Tirupati)
2. Name FIVE original Telugu Foods: (Pappu, Pulihaara, Gongura, Garelu, Pesarattu and also Vadiyaalu, Dibba Rotti)
3. Name FIVE famous Telugu Breakfast Foods: (Idli,Dosa, Pesarattu, Upma, Vada and also Pesra Punukulu)
4. Name FIVE orginal fruits: (Mangoes,Jamapandu, Sapota, Seethaaphalam, Thaati Munje and also Regipandlu)
5. Name FIVE famous Telugu festivals: (Sankraanthi, Ugaadi, Vinaayaka Chavithi, Dasaraa, Deepavali and also Sivraathri)
6. Name FIVE Hindu Temples in AP: (Venkateswara - Tirupati; Seetha Rama - Bhadraachalam; Lakshmi Narasimha Swami - Simhaachalam;SathyanarayanaSwami-Annavaram; Kanakadurga - Vijayawada and also Mallikaarjunaswami - Srisailam)
7. Name FIVE favorite Telugu sweets: (Laddu, Gulaab Jam, Mysorepak, Paravaannam, Bobbatlu, Boorelu and also Pootharekulu, Kaajaalu)
8. Name FIVE original Telugu Pickles: (Maamidi, Nimma, Dabba, Usirikaaya, Maaggaya and also Korivi Kaaram)
9. Name FIVE favorite Telugu pachchallu: ( Kandi, Pesara, Sanaga, Nuvvulu, Chinta and also Velakkaya, Kobbarikaaya)
10. Name FIVE original Telugu Pulusulu: ( Kandipappu, Pesara, Sanaga, Nuvvula, Chinta andalso Ullipaaya)
11. Name FIVE original Telugu Kooralu: (Vankaaya, Benda, Donda, Thotakura, Kaakarakaaya and also Panasapottu, Arati)
12. Name FIVE universities in AP: (Andhra, Osmania, Sri Venkateswara, Central, Nagarjuna and also Kaakateeya, Agricultural)
13. Name FIVE tourist attractions in AP: (Hyderabad, Nagarjunakonda, Golkonda, Visaakhapatham,Tirupathi and also Araku, Lepakshi, Hampi)
14. Name FIVE famous dances in AP: (Kuchipudi, Bharathanatyam, Lambadi, Koya, Adivasee and also Kathak, Manipuri, Kolaatam, Tappetagullu)
15. Name FIVE languages spoken in AP: (Telugu, English, Urdu, Kannda, Tamil and also Chenchu, Koya)
16. Name FIVE religions in AP: (Hindu, Muslipm, Christian, Sikh, Jain and also Budhism)
17. Name FIVE original Telugu Stage Plays: (Harikatha, Burrakatha, Tholubommalaata, Veedhinaatakam, Yakshagaanam and also Mudraaraakshasam)
18. Name FIVE original Telugu sports: (Chedugudu, Ball Badminton, Goli, Karrabilla, Kollaporaatam and also Chemmachekka, Chintaginjalaata)
19. Name FIVE sports stadiums in AP: (Hyderabad, Vijayawada, Guntur, Cudappah, Warangal)
20. Name FOUR Presidents from AP: (Sarvepalli Radhakrishnan, Varrahagiri Venkatagiri, Neelam Sanjeeva Reddy, Zakir Hussain)
21. Name FIVE Big rivers in INDIA: (Ganga, Godavari, Krishna, Kaveri, Yamuna and also Narmada, Brahmaputra)
22. Name SEVEN big cities in INDIA: (Bombay, Calcutta, Delhi, Madras, Hyderabad, Bangalore, Ahmedabad)
23. Name THREE famous Telugu Composers of Classical Music: ( Thyagayya, Annamacharya, Kshetrayya and Ramadasu)
24. Name SEVEN Telugu (AP) Firsts in India: (Linguistic, Shipyard, Longest Bridge, Highset Dam, Richest Temple, Most Movie Theaters)

*Winner:*

**Radhika Sastry**
Princeton Junction, NJ.

Honorable mention

**Vasanta Tanna**
Piscataway, NJ

**Seetha Anupindi**
Stony Brook, NY







"Screaming or nonscreaming?"

# సమాజానికి ఉత్తమ సేవలందించిన భాస్కరరెడ్డి, వేదవతి

వివేకనగర్, ఆగస్టు 18 (న్యూస్ టుడే): లెఫ్టినెంట్ కల్నల్ డా॥ కె.భాస్కరరెడ్డి దేశరక్షణ, వైద్య రంగాలలో గణనీయ సేవలు చేసిన గొప్ప వ్యక్తి అని, ఆర్.వేదవతి ప్రభాకరరావు గానసరస్వతి అని డా॥ సి.నారాయణరెడ్డి అన్నారు. వంశీ ఆర్ట్ థియేటర్స్ రజతోత్సవ సంవత్సర కార్యక్రమాల్లో భాగంగా సోమవారం శ్రీత్యాగరాయ గానసభ సదనంలో నిర్వహించిన సంగీత, సన్మాన కార్యక్రమాలకు సి.నా.రె. ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంలో నిర్వాహక సంస్థవారు చికాగోలోని శౌంరి ఫౌండేషన్, న్యూజెర్సీలోని ఉషాకిడాంబి ఫౌండేషన్‌ల సౌజన్యంతో ప్రముఖ గాయని శ్రీమతి ఆర్.వేదవతి ప్రభాకరరావు భక్తిసంగీత కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దేశానికి గత ఇరవైఏడు సంవత్సరాలుగా ఉత్తమ సేవలనందిస్తోన్న సందర్భాన్నీ, అమెరికా, ఇంగ్లాండ్ దేశాల్లో ఈ సంవత్సరం జరిగిన తెలుగు మహాసభల్లో పాల్గొని తిరిగివచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని 'మెడినోవా' వైద్య పరీక్షా సంస్థ జి.ఎం. లెఫ్టినెంట్ కల్నల్ డా. కె.భాస్కరరెడ్డిని సన్మానించారు. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడు, కవి డా. జె.బాపురెడ్డి సభకు అధ్యక్షత వహించారు. సంస్థ పక్షాన డా. నారాయణరెడ్డి డా. భాస్కరరెడ్డికి శాలువా కప్పి, జ్ఞాపిక-సన్మాన పత్రాలను సమర్పించి సత్కరించారు. ప్రత్యేక ఆహ్వానితురాలు ప్రవాసాంధ్ర సంగీత విద్వాంసురాలు ప్రభ రఘునాథ్ వేదవతి ప్రభాకరరావుని సత్కరించారు. సాహిత్య విమర్శకుడు డా. జి.వి.సుబ్రహ్మణ్యం, కెప్టెన్ ఆర్.వి.ఎస్.రావు, ప్రవాసాంధ్ర శాస్త్రజ్ఞుడు డా. కిడాంబి రఘునాథ్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. సంస్థ అధ్యక్షుడు వంశీరామరాజు, సాంస్కృతిక కార్యదర్శి కె.ధర్మారావు కూడా సభా కార్యక్రమంలో పాల్గొన్నారు. సభా కార్యక్రమానికి ముందు ఆర్.వేదవతి ప్రభాకరరావు భక్తిసంగీత కార్యక్రమం వీనులవిందుగా సాగింది. ఆదిశంకరుడు, అన్నమయ్య, పురందరదాసు, జయదేవుడు, నారాయణరెడ్డి ప్రభృతుల కృతులను ఆమె శ్రావ్యంగా, భక్తిభావస్ఫోరకంగా గానం చేసి ప్రేక్షకులను అలరించారు. ఆమె గానానికి అమ్ముల సత్యవతి, దత్తాత్రేయ, శివరామకృష్ణ, వీరేశ్‌లు వాద్య సంగీతం కూర్చారు. డా. నారాయణరెడ్డి ప్రసంగిస్తూ వేదవతి ప్రభావతి గానం శృతి రమ్యంగా, లయబద్ధంగా సాగిందని ప్రశంసించారు. దేశ స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సందర్భంగా డా. కె.భాస్కరరెడ్డిని సన్మానించటం సందర్భోచితంగా వుందన్నారు.



'వంశీ ఆర్ట్ థియేటర్స్' ఆధ్వర్యంలో సోమవారం శ్రీత్యాగరాయ గానసభ సదనంలో జరిగిన కార్యక్రమంలో లెఫ్టినెంట్ కల్నల్ డా. కె.భాస్కరరెడ్డిని డా. సి.నారాయణరెడ్డి సన్మానిస్తున్న దృశ్యం. చిత్రంలో డా. జె.బాపురెడ్డి, ఆర్.వేదవతి ప్రభాకరరావు, డా. కిడాంబి రఘునాథ్, ప్రభ రఘు నాథ్, వంశీరామరాజు, కె.ధర్మారావు ఉన్నారు.

## వారధి

ఎన్నెన్నో అనుభూతులు
అనుభవాల పరంపరలు
ఉదయించే ప్రతిభావం
అక్షరాల పొదగాలని
నిదురించే ప్రతి ఊహకు
ఒక ఆకృతినివ్వాలని
సుషుప్తిలోని రాగాన్ని
శృతి చేసి, లయకూర్చి
స్ఫూర్తి గీతాన్ని ఆలపించాలని
నా కలాన్ని మనస్సులో ముంచి
నా గళం సవరించి
భావాల ప్రతిస్పందనతో
కలానికీ, గళానికీ
వారధి కడుతున్నాను.

-డా. తెన్నేటి సుధ
Hyderabad, AP


**NU DESIGNS**
**Where Creativity Blooms!**
**Parsippany, NJ**

**Professional Decorating Service for Weddings, Parties & Special Occasions**

- *Wedding Mantapams
- *Distinctive Arches & Props
- *New Innovative Fresh Floral Design
- *Unique Hall & Stage Decorations
- *Custom Silk Floral Designs
- *Balloon Arches and Centerpieces
- *Customized Gifts

**Specialized Decorations & Favors for: Sweet 16, Anniversaries, Bridal & Baby Showers**

***Unbeatable Wedding & Reception Packages Available***
Experienced decorator and designer to guide you in making your special event really SPECIAL!
Call Malini Chandrasekhar (201) 884-0885




# ఓ రుక్మిణి కథ

- తెన్నేటి సుధ

రుక్మిణి తనకూతరు వీణ వైపు నిస్సహాయచూస్తూ కూర్చుంది. వీణకు పదిహేను సంవత్సరాలు. ఆడతూ, పాడుతూ చాలా చలాకీగా ఉండే వీణకు హఠాత్తుగా వచ్చిన ఓ జబ్బుకు డాక్టర్లు లుకేమియా అని పేరు పేట్టారు. ఆ ఓ జబ్బుకు డాక్టర్లు లుకేమియా అని పేరు పెట్టారు. ఆ బ్లడ్ క్యాన్సర్‌కి చికిత్స లేదని కూడా తేల్చారు అదే వైద్యులు. తన ఒంటరి జీవితంలో మిణుకు మిణుకు మని మెరుస్తున్న ఆ తార ఇక అదృశ్యమైపోతుందన్న చేదు నిజం గుండెల్లో రగిల్చిన చిచ్చుకు విలవిల్లాడుతూందామె. ఆ గది కన్నీటి మధ్య రెప్పవేస్తే కూతుర్ని ఆ రెప్పపాటు సేపు కూడా చూసే అదృష్టం ఉండదన్నట్లు కూర్చుంది. వీణకు రెండేళ్ళ వయసున్నప్పుడే రుక్మిణి తన భర్త దివాకర్ నుంచి దూరమైంది. భర్త నుంచి దూరకావడంలో రుక్మిణి బాధ్యతలేదు.

రుక్మిణిని ఆ ఊరంతా ఉత్తమురాలు అని చాలా గౌరవిస్తారు. పెళ్ళయ్యాక పతివ్రత అన్నారు పేరుకు తగ్గట్టు 'సాక్షాత్తు' ఆ రుక్మిణీదేవిని తలపించే తల్లి - అని చెప్పుకున్నారంతా. ఓ సగటు మధ్య తరగతి ఇంట్లో పుట్టిన ఆమెను ఉత్తరం ముక్క చదవడాన్ని మించిన చదువురాదు. చిన్నప్పుడు 'రుక్మిణి కల్యాణం' చదివితే త్వరగా పెళ్ళవుతుందనీ, మంచి మొగుడొస్తాడనీ అమ్మమ్మ పోరుపెడితే రుక్మిణీ కళ్యాణం పారాయణం చేసింది. సరే పెళ్ళయింది - మరి రుక్మిణీ కల్యాణ పారాయణ ప్రభావమో, తండ్రి శంకర్రావు శక్తికి మించి ఇచ్చిన వరకట్నం ప్రభావమో కానీ, ఆమె మెళ్ళో మూడు ముళ్ళ బంధం పడి బుద్ధిగా కాపురానికి వచ్చింది.అప్పట్నుంచీ భర్త అడుగుజాడల్లో భక్తి శ్రద్ధలతో నడుస్తూ 'భూదేవి కున్న ఓర్పు' అని పేరు గడించింది. ఆమెకు భర్తే సర్వస్వం.

అట్టా సజావుగా సాగుతున్న సంసారంలో ఆ ఇంట్లోకి చిన్నారి కొత్త గెస్టు వచ్చాక రెండేళ్ళకి ఓ మలుపు వచ్చింది. రుక్మిణి సుగుణాల రాశి - ఈ సదర్భంలో భర్త దూరం అయిందీ అంటే తప్పు దివాకర్‌దే అనడంలో సందేహం లేదు. అక్షరాలా అతను ఆమెను మోసగించాడు. అన్ని విధాలా తనకు విధేయురాలైన రుక్మిణి జీవితంలో నిప్పులు పోశాడు. ఆఫీసులో తనతోపాటు పనిచేసే సౌందర్యపట్ల సమ్మోహితుడై రుక్మిణిని విస్మరించాడు.

కానీ దివాకర్ మంచి వాడేనే - ఇట్లా ఎందుకు చేశాడో - అని చాలా మంది దివాకర్ మంచితనాన్ని వెనకేసుకుచ్చారు. కానీ మంచి వాడెట్లా అవుతాడు. నమ్ముకుని జీవితంలోకి అడుగుపెట్టిన భార్యను వంచించిన వ్యక్తి మంచివాడా? మనసా, వాచా, కర్మణా భర్తే సర్వస్వమని వచ్చిన వ్యక్తిని, ఓ చదువురాని దానిని మరో ఆడదాని పొందుకోసం వదలి వెళ్ళిన వ్యక్తిని ఏమని సంబోధించవచ్చో! ఇద్దరు పెళ్ళాలూ కలిసి కాపురం చెయ్యొచ్చు నన్నారు మరి కొందరు దేన్నైనా పంచుకోవచ్చు కానీ భర్తను పంచుకోవడమనే దారుణమేమిటి.?

మనసులో తుపాను రేగినా సుడిగుండాలు చెలరేగినా మౌనంగానే ఉండి పోయింది రుక్మిణి. కూతురు పోషణ భారం, చదువురాని తన భవిష్యత్తు - అంతా అగమ్యగోచరం,. తను, తను కన్న బిడ్డ బతకడానికి దయాదాక్షిణ్యంగా ఏదో కొంత డబ్బిస్తానన్నాడు. అదీ అతడు నిర్వర్తించిన కర్తవ్యం. పెళ్లి పవిత్రం- ఏడడుగులు నడిచే సప్తపది పవిత్రం - మంత్రాలు పవిత్రం - మంగళసూత్రం మరీ పవిత్రం - పెట్టిన ముహూర్తం శ్రేష్టం - పవిత్రత, మంత్రాలు, శ్రేష్టతా - అన్నీ మంట కలిసినై. తన జీవితం నట్టేటకలిసింది.

భార్యభర్తల అనుబంధాన్ని తెంచుకుని సౌందర్య ప్రపంచంలోకి వెళ్లి పోయాడు దివాకర్. ఆ తరువాత ఇక రుక్మిణికి తన ఒంటరి జీవితంలో వీణ మెరుపుతీగ అయింది. ఆలంబన అయింది. అట్లాంటి వీణ తనలో కోటి వీణలు పలికిస్తూ ఆశలు చిగురింపచేస్తున్న తరుణంలో ఈ అపశృతి మనస్సు శోక సంద్రమై తల్లడిల్లుతుంటే తన చిన్నారి చేతులతో తల్లి కన్నీరు తుడిచింది వీణ.

అమ్మా నాకు తగ్గిపోతుంది. నువ్వు ఏడవకు అంది. తిరిగిరాని ప్రయాణమని ఆ చిన్నారికింకా తెలియదుమరి.

కూతురు జబ్బు విషయం కబురందుకున్న దివాకర్ రక్త సంబంధం కాబట్టేమో కొంచెం కలవరపడి చూడ్డానికి వచ్చాడు. తండ్రితో చనువు అంతగా లేకపోయినా తండ్రి తెలుసామెకు. దివాకర్ ఆశ్వాసనగా రుక్మిణి భుజం మీద చెయ్యి వేశాడు. అది ఏనాటి స్పర్శ ఒక్క క్షణం వ్యక్తం చెయ్యడానికతీతమైన, అనుభూతికిలోనైంది. పెళ్ళిచేసుకున్న నాటి నుంచి జీవితం కడదాకా తనకు మాత్రమే దక్కవలసిన స్పర్శ అతిదూరమైంది. దానికి కారణమెవరు? ఆ ఇద్దరూ - తననొక మగవాడు వంచించాడు - అందులో పాలు సౌందర్యము కూడా ఉంది. దాని ఫలితంగా వీణ తండ్రి ప్రేమకు దూరమైంది. ఇప్పుడిక ఆమె అందరికీ దూరమవుతోంది. తను ఇక ప్రపంచంలో ఏకాకి. ఎన్నో ఏళ్ళుగా గుండెలో ఘనీభవించిన కన్నీరు దివాకర్ స్పర్శతో జలపాతమైంది.

అయితే అతను ఒంటరిగా రాలేదు. జంటగా వచ్చాడు. తన జీవన సహచరిణితో పాటు వచ్చాడు.

కన్నీటి పొరల మధ్య తల ఎత్తి చూసిన రుక్మిణికి దివాకర్ పక్కన జాలిగా తన్ను చూస్తున్న సౌందర్య మసకగా కనిపించింది. కొంచెం వెనక్కి తగ్గి కన్నీరు తుడుచుకుంది రుక్మిణి.

ఆ రోజు రాత్రే వీణ చనిపోయింది. రుక్మిణికి జీవితంలో అంతా అంధకారమే ఆవరించినట్లైంది. ఆవేళ దివాకర్, సౌందర్యలు - రుక్మిణికి ధైర్యం చెప్తూ ఉండిపోయారు.

ఆ తెల్లవారుఝామున దివాకర్‌కి హఠాత్తుగా మెలకువ వచ్చింది. ఉలికి పడి లేచి రుక్మిణి పడుకున్న గదిలోకి వెళ్ళాడు. ఆమె పడుకున్న తీరు ఎందుకో అనుమానం కలిగించింది. దగ్గరకు వెళ్ళి చూశాడు పక్కన బల్ల మీద గ్లాసు కింద రెపరెపలాడుతున్న కాగితం మీద దృష్టి పడింది. ఒంటరిగా బతకలేడు. అందుకే పోతున్నాను - అని మాత్రమే ఉంది.

దివాకర్ నిమిషాల మీద ఆమెకు డాక్టర్లు దగ్గరు తీసుకువెళ్లి తాగిన మందు ఒక్కకక్కించి బతికించాడు. మెలకువ వచ్చిన రుక్మిణి పిచ్చిపిచ్చి పట్టినట్లు ఏడ్చింది. ఎందుకు బతికించారని దివాకర్‌ని నిలదీసింది. 'నీకు నేనున్నాను' అన్నాడు దివాకర్ ఆమె తల మీద చెయ్యి వేసి నిమురుతూ, సౌందర్య కూడా పక్కనే ఉంది. 13 సంవత్సరాలుగా తను పొందాల్సిన సుఖాన్ని అనుభవిస్తున్న సౌందర్య, రుక్మిణిని జాలిగా చూస్తోంది. ఆమె రుక్మిణి చేతిని తన చేతిలోకి తీసుకుని, " అక్కా నీ జీవితాన్ని నేను కొల్లగొట్టిన మాట నిజమే, నా తప్పు ఒప్పుకుంటున్నాను. నీకింకా చాలా జీవితం ఉంది. నేనూ ఆయన్ను నమ్ముకునే ఉన్నాను. కాబట్టి మనం కలిసి బతుకుదాం - అంది.

ఊహించని ఆ ఆహ్వానానికి కొన్ని క్షణాలు దిగ్భ్రాంతికి లోనైంది రుక్మిణి. దరిచేరిన మృత్యువు నుంచి తప్పించాడు గనక ఇది దేవుడు చూపిన పరిష్కారమేమో అనుకుంది. మౌనంగానే మళ్ళీ రుక్మిణి అతని జీవితంలోకి ప్రవేశించింది. సౌందర్య ఆదర్శవంతురాలు అని జనం తమ హర్షం ప్రకటించారు. ఇప్పుడు వాళ్ళిద్దరూ చాలా అన్యోన్యంగా ఉన్నారు. ఎవరనుకుంటున్నారు? దివాకర్ రుక్మిణీ కాదు - రుక్మినీ, సౌందర్య దివాకర్‌కి నష్టమేముంది? సుఖాన్నిచ్చే వాళ్ళు ఒకరికి ఇద్దరైనారు.

అనుకోకుండా తన భర్త తనకు దొరికినందుకు రుక్మిణి ఆనందించి తీరాలి. ఎందుకంటే ఆమెది పతివ్రతల కోవకదా! మగవాళ్ళు ఎట్లా ప్రవర్తించినా శిరసావహించే పవిత్ర దేశంలో ఇంతకంటే భిన్నంగా ఏ ఆడదైనా ఎట్లా ప్రవర్తిస్తుంది? పెళ్ళి చేసుకున్నప్పట్నుంచి భర్తను తప్ప పరులను తలంచని రుక్మిణి భర్త వదిలేస్తే కిమ్మనలేదు., ఏటికి ఎదురీది పిల్లను పెంచింది. విధి ఎదురుతిరిగి కాలగర్భంలో 15 సంవత్సరాల జీవితంతోపాటు కన్నబిడ్డ కూడా కలిసిపోయాక దయతలచి రమ్మంటే వెళ్ళింది భర్త వెంట మరి రుక్మిణి. మరి రుక్మిణి ఆ ఇంట అడుగుపెట్టడానికి సౌందర్య గొప్ప మానవత్వం ప్రదర్శించిదని జనవాక్యం... ఇదండీ ఆడదాని జీవితం - ఓ రుక్మిణి జీవితం.

---

ప్రేమ కబుర్లు చెప్పడంలో ప్రవీణురాలైన సుజాతని, ఆమె హాస్టల్ మేట్స్ అడిగారు :

'నిన్నొక భాగ్యవంతులబ్బాయి, ఒక పేదింటి అబ్బాయి ప్రేమించారనుకో - నువ్వు ఎవరి వైపు మొగ్గుతావ్ ? ఇదరూ చూపులకి బావుంటారు - తెలివి తేటలు గలవారు.'

'అదొక పెద్ద సమస్యా ?'

'మా దృష్టిలో సమస్యే.'

'నేనేమి చేస్తానో చెప్పనా ? భాగ్యవంతులబ్బాయిని ఝామ్మని పెళ్లి చేసుకు, బీదబ్బాయిని ఎంతో ఆప్యాయంగా స్నేహితునిలా చూసుకుంటాను.'

—ఆర్ వెంకటేష్
ఏలూరు-2

---

రాఘవ్ తన కష్టాలు చెప్పుకున్నప్పుడల్లా, మెత్తని మనసు గల ముకుందం జాలిపడి ఇరవై రూపాయిల నోటు చేతిలో పెట్టి 'రిటర్న్ వేయక్కర్లేదు, బ్రదర్. ఒక ఆఫీసులో పని చేస్తున్నప్పుడు, ఒకరినొకరం ఆదుకోకపోతే ఎలా ?' - అనేవాడు.

ఒక సంవత్సరం పాటు, యిబ్బందులు చెప్పుకున్నప్పుడల్లా యిరవై చొప్పున చేతిలో పడేది రాఘవ్‌కి.

మరునటి సంవత్సరానికి ఆ మొత్తం పది అయేసరికి, ముకుందం ఎందువల్ల మారిపోతున్నాడా అనే సంశయం పట్టుకుంది.

మూడో సంవత్సరంలో తన కష్టం చెప్పుకున్నడల్లా ముకుందం పర్సులో నుంచి అయిదు రూపాయిలకు మించి రాలేది కాదు.

ఇక, తెగేసి అడిగితే గాని లాభం లేదనుకొని, 'ఏమిటీ దురన్యాయం ? - నా రేటు ఇరవై నుంచి అయిదుకి దిగింది ?' అని ప్రశ్నించాడు.

'ఇరవై యిచ్చిన రోజులలో బాచులర్ని. పదినాటికి మారీడ్ మాన్‌ని. ఇప్పుడు ఫాదర్ని....'

'అయితే లోక క్షేమం కోసం వెనక్కిమో మంచిది' అని సలహా యిచ్చాడు రాఘవ్.

—యల్ రంగనాధరావు
హనుమకొండ

# జీవనవాహిని

రాధికా శాస్త్రి, Princeton Junction, NJ

డియర్ మధూ!

నీ పుట్టిన రోజుకో లేక న్యూఇయర్‌కో గ్రీటింగ్ కార్డ్ పంపడమేకాని యింత సుదీర్ఘమైన ఉత్తరం వ్రాస్తున్నానెందుకో అని ఆశ్చర్యంతోపాటు కొంచం కలవరంగా కూడ ఉండేమోగదూ. నిజమే నీ ఊహ. నా మనోసాగరంలో కలిగే తరంగాల ఉధృతాన్ని అరికట్టలేనుగాని నీతో చెప్పుకుంటే కొంత ప్రశాంతత ఏర్పడవచ్చు. ఈ ఉదయం ఏపనీలేక తీరికగా ఉంది. ఇంట్లో ఎవరూ లేరు. మాధవ్ ఉదయం ఎనిమిది గంటలకే వెళ్ళిపోయారు హాస్పిటల్‌కు. తనకు వీక్ డేస్ కి వీకెండ్‌కి తేడా అట్టే లేదు దినచర్యలో. ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో వెడితే రాత్రి 7 గంటల తర్వాతగాని యిల్లు కనపించదు. శని ఆదివారాలు మామూలుగాఉండే పార్టీలతో పాటు రియల్ ఎస్టేట్ వ్యవహారాలు, డాలరుని పది డాలర్లుగా ఎలా మార్చుకో గలమా అనే తహతహతో కాలం తెలియకుండానే దొర్లిపోతోంది.

ఈదేశానికి వచ్చిన కొత్తలో అంత బిజీగా ఉండేదిగాదు. ఇంతమంది స్నేహితులూ, మరింత డబ్బూ కూడ ఉండేవి కావు. జీవితం ప్రశాంతంగా గడిచేది. పిల్లలు జీవనరంగంలో అడుగు పెట్టిన తర్వాత జీవన విధానంలో మార్పు వచ్చింది. ఎవరో తరుముకు వస్తున్నట్లు గడిచింది గత ఇరవై సంవత్సరాల కాలం. పిల్లలతోపాటు ఉద్యోగంలో ఉన్నత పదవులూ, తద్వారా సిరి సంపదలు, మిలియను డాలర్ల సౌధం ఒకదాని వెనుక ఒకటి వచ్చాయి పోటీ పడుతూ. పోటీ అంటే నిజంగా పోటీ అనే అనుకో. పరుగు పందెంలో ఒక్క అడుగు వెనకబడ్డా, రెండవవానిగానే గుర్తింపు వస్తుంది కాని ప్రథమ శ్రేణిలో వచ్చామని అనరు గదా. ఈ దేశంలో కొందరి వ్యక్తుల జీవన విధానం పరుగు పందెంలాగే అనిపిస్తుంది.

పూర్వం ఇంత వత్తిడి ఉండేది కాదు. ఆ రోజుల్లో అన్నీ కొత్త అనుభవాలూ, అనుభూతులూను. ప్రతి చిన్న విషయానికి భయంగా ఉండేది. మా పాప పుట్టిన తొలి రోజులవి. పసి పిల్లలను ఎత్తుకుని ఎరగను అంతకు పూర్వం . ఎలా హేండిల్ చెయ్యాలో తెలియక కంగారుగా భయంగా ఉండేది. పుట్టిన నాలుగు వారాలకు ఒకరోజు రాత్రి పూర్తిగా నిద్రపోయింది మధ్యలో లేవకుండా. ఏమయిందోనని అప్పుడప్పుడు పాప ముక్కు దగ్గర చేయి ఉంచి చూసేదాన్ని - గాలి పీలుస్తోందా లేదా అనే భయంతో. మర్నాడు డాక్టరుని పిలిచి మాట్లాడితే "కంగ్రాచులేషన్స్! షి విల్ స్లీప్ త్రూ ది నైట్ ఫ్రమ్ హియర్ ఆన్" అన్నాడు. ఏడవ నెలలోనే నడక వచ్చిముని వ్రేళ్ళతో పరుగు పెట్టినట్టు నడిచేది. స్నేహితులు తమ పాపలకు పరికిణీ, జాకట్టు తొడిగి ముచ్చటపడుతూంటే, నేను మా అమ్మాయికి పాంట్, షర్ట్ వేసే దానిని, లంగాతో నడిస్తే పడిపోయి దెబ్బలు తగులుతాయనే భయంతో. పార్టీలకు వెళ్ళడంకూడా మానుకునేదాన్ని పదిమంది మధ్య పాపకు సుఖంగా ఉండదని. తర్వాత బాబు కలిగాడు. ఇద్దరు చిన్న పిల్లలతో ఉద్యోగం, ఇంట్లో పిల్లల పనితో సతమతమయ్యేది నాకు. ముఖ్యంగా వాళ్ళు సిక్ అయినపుడు వాళ్ళని డేకేర్ సెంటర్‌లో వదలలేక ఉద్యోగంలో సెలవులేక చాలా బాధగా ఉండేది. చాలా ఆలోచించి ఓ నిర్ణయానికి వచ్చాను ఉద్యోగం కొంతకాలం మానెయ్యాలని. అప్పటినుండీ వారిచుట్టూ, వారే సర్వస్వమనుకుంటూ గడిపాను కాలం. పిల్లలు ఎదిగే వయస్సులో నేను సంపాదించే డబ్బుకన్నా, నా ఆలనా, పాలనా ముఖ్యమనిపించింది. ఆనాటి చిన్న పిల్లలు ఈనాడు వారి జీవితాలను వారి అభిరుచుల కనుణంగా తీర్చి దిద్దుకోగల ప్రాజ్ఞులయారు. కాలేజీ చదువులలో ఉన్నతశ్రేణిలో ఉన్నారనే చెప్ప వచ్చు. ఏదో సెలవలకు అతిథులుగా ఇంటికి వచ్చి నాల్గురోజులుండి వెడతారు. ఆ నాలుగు రోజులలోనూ తమ చిన్ననాటి స్నేహితులతో తిరగడంలోనే గడుపుతారు ఎక్కువ భాగం. సెలవలకు వస్తున్నారని నెలముందునుంచీ ఎంతో ఆతృతతో ఎదురు చూస్తూంటే, వచ్చి వెళ్ళడం కూడ అయిపోతుంది ఒకలలాగ.

ఈ దేశంలో పండగలా జరిపే హాలిడేస్‌లో థేంక్స్‌గివింగ్ హాలిడే ఒకటి. ఈ సెలవు దినాలలో ప్రజలు స్నేహితులు, బంధువులతో కలిసి గడుపుతారు సంతోషంగా. ఈ హాలిడే తర్వాత షాపులన్నిటిలో సేల్స్ ఉంటాయి. దగ్గరలో రాబోయే క్రిస్మస్ సందర్భంగా బహుమతులు కొనడంకోసం చాల గంటలు ఈ షాపింగ్‌లోనే గడుపుతారు. ఈసారి పిల్లలు సెలవలకు వచ్చి వెళ్ళిన తర్వాత ఎన్నడూలేని దిగులూ, నిరాశ చోటు చేసుకున్నాయి నాలో. ఏదో వెలితి. ఈ మూడ్ నుండి తప్పించుకుందామని నేనూ మాల్‌కు వెళ్ళాను. అంతా క్రిస్మస్ అలంకరణతో, దీపాలతో చాలా బాగుంది. ప్రతి ఏడూ ఈ క్రిస్మస్ దీపాల అందాలను చూసి ఆనందించడం కోసమే ప్రత్యేకంగా ఒకరాత్రి రైడ్‌కని వెళ్ళి చూసి వచ్చేవాళ్ళం. కాని ఈసారి మనస్సుకు ఆ స్పందన లేదు. జీవనవీణలో ఓ తీగ అపశృతి పలుకుతోందా అన్నట్లు తోస్తోంది మనస్సుకు. ఏదో చెప్పలేని వెలితి, వేదన బాధిస్తున్నాయి.

మనసు గతంలోకి వెళ్ళి వర్తమానాన్ని కొద్ది సేపయినా మరిచి పోవాలని ప్రయత్నిస్తుంది అప్పుడప్పుడు.

నీకు గుర్తుందనుకుంటాను మనం మెడికల్ కాలేజిలో చదువుకునే రోజులు. ఏ చింతా లేకుండా హాయిగా తృళ్ళుతూ తూలుతూ గడిపిన కాలం అది. ఆరోజు సాయంకాలం కాలేజీ వారిక్షోత్సవాలు జరుగుతున్నాయి. నేను విద్యార్థి సంఘానికి సెక్రటరీగదా. సహజంగా చలాకీగా ఉండేనాకు చాలామంది సహాధ్యాయులతో పరిచయం ఉండేది. ఆనాటి ఫంక్షన్‌లో నేను పాడిన లలితగీతం ఇంకా వినిపిస్తోంది నిన్నటి విషయంలా.

"రాధ హృదయం
రాగ నిలయం
మాధవుని దేవాలయం...."

పాట పూర్తయిన వెంటనే చప్పట్లతో మారు మోగింది సభామండలి. తర్వాత వారంరోజులకనుకుంటాను మన సీనియర్ మాధవ్ లైబ్రరీలో కనిపించి "కంగ్రాచులేషన్స్ రాధగారూ. చాలా బాగుంది మీపాట" అన్నాడు. ఎప్పుడూ తన పనేదో తను చూసుకుంటూ ముభావంగా ఉండే మాధవ్ హఠాత్తుగా పలకరించేసరికి కొంచెం ఆశ్చర్యమనిపించినా సద్దుకుని థాంక్స్ చెప్పాను. ఆ తర్వాత కనిపించినప్పుడల్లా స్నేహపూర్వకంగా పలకరించేవాడు. మీ రంతా హాస్యం చేసేవారు ప్రవరాఖ్యుడని. ఒకసారి కలిసినప్పుడు మాధవ్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు 'మీ హృదయమందిరంలో నాకు స్థానమివ్వ' మని కోరుతూ. చాలా సౌమ్యంగా, స్నేహభావంతో నిండి ఉంది అతని గొంతు. అనుకోని ఈ పరిణామానికి కొంచెం ఆశ్చర్యపోయినా, నాకు వ్యవధి కావాలని చెప్పి మాట మార్చాను. ఇంటికి వెళ్ళిన తర్వాత నా ఆలోచనంతా దీనిగురించే.

మాధవ్ మంచివాడు. తెలివైనవాడేగాని రిజర్వ్‌డ్‌గా ఉంటాడు. గలగలపారే సెలఏటివంటి నా స్వభావానికి నిండుకుండలా తొణకని శాంతస్వభావంగల మాధవ్‌వంటి వ్యక్తి సహచరిగా ఉండడం మంచిదే ననిపించింది. పెద్దలకు కూడ అన్నివిధాల సరిపోయినదే అవడం వలన మా వివాహం ఏ అడ్డంకులూ లేకుండా జరిగి పోయింది. తర్వాత వెంటనే అమెరికాకు రావడం, క్రొత్త జీవితం, క్రొత్త వాతావరణం, అంతా కొత్తే కాబట్టి ఇక్కడ పద్ధతులకు ఎడ్జస్ట్ అయ్యి సెటిల్ అవ్వడానికి నాలుగైదేళ్ళు పట్టింది. ఇక మొదలైంది గానుగెద్దు జీవితం. తెల్లవారకుండానేలేచి ఉరుకులు పరుగులతో రెడీ అయి బయటపడి, చీకటి అయిన తర్వాత యింటికి చేరడం పరపాటయి పోయింది. అలసి పోయి వచ్చి ఇంట్లో పనిచేసుకోవడంవలన పిల్లలపై విసుగుగా ఉండేది. వాళ్ళు సిక్ అయినపుడు మరీ చిరాకుగా ఉండేది. తండ్రి ఉద్యోగానికి శలవుపెట్టి ఇంట్లో ఉండి పిల్లలను చూసుకోవడం అరుదు సొసైటీలో అయినా సరే. అన్నీ ఆడదానిపైనే పడతాయి. ఉద్యోగం చెయ్యాలి. పిల్లస పెంచుతూ ఇల్లు చూసుకోవడం అంతా ఆడదాని బాధ్యతే. నేను దానిని సరిగా నిర్వర్తించలే పోతున్నానేమో ననిపించేది.

ప్రస్తుతం పిల్లల భాధ్యత తగ్గింది. వాళ్ళు ఇంట్లో లేరు. చేతిలో తగినంత ధనం ఉంది ఫ్రీటైమ్ ఉంది. కాని ఏదో లోటు. మాధవ్ బాగా సంపాదిస్తున్న మాట నిజమే. సాటివారిలో త అంతస్తు నిలబెట్టుకునేందుకు పెద్ద ఇల్లు ప్రత్యేకంగాప్లాన్ చేయించి కావలసిన అన్ని హంగులతో కట్టించుకున్నారు, మెయిడ్ క్వార్టర్స్‌తో సహా బేస్‌మెంట్‌లో మూవీ థియేటర్‌కి కావలసి ఏర్పాట్లన్నీ బ్రహ్మాండంగా చేయించారు. అదొక కాన్వర్సేషన్ టాపిక్ ఇంటికి వచ్చి వారందరకూ. నాకు ఇంట్లో పని ఉండదు. బయటకు తిరిగే అలవాటూ తక్కువే. పార్టీలకి వెడతాను తప్పనిసరిగా. వందమందిలో ఉండి కూడా అప్పుడప్పుడు ఒంటరిగా ఫీ అవుతూంటాను. వారిలో ఒకరిగా ఇమడలేను చాలా సందర్భాలలో. ఎప్పుడు వెళ్ళిపోదామ అని పిస్తుంది.

నాకు ఏమి కావాలి, ఏది సుఖాన్నిస్తుందనే ప్రశ్నకన్నా, ఇతరుల వద్ద ఏమున్నాయో, వారికన్నా మనవద్ద అధికంగా గొప్పగా ఉండాలనే తపన కనిపిస్తూంటుంది, ఇక్కడ కొందరి మనస్తత్వాలలో. ఒకరికన్న ఒకరు మిన్నగా ఉండాలనీ, దానిని ఇతరులు గుర్తించాలనీ పోటీ మొదలవుతుంది. దీనికి అంతు లేదు. పార్టీలలో చేసే వంటకాలనుంచి నివసించే సౌధాలవరకూ పాకుతుంది ఈ పోటీ, ఒక అంటు వ్యాధిలా. ఇక్కడ షాపులలో క్రొత్తవస్తువులు కనిపిస్తూనే ఉంటాయి నిత్యం. పైగా స్వదేశం వెళ్ళనవసరం లేకుండానే నగలు, చీరలు వగైరా దొరుకుతాయి స్వదేశపు దుకాణాలలో. ఇక చూసుకో మన ఆడవారిలో వాటిగురించి పోటీలు, ఆడంబరాలూ. పూర్వం కేవలం బంగారునగలు కలవారికి గుర్తింపు బాగానే ఉండేది. ఇప్పుడలా కాదు. నలుగురిలో రాణించాలంటే రవ్వలు, కెంపుల నెక్లసులు వగైరా ఉండాలి. ''మిరెప్పుడూ నగలు పెట్టుకోగా చూడలేదు. సింపుల్‌గా ఉంటారు'' అన్నారొక స్నేహితురాలు పార్టీలో. దాని గూఢార్థం 'మీకు విలువైన వస్తువులు లేవా' అని. ఎంతసేపూ ఎదుటి వారికి లేవనో, వారు తమకన్నా తక్కువ అంతస్తుగలవారనో మాట్లాడుకోవడం మినహా బహుశ ఆ ఎదుటి వ్యక్తికి నగలపట్ల కోరికలేదేమోనన్న ఆలోచన వారికెందుకు రాదోమరి. నా చిన్నతనంలో మా అమ్మగారనే మాటలు ఇప్పటికీ నా చెవులలో మారుమోగుతూంటాయి. తను ఎన్నడూ ఏ సందర్భంలోనూ పట్టుచీరలు కట్టేవారు కారు. ఎప్పుడూ గుంటూరు నేత చీరలే వాడేవారు - ఇంటా బయటా కూడా. పట్టు చీరలు కట్టుకోమని నేనడిగినపుడు 'అమ్మా! నాకు పట్టుచీరలు కట్టాలనే కోరిక లేదు. ఈ నేతచీరలే శరీరానికి సుఖంగా ఉంటాయి. ఇతరులు నాకు ధనం లేదని అందువలన ఇలా ఉన్నాననీ అనుకుంటే నాకు కలిగిన నష్టమేమిటి? నాకు అన్నీ ఉన్నాయి. అన్నిటి కన్నా మించి తృప్తిఉంది.''తృప్తించెదని మనుజుడు ...'' అంటూ సుమతీశతకంలోని పద్యం చెపుతుండేవారు. అటువంటి ఆడంబరపు పార్టీలకు వెళ్ళి ఇంటికి వచ్చిన తర్వాత నిద్రకూడ వచ్చేదికాదు ఆలోచనలతో.

జీవితానికి అర్థం, పరమార్థం తెలియడంలేదు. జీవితంలో దృక్పథం మారుతోంది. పూర్వం సంతోషం, సుఖాన్ని ఇచ్చే వస్తువులు, మనుష్యులు, సంఘటనలు నేడు ఆ అనుభూతి నివ్వడంలేదు. అవే వస్తువులు, అదే మనుష్యులు. వాటిలో మార్పులేదు. ఆ మార్పేదో నాలో వస్తోందనిపిస్తోంది. ఏదో చెప్పలేని వెలితి, తపన. బ్రతుకు తుది ఘడియలు సమీపించకమునుపే శరీరంలో శక్తి అంతరించకముందే నేను కోరేదేదో తెలుసుకోవాలనీ,దానిని అందుకోవాలనీ తీవ్రమైన వాంఛ చెలరేగుతోంది నాలో. అందుకే కొంతకాలం పీస్‌కోర్‌లో గడపాలనీ, మనదేశం తిరిగి చూడాలనీ కోరికతో బయలుదేరి వస్తున్నాను. నా మనసులో రగుల్కొనే ఈ అగ్ని పరాకాష్ఠ చేరక ముందే దానిని చల్లార్చి ఊరడించే ప్రయత్నమే ఈ నా నిర్ణయం. ఇది చదివి కలత చెందకు. అందరికీ జీవితంలో ఏదో ఒక మలుపులో కలిగే ఆలోచనలే ఇవి. వాటి ఆచరణలో మాత్రం తేడాలుండవచ్చు. ఆ ఆ వ్యక్తుల అభిరుచులు, చుట్టి ముట్టి ఉండే పరిస్థితుల ప్రభావాన్ని బట్టి. నేనెవరో, నాకేమి కావాలో తెలుసుకునే ప్రయత్నంలో ఇది ఒక చిన్న మెట్టు మాత్రమే. నా ప్రయత్నానికి దైవబలంకూడ కావాలి. అప్పుడే ముందడుగు.

ప్రేమతో

రాధ

ఉత్తరం పూర్తిగా చదివి నిట్టూర్చి సోఫాలో పడుకున్న మాధవి లోపలకు అడుగు పెడుతూనే మూవికి వెడదాం లెమ్మంటూ మాట్లాడుతున్న తనభర్త క్రిష్ణకు ఉత్తరాన్ని అందించింది నిస్తేజంగా.

**వంగూరి ఫౌండేషన్ వారి అమెరికా కథానికల నాల్గవ సంపుటం సౌజన్యంతో....రచయిత్రి అంగీకారంతో పునః ప్రచురణ...కి.ర.**

---

ప్రక్క ఇంట్లో అరుపులూ కేకలకు బెంబేలెత్తిన పురుషోత్తం, ఆ యింట్లోకి వెళ్లి అరుచుకుంటున్న వారిని ఉద్దేశించి అనునయంగా చెప్పాడు :

'ఇల్లు అనగానే ఇంటికైన యజమాని, ఇంటి పెద్ద అంటూ ఒకరు ఉండాలి. వారి మాటను యింట్లో వాళు గౌరవించి, ఆ ప్రకారం నడుచుకొంటేనే సుఖశాంతులు'

'మీ అభిప్రాయంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాం. ఎటొచ్చీ, ఇక్కడి వారందరూ ఎవరు యజమాని ? - అనే విషయం మీదనే పోట్లాడుకుంటు న్నారు,' అన్నాడు వారి రెండో అబ్బాయి.

—యన్ శంకరశాస్త్రి
చిత్తూరు-1

పుస్తక సమీక్ష

## కించిత్ భోగే భవిష్యతి

రచయిత: **వేమూరి వెంకటేశ్వరరావు,** పేజీలు 136 , ధర $10 ,

ప్రతులకు: వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, పి.ఓ.బాక్సు 1948,స్టేఫర్డు, టెక్సాసు 77497 లేదా భారతదేశంలో: వై.వి.యస్.ఆర్.యస్.సాయి, వాహిని బుక్ ట్రస్టు, 1-9-286/3, విద్యానగర్, హైదరాబాద్-500 044

ఇదేదో సంస్కృతభాషా పుస్తకమని, మనకెందుకులే అని వదిలివేయకండి. ఇవి సైన్సు ఫిక్షను కథలు. తెలుగులో ఇవి అరుదే. ఆమాటకొస్తే వైజ్ఞానిక సాంకేతిక విషయాలు తెలియచేసే వ్యాసాలు తెలుగులో శ్రీ వసంతరావు వెంకటరావు గారు వ్రాసేవరకూ లేవు. అసిమోవ్ ఆంగ్ల భాషలో, వేమూరి తెలుగులోను మెరుగులు దిద్దిన సైన్సు ఫిక్షన్ సాహిత్యాన్ని అందించారు.

విజ్ఞానవిషయాలను సామాన్య ప్రజలకు అందచేయాలన్నధ్యేయంతో కృషిచేసి, కథలను, వ్యాసాలను, పుస్తకాలను వ్రాసిన వేమూరి ఈ పది కథలను మనకు అందించారు. ఇందులోని పాత్రలు నిజజీవితంలో మనకు కనిపించే వ్యక్తులే. ప్రొఫెసరు మిడతంభొట్లు నోబెల్ బహుమానం సంపాదించిన తొలి తెలుగు వాడు అని ఒక పాత్రను పరిచయం చేస్తా రు. వేమూరి వ్రాసిన సైన్సు ఫిక్షను ప్రభావం వల్లన ఓతెలుగువాడికి నోబెల్ బహుమానం వస్తే మనం అందరం సంతోషించ వలసిన విషయం. మైథాలజీతో సైన్సుని కలపిన "కించిత్ భోగే భవిష్యతి" కథలో త్రిభువన సంచారి అయిన నారదుడు కనిపిస్తాడు. రష్యన్లు స్పూట్నిక్‌ను రోదసిలోనికి పంపక ముందే నారదుడు మూడు లోకాలలో ప్రయాణం చేసేడు. సైన్సు ఫిక్షను వ్రాతలు మన పురాతన గ్రంధాలలో ఉన్నాయంటారా? ఆర్ణవజీవులలోని తాయారమ్మగారి కథ సైన్సు సూత్రాలను వివరించిన కథ. కమ్మటి పెరుగు తిన్నంత తృప్తి కలిగించే కథ పంటికింద పోక చెక్క. డిటెక్టివ్ సాహిత్యమా అని భ్రమపడే కథ దంతోదంతం కథ. మిగిలిన కథలు బిగిగా అల్లినవి, చదివి ఆనందించదగ్గవి.

వేమూరి గారి శైలి ప్రత్యేకం. వారు వాడిన భాష నూతనం. "విజ్ఞాన వేత్తలు విత్త వాంఛనీ విజ్ఞానకాంక్షని సమదృష్టితో చూడగలగాలి" అని "తెలుగువాడు వరిమొక్కలాంటివాడు, ట్రాన్స్‌ప్లేంటు చేస్తేకాని రాణించడు" అన్న వాక్యాలు మణిపూసలు. "మరొకపాఠం " అని రచయిత హెచ్చరించి సైన్సుపాఠం మొదలు పెడతారు. బుద్ధి మంతుడైన విద్యార్థివలె సైన్సుపాఠం చదువ వచ్చును, లేదా అల్లరి పిల్లవాడి వలే పాఠానికి ఎగనామం పెట్టవచ్చు. తినుభండారాలు, ప్రాణదంష్ట్రలు, ఊహనాలు, పెత్తెలుగు అన్నమాటలు పీచుతీయని కొబ్బరిబొండాలు. కంప్యూటరు పుణ్యమా అని సీసపుఅక్షరాలను కూర్పు చేయనక్కర లేకుండా తెలుగు టైపు సెట్టింగు చేయవచ్చునని వేమూరి నిరూపించారు గాని, ముద్రారాక్షసాల బెడదబోలేదు. 48పేజీలో "ప్రతేకం" అన్నది అచ్చుతప్పు. తెలుగులోస్పెల్‌చెక్ కనిపెట్టేవరకు అచ్చు తప్పులనుండి తప్పించుకో లేమేమో! కొత్తరకపు అచ్చుతప్పు 73 పేజీలో ఉంది: రెండు లైన్లు రిపీట్ అయ్యాయి.

వేమూరివారి కించిత్ భోగే భవిష్యతి అనే కథల పుస్తకాన్ని కాలక్షేపం కోసం, లేదా విజ్ఞానసముపార్జన కోసం పఠనం చేయవచ్చు. అమెరికా తెలుగుల గేహాలలో ఇది ఒక దండివెలుగు. **-రవరసాన సత్యనారాయణ**

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

## NEETHA CORALS

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

## LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

**The Telugu Fine Arts Society, Inc.**
(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION)
450 West End Ave. #60
North Plainfield, NJ 07060
తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

From__________ To__________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Maiden Last Name __________ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH __________ __________
__________ __________
__________ __________

ADDRESS: __________ Number Street Apartment No.
__________ City State/Zipcode

PHONE: __________ Home (Member) __________ Office (Member)
__________ E-Mail __________ Office Phone (Spouse)

OCCUPATION: __________ Member __________ Spouse

I do not have any objection to publish my name/spouse's name/children's names/ children's ages/dates of birth/address/phone number/e-mail number/my occupation /spouse's occupationin TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE: __________ DATE: __________

MEMBERSHIP DUES: ( ) LIFE $150 ( ) FAMILY $25/Year
( ) SINGLE $20/Year ( ) STUDENT $20/Year

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, C/O Raghav Ponnaluri, 450 West End Ave. # 48, North Plainfield, NJ 07060.

Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by <u>THIRD CLASS BULK MAIL.</u> The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person. When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES. Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

****************************************

**Matrimonials.................................** **September 1997**

**F97059505:** Sister invites correspondence for her sister's daughter, 21 yrs., bautiful, 5'6", in final year MS in microbiology in India. Kasyapasa Gothram. Please call (718) 939-3763 during evening hours Estern Time.

**F7059605** Inquiries invited fromgrooms for a pretty American raised petite bride of 29 years, who has a Master's in Bio-Engineering. Parents South Indian Brahmins. Call after 7PM EST (508) 881-3968.

**F97079703:** Andhra Brahmin parents invite allliance from Non-Harithasa. Telugu Brahmin professionals from Tri-State, with good family background for their dauger, 31, PhD and working in NYC. Please send enquiries to address below.

F970802: Looking for fair,tall, handsome young dentist\docotr, 26-29 yrs. Telugu Kapu, from good family for sisite 22 yrs. very slim, fair doing finaly yr Dental (BDS) in India. If interested please call (201) 244-9572 after 7 PM

F97089902: Telugu Brahmin parents invite correspondence for their professional daugher 25, 5'3", fair, born and raised in USA - from US raised or settled professionals. Please respond with biodata and photo to the address given below.

**M97057205:** Telugu Niyogi, Koundinyasa Gothram family invites correspondence for their brother's son, brilliant, handsome, living in India. The boy did BE and MBA (stood first in the univ.). Please call (718) 939-3763 after 6PM EST.

**M97057306:** US born, 7/26/68, 5'9", 140 lbs., Kamma, fianl year/Chief Resident in Neurosurgery seeks marriage with beautiful, US cultured, educated girl, final year medical/resident. E-mail: ryalaman@pica.army.mil .Pl also call (908) 879-7034 and ask for Rao Yelamanchili

**M97067504:** Alliance invited for a BE (Comp.Sci), Aruvela Niyogi, Goutamasa Gothram, working for American Airlines, Dallas, 27 yrs, 5'8", very fair boy, from fair complexioned, 5'2"-5'5" girls, any degree and from good family background. Please all (817) 545-4560 or send E-mail to: Srinivas_prasad@amrcorp.com.

**M97077603:** Uncle invites correspondence from engineers or studying MS, preferably velama boys for a beautiful 22yrs. 5'2", BS, Green Card Holder. Citizenship soon. Please reply with photo to the following address: 850, 49th St., #6A, Brooklyn, NY 11220.

**M97077702:**Telugu Arya Vysya parents invite correspondence from well educated, employed, US settled girls for their son, 30, 5'8.5", fair complexion, green card holder, software systems qualified and working for an international computer company in Atlanta. Please call (610) 391-1473

**M97087802:** Telugu brahmin parents settled in US forthier son, in 4th year Medial School in USA, very fair, 5'4", 1971, inivite biodata and photo from eligible girls in US or from India.

**M97087902**: Telugu brahmin parents invite correspondence for their physician son 28, 5'6" born and raised in USA from US raised or settled professionals. Please respond with biodata and photo to the address given below.

**M97098001**: Hindu parents invite alliance for their handsome engineer son 27 yrs., 5'10" from good family, educated, beautiful girls, 22-25 yrs, 5'6"-5'8". Please reply with biodata and photo to the address given below.

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears SIX consecutive times free of charge. If they would like to continue the ad for another six times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert per month. We request the members not to insert on behalf of not-immediate family.

**Coding: 1st ltr: Male or Female; Next two digits: Year, Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial number; Next digit: Number of times it appeared.**

LOVE IS TENDER

O'winds blow softly,
The Roses are tender
More tender is your heart
And the love that fills it.

As the Roses laugh
So do our hearts.
O' winds blow softly
Lest it mars our happiness.

The Roses toss their heads
in the gentle wind
And the breeze sings a melody
to rock the cradle of our hearts.

Our hearts are big
The love they bear is a huge expanse.
The Roses too are big
And their entire glimpse is wide.

I love the Roses too many
But more is my love for you
As the petals befit softness
My heart speaks, 'Love is tender'.

by Bulusu Lakshman,
Edison, NJ.



Answers:

1. An apparatus built to perform routine calculations with speed reliability and ease ? 2. An arithmetic and logic unit, a memory unit, a control unit and input-output units. 3.Blaise Pascal in 1642. 4. By 1890. 5. Harvard Mark I. 6. An IBM team lead by H.H. Aiken in the late 1930's. 7. ENIAC, for Electronic Numerical Integrator and Computer. 8. J. P. Eckert and J.W. Mauchly at the Moore University of Pennsylvania, in 1942. 9. Vacuum tubes. 10. International Business Machines. 11. Intangible information stored as electrical impulses in a computer memory. 12. Central Processing Unit. 13. Personal Computer. 14. A workstation. 15. Byte, it can hold one character of text. 16. The processing speed of a PC. 17. The Cathode-ray tube (CRT). 18. Between San Francisco and San Jose, the silicon chip. 19. The man who founded the Microsoft company. 20. 1975.

---


**MEL'S AUTO REPAIR**
**(NORIN GAS STATION)**
*Affordable Prices, Quality Work & Guaranteed*
157 English Town Road, Old Bridge, NJ
**723-0095**

ASK FOR ANJAN OR JOHN

- Fuel Injection, diagnostics, head gaskets & motor work
- Tires - Pirelli, Cooper, General at wholesale prices
- Preventive maintenance on all vehicles foreign and domestic. 15K, 30K, 60K, at discount prices

**20% OFF**
Timing Belts Or Muffler/Exhaust Installation Or Shocks/Struts Installation
20% Off Discount Cannot Be Used In Conjunction With Other Services Shown
Not Valid With Any Other Offer With Val-Pak Coupon Only
Expires 5/31/97

***OIL CHANGE FILTER & LUBE**
Up To 5 Qts. 10W30 Oil
Only $12.95*
*On Most Cars
Not Valid With Any Other Offer With Val-Pak Coupon Only
Expires 5/31/97

**BRAKE SPECIAL**
FOR LIMITED TIME
Two Wheel Disc/Drum Brakes*
$45.00*
Install new pads or shoes inspect calipers and master cylinder, check lines, hoses, resurface drums or rotors. Warrantied up to two years or 24,000 miles. *Semi metallic pads extra, hub type rotors and rear disc extra.
Not Valid With Any Other Offer With Val-Pak Coupon Only
Expires 5/31/97

**BASIC TUNE-UP**
4 Cyl.
Only $29.95
6 & 8 Cyl Slightly Higher
Not Valid With Any Other Offer With Val-Pak Coupon Only
Expires 5/31/97

0297/0197

WE ACCEPT VISA/MC,AMEX,DISCOVER.

QUALITY WORK,AFFORDABLE PRICES &WARRANTY


---


Tel:(212) 888-3900
Fax: (212) 888-4783

**SVR SECURITIES, INC.**
**155 E. 55TH STREET..SUITE 4K**
**NEW YORK, NY 10022**
Member NASD/SIPC

**Vaikunta Murty Gulivindala**
***President***

**(800) 469-5592**

*SVR* is successful brokerage house offering a wide range of investment choices. Our investment philosophy consists of capital preservation, growth, personalized service and client satisfaction.

SVR

*Investment Choices*

***STOCKS & BONDS**
*Treasuries & Options
*IRA and Pension Plans
*Mutual Funds
*Zero Coupon Bonds & CD's

***Accounts Insured up to $50 million***

***Clearing Agent***
***Pershing/DLJ Secutities***

***Traders and Broker Inquiries welcome!***

1296/1197



Sekhar Vemparala MBA, CFP

# American Express Finanical Advisors Inc.

# When You Empty Your Desk, Should You Empty Your 401(k)?

Regardless of why you left your job, don't leave your 401(k) behind; it could limit your options and restrict your financial flexibility at a time when you may need it most.

Discuss your changes and your options with someone who's part of your future, not your past. Call today for a free, no-obligation consultation.

*Personal advice for personal change.*

**Sekhar Vemparala MBA, CFP**
61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652
**(800) 437-8526**

AMERICAN EXPRESS®
FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**

**Mon. – Fri.** : 10 am - 6 pm
**Saturday** : 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member
ASTA
American Society of Travel Agents